జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | ఆదివారం 14 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528





## గండికోటకు అవార్డు

పురస్కారం అందుకున్న
ఏపీ పర్యాటక ప్రతినిధి పద్మారాణి

**న్యూఢిల్లీ**

దేశంలోని ప్రముఖ ట్రావెల్ ట్రేడ్ షో అయిన బిజినెస్ లేజర్ ట్రావెల్ అండ్ మైస్ ఎగ్జిబిషన్- 2025లో ఆంధ్రప్రదేశ్ టూరిజం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏపీలోని గండికోటకు 'మోస్ట్ ప్రామిసింగ్ న్యూ డెస్టినేషన్' అవార్డు రావడం రాష్ట్రస్థాయిని పెంచింది. వివరాల్లోకి వెళ్తే సెప్టెంబర్ 11 నుండి 13 వరకు న్యూఢిల్లీలోని యశోభూమిలో ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన - మిగతా3లో

# నేరాలను ఉపేక్షించకండి



ప్రజలతో ఫ్రెండ్లీగా ఉండండి.. అసాంఘీక శక్తులు భయప్రదాలి

వివేకా హత్య, సింగయ్య మృతి కేస్ స్టడీలుగా చూడండి

జిల్లా ఎస్పీలకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం

**అమరావతి**

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ తనకు అత్యంత ప్రాధాన్యమైన అంశమని.... ఈ విషయంలో రాజీ అనేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాష్ట్ర గ్రోత్ రేట్ పెరుగుతుంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే నా విధానం అని సీఎం అన్నారు. జిల్లాల ఎస్పీల బదిలీ నేపథ్యంలో వారితో సీఎం సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలు సహా పలు అంశాలపై ఎస్పీలకు దిశా నిర్దేశం చేశారు. కొందరు ఎస్పీలు నేరుగా సమావేశానికి హాజరు కాగా... మరికొన్ని జిల్లాల ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ "రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి. నేరాల తీరు మారింది. కొత్త తరహా నేరాలు... కొత్త తరహా నేరస్తులు వచ్చారు. ఈ విషయంలో పోలీసులు కూడా అప్ డేట్ కావాలి. అప్పుడే శాంతి భద్రతలను పటిష్టంగా కొనసాగించగలం." అని సీఎం అన్నారు. ఫ్యాక్షన్‌అణిచివేత కోసం - మిగతా3లో



## మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదు

- మోదీ మణిపూర్ పర్యటనపై ప్రియాంక విమర్శలు
- మణిపూర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్టకరం
- ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్లారు.
- స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారు.



## సొంతింటి కలను కాపాడేందుకు 'ఫండ్'

- కేంద్రానికి సుప్రీం సూచన
- దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది
- ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉంది

# ఐజ్వాల్‌కు చారిత్రక దినం

- ఐజ్వాల్‌కు నేడు చారిత్రక దినం అని, రైల్వే మ్యాప్‌లో మిజోరాంలోని ఐజ్వాల్‌కు స్థానం దొరికింది
- ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారతదేశానిదే
- ఈశాన్య రాష్ట్రాల ఆర్థిక కారిడార్‌లో మిజోరం కీలక పాత్ర పోషిస్తున్నది
- స్వాతంత్ర్య ఉద్యమం అయినా, జాతి నిర్మాణం అయినా, మిజోరాం ప్రజలు ఎల్లప్పుడూ సహకరించడంలో ముందున్నారు
- ప్రధాని మోదీ





## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి వైసీపీ అడ్డుపడుతోంది

- కింజరాపు రామ్మోహన్ నాయుడు
- టెర్మినల్, ఏటీసీ, బిల్డింగ్స్, కనెక్టింగ్ రోడ్ల పనులు త్వరలో పూర్తవుతాయి
- 2026వ సంవత్సరం జూన్‌లో భోగాపురం ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభిస్తాం



## ఢిల్లీలో కలకలం.. తాజ్ ప్యాలెస్ హోటల్‌కు బాంబు బెదిరింపు

- బెదిరింపు మెయిల్స్ గత రెండు రోజులుగా కలకలం
- ఢిల్లీ హైకోర్టుకు గుర్తు తెలియని వ్యక్తులు బాంబు బెదిరింపు మెయిల్ చేశారు.
- పై రెండు ఘటనల్లో కూడా అవి ఆకతాయిలు చేసిన బెదిరింపు మెయిల్‌లు అని పోలీసుల విచారణలో తేలింది.

## జనసైనికులు ఆవేశాలకు లోనై ఘర్షణకు తావీయవద్దు

- "ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి
- సామాజిక మాధ్యమాల ముసుగులో, యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో, మరో మార్గంలోనో కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు.
- కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని పదేళ్లుగా చూస్తున్నాం
- వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావారణానికి తావీయవద్దు.
- జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




**అమరావతి**

రాష్ట్రంలో అభివృద్ధి దిశగా.. సంక్షేమ ఫలాలు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్న ఈ తరుణంలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే విధంగా కుట్రలు మొదలయ్యాయని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈమేరకు జనసైనికులకు పలు సూచనలు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. "ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి. సామాజిక మాధ్యమాల ముసుగులో, యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో, మరో మార్గంలోనో కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు. కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల - మిగతా3లో

# ఏపీలో ఐపీఎస్‌ల బదిలీ

- 14 జిల్లాలకు కొత్త ఎస్పీలు నియామకం
- తిరుపతి ఎస్పీగా సుబ్బరాయుడు ప్రకాశం జిల్లా ఎస్పీగా హర్షవర్ధన్ రాజు నెల్లూరు ఎస్పీగా అజిత
- అన్నమయ్య జిల్లా ఎస్పీగా ధీరజ్ సత్యసాయి జిల్లా ఎస్పీగా సతీష్ కుమార్
- ఉత్తర్వులు జారీ చేసిన డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్లను బదిలీ చేసిన సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పుడు జిల్లాల ఎస్పీలను బదిలీ చేశారు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా ఇంటలిజెన్స్ ద్వారా సమాచారం సేకరించి యువ ఐపీఎస్లలకు జిల్లాలను అప్పజెప్పారు ఈనెల 15వ తారీఖున రాష్ట్ర రాజధాని అమరావతిలో అన్ని జిల్లాల ఎస్పీలు కలెక్టర్లతో ప్రభుత్వ సంక్షేమంపై ప్రభుత్వ నిర్ణయాలపై సమావేశం నిర్వహించనున్నారు ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు జిల్లా కలెక్టర్లు ఎస్పీలను బదిలీ చేశారు దాంతో పాటు - మిగతా3లో




## ఓటరు సర్వేపై ఆదేశాలు.. మా అధికార పరిధిని అతిక్రమించడమే

- దేశవ్యాప్తంగా ఈ కసరత్తు చేపట్టేందుకు ఎన్నికల సంఘం సన్నద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్న వేళ కీలక పరిణామం
- దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌ను నిర్వహించాలని సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌కు వ్యతిరేకంగా ఎన్నికల కమిషన్ కౌంటర్ అఫిడవిట్ దాఖలు
- ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వేను చేపట్టాలంటూ నిరంతరం ఆదేశాలు ఇవ్వడం.. తమ అధికార పరిధిని అతిక్రమించడమే అవుతుందంటూ ఈసీ వ్యాఖ్య

# ఐజ్వాల్‌కు చారిత్రక దినం

**ఢిల్లీ:** మిజోరాం లోని ఐజ్వాల్ లో తొమ్మిది వేల కోట్ల రూపాయలతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐజ్వాల్ కు నేడు చారిత్రక దినం అని, రైల్వే మ్యాప్‌లో మిజోరాంలోని ఐజ్వాల్ కు స్థానం దొరికిందన్నారు. ఈశాన్య రాష్ట్రాలు భారత గ్రోత్ ఇంజన్లు అని మోదీ అభివర్ణించారు. ఈశాన్య రాష్ట్రాల ఆర్థిక కారిడార్ లో మిజోరం కీలక పాత్ర పోషిస్తున్నదన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారతదేశానిదేనని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈశాన్య ప్రాంతంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా, ప్రధాని మోదీ శనివారం ఉదయం ఐజ్వాల్ చేరుకున్నారు. అయితే భారీ వర్షం కారణంగా లెంగ్‌పుయ్ విమానాశ్రయం నుండి హెలికాప్టర్ ద్వారా ఐజ్వాల్‌లోని లమ్మువల్ గ్రౌండ్‌కు చేరుకోలేకపోయారు. తొలుత ప్రధాని మోదీ
సైరంగ్-ఆనంద్ విహార్ (ఢిల్లీ) రాజధాని ఎక్స్‌ప్రెస్ (వారానికి ఒకసారి), కోల్‌కతా-సైరాంగ్-కోల్‌కతా ఎక్స్‌ప్రెస్ (వారానికి ఒకసారి), గౌహతి-సైరాంగ్-గువహతి ఎక్స్‌ప్రెస్ (రోజువారీ) మూడు రైళ్లకు ఆయన పచ్చజెండా ఊపి ప్రారంభించారు. వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని మోదీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమం అయినా, జాతి నిర్మాణం అయినా, మిజోరాం ప్రజలు ఎల్లప్పుడూ సహకరించడంలో ముందున్నారన్నారు. త్యాగం సేవ, ధైర్యం, కరుణ ఈ విలువలు మిజో సమాజానికి కేంద్రంగా నిలిచివున్నయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ రోజు, మిజోరం భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. ఇది దేశానికి.. ముఖ్యంగా మిజోరం ప్రజలకు ఒక చారిత్రాత్మక రోజు. నేటి నుండి, ఐజ్వాల్ భారతదేశ రైల్వే పటంలో ఉంటుంది. కొన్నేళ్ల క్రితం, ఐజ్వాల్ రైల్వే లైన్‌కు పునాది వేసే అవకాశం తనకు లభించిందని ఈ రోజు దానిని దేశ ప్రజలకు గర్వంగా అంకితం చేస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మా ఇంజనీర్ల నైపుణ్యాలు, మా కార్మికుల స్ఫూర్తి దీనిని సాధ్యం చేశాయని ప్రధాని వారిని కొనియాడారు. ఈ కొత్త రైలు నెట్‌వర్క్ ప్రారంభమైన తర్వాత, మిజోరాంలోని రైతులు, వ్యాపారులు దేశవ్యాప్తంగా మరిన్ని మార్కెట్‌లను చేరుకోగలవని, విద్య ఆరోగ్య సంరక్షణ కోసం మరిన్ని ఎంపికలను పొందగలరన్నారు. ఈ నూతన రైల్వే లైను పర్యాటకం, రవాణా, ఆతిథ్య రంగాలలో మరిన్ని ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని ఆయన అన్నారు.

**మణిపూర్ సభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు.. కాంగ్రెస్ సెటైర్లు**

తెగల మధ్య ఘర్షణలు.. తదనంతరం చెలరేగిన హింసతో చీకట్లో ఉండిపోయిన మణిపూర్‌ని ఇప్పుడు శాంతి-అభివృద్ధి



అనే కొత్త ఉదయం తడుతోందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రపతి పాలనలో ఉన్న ఆ రాష్ట్రంలో శనివారం ఆయన పర్యటించారు. వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థానం చేసిన అనంతరం.. చురాచంద్‌పూర్ పీస్ గ్రౌండ్ వేదికగా మోదీ ప్రసంగించారు. మణిపూర్ ఆశల భూమి. గతంలో హింస అనే చీకటి ఈ అందమైన ప్రాంతాన్ని కమ్మేసింది. కానీ ఇప్పుడు నమ్మకం, శాంతి, అభివృద్ధి అనే కొత్త వేకువ రాబోతోంది. హింసతో ఎవరికీ లాభం ఉండదు. మీ పిల్లల భవిష్యత్తు కోసం శాంతిని ఎంచుకోండి. శాంతి ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని గుర్తించండి.. ఇవాళ ఇంఫాల్‌లో కొత్త విమానాశ్రయం, జిరిబాం-ఇంఫాల్ రైల్వే ప్రాజెక్టు, మెడికల్ కాలేజీలు, మహిళా హాస్టళ్లు, ఐటీ పార్కులు వంటి వేల కోట్ల రూపాయాల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించాం. మణిపూర్‌లో 60,000 పక్కా ఇళ్లు నిర్మించాం. 3.5 లక్షల ఇళ్లకు త్రాగునీటి సరఫరా అందిస్తున్నాం. మణిపూర్ అంతటా పక్కా ఇళ్లు నిర్మించాలన్నది మా అభిమతం. కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ మణిపూర్ ప్రజలతోనే ఉంటుంది. గతంలో ఢిల్లీ నుంచి నిర్ణయాలు మణిపూర్‌కు రావడానికి నెలలు, సంవత్సరాలు పట్టేవి. ఓటు బ్యాంకు రాజకీయాలు ఈశాన్య భారతాన్ని ఇబ్బంది పెట్టాయి. కానీ గత 11 ఏళ్లుగా.. ఇక్కడి ఎన్నో సంక్షోభాలు పరిష్కారానికి నొచుకున్నాయి. ఇప్పుడున్న ప్రభుత్వంతో నిర్ణయాలు అమలు కావడానికి ఎంతో సమయం పట్టదు. మీరు కలలు కనండి. మేము వాటిని నెరవేర్చేందుకు కృషి చేస్తాం. భారత్ త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోంది. అభివృద్ధిలో మణిపూర్ దేశంతో పాటు ముందుకు సాగుతుంది" అని అన్నారాయన. మోదీ ఇవాళ రూ.8,500 కోట్ల విలువ చేసే అభివృద్ధి పనులకు మణిపూర్‌లో శంకుస్థాపన చేశారు. ఇంఫాల్‌కు కొత్త ఎయిర్‌పోర్ట్, కొత్త హైవేలు, రైలు-రోడ్డు మార్గం అనుసంధానం, జిరిబమ్ ఇంఫాల్ మధ్య రైల్వే ప్రాజెక్టు, మెడికల్ కాలేజీలు ఉన్నాయి. ఈ కార్యక్రమం కంటే ముందు.. చురాచంద్‌పూర్‌లో హింసాత్మక ఘటనల కారణంగా నిరాశ్రయులైన వారిని కలిసి ప్రధాని మోదీ మాట్లాడారు. ఆ సమయంలో వాళ్లకు ఆయన ధైర్యం చెప్పినట్లు తెలుస్తోంది. రిజర్వేషన్లు, హక్కుల విషయంలో మైతేయి, కుకీ తెగల మధ్య 2023 మే నెలలో ఘర్షణలు మొదలై.. ఆ అల్లర్లలో హింస ప్రజ్వరిల్లింది. ఆ ఘర్షణల్లో 250 మంది దాకా మరణించారు. వేలాది మంది(60 వేల మందికిపైనే) నిరాశ్రయులయ్యారు. అప్పటి నుంచి అక్కడ ఇంటర్నెట్ సేవలపై ఆంక్షల కారణంగా.. బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఈ నేపథ్యంతో.. వేల మంది ఇంకా తమ ఇళ్లకు చేరకుండా క్యాంపుల్లోనే బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ క్రమంలోనే బీరెన్ సింగ్ ఈ ఏడాది ఫిబ్రవరిలో తన సీఎం పదవికి రాజీనామా చేశారు. అప్పటి నుంచి అక్కడ రాష్ట్రపతి పాలన కొనసాగుతోంది. ఇదిలా ఉంటే.. గతంలో.. మోదీ 2014లో ప్రధాని అయిన తర్వాత 2018లో ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌ను తొలిసారి సందర్శించారు. ఆ సమయంలో ఇంఫాల్ నగరంలో జరిగిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే, 2022లో కూడా ఆయన మణిపూర్‌కు వర్చువల్ రూపంలో అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం కోసం ప్రసంగించారు. హింసాత్మక ఘర్షణల తర్వాత మోదీ ఇక్కడ పర్యటించడం ఇవాళే తొలిసారి(29 నెలల తర్వాత). 2023 జూలై 20న, హింసపై తొలిసారి పార్లమెంటులో మాట్లాడారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు విమర్శలు ఎక్కు పెట్టాయి. మోదీ పర్యటన.. మణిపూర్ ప్రజలను అవమానించడమే అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు.

**చురాచాంద్ పూర్ సభలో ప్రధాని మోదీ శాంతి సందేశం**

ప్రధాని మోదీ మణిపూర్ పర్యటన పెద్ద విషయమేమీ కాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. మణిపూర్ చాలా కాలంగా సమస్యల్లో ఉంది. ఇప్పుడు ప్రధాని అక్కడికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అది పెద్ద విషయం కాదు. ప్రస్తుతం దేశంలో అసలు సమస్య 'ఓటు దొంగతనం' అని పేర్కొన్నారాయన. ఇక.. మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదంటూ మోదీ మణిపూర్ పర్యటనపై ప్రియాంక గాంధీ వాద్రా విమర్శలు గుప్పించారు. "రెండేళ్ల తర్వాత బాధితులను పరామర్శించడానికి వెళ్లడం బాధాకరం. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడకు వెళ్లే వాళ్లు. స్వాతంత్ర్యం నుంచి అందరూ ప్రధానులు ఇదే సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. ప్రధాని మోదీ మాత్రం రెండేళ్లు ఆలస్యంగా దాన్ని పాటిస్తున్నారు అంటూ ఆమె ఎద్దేవా చేశారు.

# ఓటరు సర్వేపై ఆదేశాలు.. మా అధికార పరిధిని అతిక్రమించడమే

**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్‌లో ఎన్నికల కమిషన్ ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా ఈ కసరత్తు చేపట్టేందుకు ఎన్నికల సంఘం సన్నద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌ను నిర్వహించాలని సుప్రీంకోర్టు లో దాఖలైన పిటిషన్‌కు వ్యతిరేకంగా ఎన్నికల కమిషన్ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. రాజ్యాంగానికి అనుగుణంగా ఎన్నికల జాబితా సవరణ, ఎన్నికల ప్రక్రియను చేపట్టే ప్రత్యేక అధికారం తమకు ఉందని ఈసీ పేర్కొంది.
అలాంటప్పుడు దేశవ్యాప్తంగా ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వేను చేపట్టాలంటూ నిరంతరం ఆదేశాలు ఇవ్వడం.. తమ అధికార పరిధిని అతిక్రమించడమే అవుతుందంటూ ఈసీ వ్యాఖ్యానించింది. ప్రతి సాధారణ, శాసనసభ ఎన్నికలకు ముందు అక్కడ ఉన్న ఓటర్ల జాబితాలలోని ఖాళీలను భర్తీ చేయాల్సిన బాధ్యత తమకు ఉంటుందని.. అందువల్లే బిహార్ ఎన్నికలకు ముందు ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహించామని సుప్రీంకు తెలిపింది. ఓటర్ల జాబితా స్వచ్ఛత,




సమగ్రతను కాపాడుకోవడం తన చట్టబద్ధమైన బాధ్యత అని.. ప్రస్తుతం తాము అదే నిర్వహిస్తున్నామని స్పష్టం చేసింది. బిహార్‌లో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణను సవాల్ చేస్తూ దాఖలైన 10కి పైగా పిటిషన్లను ఈనెల 10న సుప్రీంకోర్టు విచారించింది. ఈ ప్రక్రియను చేపట్టే రాజ్యాంగబద్ధమైన అధికారం ఈసీకి ఉందని స్పష్టంచేసింది. అయితే, ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్న తరుణంలో దీన్ని చేపట్టడం సమర్థనీయం కాదని అభిప్రాయపడింది. అదే సమయంలో దీనిపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఆ ప్రక్రియను కొనసాగించవచ్చని చెబుతూనే.. ఓటర్ల గుర్తింపునకు పరిశీలించే పత్రాల జాబితాలో ఆధార్, రేషన్, ఓటరు ఐడీ కార్డునూ చేర్చాలని ఈసీకి సూచించింది. బిహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తామని ఈసీ ఇప్పటికే పేర్కొన్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఈ ఏడాది చివర్లోనే ఈసీ ఈ ప్రక్రియ ప్రారంభించే సూచనలు కన్పిస్తున్నాయి. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు (%జుజ%'%ం ా×=%) ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. కాగా బిహార్‌లో ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఈసీ (%జుశ్రీవష్ఱశీఅ జశీఎఎఱంంఱశీఅ%) ఈ ప్రక్రియ నిర్వహించడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో తమపై దాఖలైన పిటిషన్‌లపై ఎన్నికల అధికారులు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు.

# గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు.. 65 మంది మృతి

హమాస్ అంతమే లక్ష్యంగా గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడుతోంది. డ్రోన్లు, వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. తాజాగా శుక్రవారం కూడా గాజాలోని పలు ప్రాంతాలపై ఐడీఎఫ్ దళాలు విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో 60 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. గాజా నగరంలోని ఉత్తర ప్రాంతంపై ఐడీఎఫ్ కాల్పులు జరిపింది. ఈ దాడిలో 65 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన 14 మంది ఉన్నట్లు వైద్య వర్గాలు తెలిపాయి. గాజా నగరంలో అట్ ట్వామ్ ప్రాంతంలోని ఇంటిపై జరిపిన దాడిలో వారంతా మరణించినట్లు పేర్కొన్నాయి. అయితే, ఈ దాడులను పాలస్తీనా గ్రూప్ హమాస్ ఖండించింది. పౌరులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఇజ్రాయెల్ యుద్ధ నేరాలకు పాల్పడుతోందని ఆరోపించింది. ఇలాంటి చర్యలు అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. హమాస్, ఇజ్రాయెల్ దాడులు రెండేండ్లుగా కొనసాగుతూనే ఉన్నాయి. 2023, అక్టోబర్ 7న ఇజ్రాయెల్ సరిహద్దుల్లోని హమాస్ దాడికి పాల్పడింది. దీంతో 1200 మంది ఇజ్రాయెల్ పౌరులు చనిపోయారు. మరో 251 మందిని బందీలుగా హమాస్ పట్టుకెళ్లింది. ప్రతిగా గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడుతున్నది. హమాస్ తుదముట్టించే వరకు గాజాపై దాడులు చేస్తామంటూ ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఇందులో భాగంగా గాజా



స్ట్రిప్‌పై భీకర దాడులు చేపడుతోంది. ఇక ఈ దాడుల్లో ఇప్పటివరకు 64 వేల మందికిపైగా పాలస్తీనియన్లు మృతిచెందారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి 64,231 మంది పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్య శాఖ వెల్లడించింది. మరో 400 మందికిపైగా ఆచూకీలేకుండా పోయారని తెలిపింది. మృతుల్లో సగానికిపైగా మహిళలు, చిన్నారులు ఉన్నారని పేర్కొంది.

## మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదు..



**ఇంటర్నెట్‌డెస్క్:** జాతుల మధ్య ఘర్షణ జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ మణిపుర్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన పర్యటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మణిపుర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్టకరమన్నారు. భారత్‌లోని ప్రధానమంత్రుల సంప్రదాయం ఇది కాదంటూ విమర్శించారు. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్తారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారని తెలిపారు. కానీ, మోదీ మాత్రం రెండేళ్ల తర్వాత దీన్ని పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఇప్పటికే అక్కడ పర్యటించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇక, మోదీ పర్యటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న మోదీ మిజోరం రాజధాని ఆయిజోల్ కేంద్రంగా రూ.8,071 కోట్లతో కొత్తగా నిర్మించిన 51.38 కి.మీ. పొడవైన రైలు కారిడార్‌ను ప్రారంభించారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది.

## సొంతింటి కలను కాపాడేందుకు 'ఫండ్'




**ఇంటర్నెట్ డెస్క్:** పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది.

**మౌన ప్రేక్షకుడిగా ఉండొద్దు..**

రెరాను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టులను గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

## ఢిల్లీలో కలకలం.. తాజ్ ప్యాలెస్ హెూటల్‌కు బాంబు బెదిరింపు




బాంబు బెదిరింపు మెయిల్స్ గత రెండు రోజులుగా కలకలం రేపుతున్నాయి. శుక్రవారం ఉదయం ఢిల్లీ హైకోర్టుకు గుర్తు తెలియని వ్యక్తులు బాంబు బెదిరింపు మెయిల్ చేశారు. ఆ ఘటనను మరువక ముందే మధ్యాహ్నం బాంబే హైకోర్టుకు కూడా అదే తరహా మెయిల్ వచ్చింది. బాంబులతో కోర్టును పేల్చేస్తామని పేర్కొన్నారు.
కానీ పై రెండు ఘటనల్లో కూడా అవి ఆకతాయిలు చేసిన బెదిరింపు మెయిల్‌లు అని పోలీసుల విచారణలో తేలింది. భద్రతా సిబ్బంది బాంబ్ స్క్వాడ్స్‌తో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి బాంబులు లభ్యం కాలేదు. ఇవాళ ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ హెూటల్‌కు కూడా బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని తనిఖీలు చేయగా ఎలాంటి బాంబు దొరకలేదు. దాంతో అది కూడా ఆకతాయి మెయిలేనని ఢిల్లీ పోలీసులు నిర్ధారించారు.

## రాకెట్లకూ 'దుస్తులు' కుట్టాడు.. 'ఇస్రో' మెప్పు పొందాడు!

**తిరువనంతపురం:** మనుషులకే కాదు.. రాకెట్లకూ 'దుస్తులు' కుట్టారు. టైలరింగ్‌లో తనదైన పనితీరుతో ఇస్రో శాస్త్రవేత్తల్లో ఆదరణ పొందారు. ఆయనే కేరళ నెడుమంగడ్‌లోని వాండా జంక్షన్‌కు చెందిన దర్జీ మోహనన్ (67). అనారోగ్య సమస్యలతో ఇటీవల తుదిశ్వాస విడిచిన ఆయనకు ఇస్రో సిబ్బంది నివాళులర్పించారు. ఓ దర్జీగా దేశ అంతరిక్ష కార్యక్రమాలకు ఆయన అందించిన ప్రత్యేక సేవలను గుర్తుచేసుకున్నారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ 1987లో కేరళలోని వళియమాలలో తన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. అప్పటికే మోహనన్ వాండా జంక్షన్‌లో ఓ చిన్న టైలర్ దుకాణం నడిపేవారు. 1995 నుంచి ఇస్రో ఉద్యోగులకు దుస్తులు కుట్టడం ప్రారంభించారు. అత్యుత్తమ పనితీరుతో అనతికాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కొన్నాళ్లకు అంతరిక్ష పరిశోధనల్లో ఉపయోగించే పరికరాల విడిభాగాలకూ ఆయన సేవలు విస్తరించాయి. రాకెట్ భాగాలు, ఇతర విడిభాగాలను కప్పి ఉంచేందుకు ఉపయోగించే వస్త్రాలను కుట్టడం ప్రారంభించారు. టైలరింగ్ విషయంలో సాధారణ వాటితో పోలిస్తే ఇస్రో అవసరాలు, ఉపయోగించే మెటీరియల్ ఎంతో భిన్నం. దీనికి అనుగుణంగా ఆయన తనను తాను మెరుగులు దిద్దుకున్నారు. రాకెట్ ప్రయోగాల సమయంలో శాస్త్రవేత్తల కోసం ప్రత్యేకంగా రూపొందించిన యూనిఫాంలు విస్తృత గుర్తింపు పొందాయి. పెద్దగా చదువు లేకపోయినా.. పని విషయంలో తన తండ్రి నిత్య విద్యార్థిగా ఉండేవారని మోహనన్ కుమారుడు రాజేశ్ చెప్పారు.

## కేంద్ర కేబినెట్ విస్తరణ ఊహాగానాలు

# ఏపీ నుంచి ఇద్దరికి ఛాన్స్



ఉపరాష్ట్రపతి ఎన్నికలు పూర్తయ్యాయి. తదుపరి బీహార్ తో పాటు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి పెట్టనుంది బిజెపి. బీహార్ లో నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్డీఏ, తమిళనాడులో అన్న డీఎంకేతో పొత్తు ద్వారా అధికారంలోకి రావాలని బిజెపి భావిస్తోంది. అయితే ఇప్పుడు మిత్రుల ద్వారా ముందుకెళ్లాలని చూస్తున్న బిజెపి.. కేంద్ర మంత్రివర్గాన్ని విస్తరించి మిత్రులకు పదవులు కేటాయించాలని చూస్తోంది. బీహార్లో జెడియుకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వనుంది. తమిళనాడు నుంచి బిజెపి మాజీ చీఫ్ అన్నామలైకు మంత్రి పదవి ఇచ్చేందుకు సుముఖంగా ఉంది. ఇంకోవైపు ఏపీ నుంచి ఒకరిని కేంద్రమంత్రి వర్గంలోకి తీసుకోవాలని చూస్తోంది. అదే జరిగితే మూడు పార్టీల్లో ఎవరికి అవకాశం దక్కుతుంది అన్నది ప్రశ్నగా మిగులుతోంది.ఏపీ నుంచి ప్రస్తుతం ముగ్గురు మంత్రులు ఉన్నారు. బిజెపి నుంచి నరసాపురం ఎంపీ భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, తెలుగుదేశం పార్టీ నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ ఉన్నారు. అయితే కేంద్ర మంత్రివర్గం తూర్పు సమయంలోనే జనసేనకు అవకాశం ఇచ్చారు ప్రధాని నరేంద్ర మోడీ. అప్పట్లో కేంద్ర మంత్రివర్గంలో చేరేందుకు పవన్ కళ్యాణ్ పెద్దగా సుముఖత వ్యక్తం చేయలేనట్టు తెలుస్తోంది. అయితే ఇప్పుడు మంత్రివర్గ విస్తరణలో ఛాన్స్ ఇస్తే దక్కించుకోవాలని పవన్ భావిస్తున్నట్లు సమాచారం. ఆ పార్టీకి రెండుచోట్ల ఎంపీలు ఉన్నారు. మచిలీపట్నం నుంచి జనసేన తరఫున గెలిచిన బాలసౌరి సీనియర్. జనసేనకు గాని ఆ పదవి కేటాయిస్తే బాల సౌరికి అవకాశం దొరికి పరిస్థితి ఉంటుంది. లేకుంటే మాత్రం నాగబాబును కేంద్ర రాజకీయాల్లోకి పంపించాలని పవన్ భావిస్తే ఆయన మంత్రి పదవి చేపట్టే అవకాశం ఉందితెలుగుదేశం పార్టీకి సంబంధించి ఇప్పటికే ఇద్దరు మంత్రులు ఉన్నారు. కింజరాపు రామ్మోహన్ నాయుడుకేంద్రంలో కీలకమైన పౌర విమానయాన శాఖను దక్కించుకున్నారు. గుంటూరు ఎంపీ చంద్రశేఖర్ మాత్రం సహాయ మంత్రి పదవితో ఉన్నారు. తెలుగుదేశం పార్టీకి కేటాయిస్తే మాత్రం రాయలసీమ ప్రాంతానికి చెందిన ఎంపీకి అవకాశం ఇచ్చే పరిస్థితి కనిపిస్తోంది. ఈ లెక్కన హిందూపురం, చిత్తూరు ఎంపీల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఒకవేళ రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వదలుచుకుంటే నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి చంద్రబాబు అవకాశం ఇస్తారని తెలుస్తోంది.బిజెపికి సంబంధించి ఇప్పటికే నరసాపురం ఎంపీ భూపతి రాజు శ్రీనివాస వర్మ కేంద్ర సహాయ మంత్రిగా ఉన్నారు. మరోసారి బిజెపికి అవకాశం ఇవ్వాలనుకుంటే ప్రముఖంగా పురందేశ్వరి పేరు వినిపిస్తోంది. మొన్నటి వరకు ఆమె ఏపీ బీజేపీ చీఫ్ గా ఉండేవారు. కేంద్రమంత్రి పదవి కారణంగానే ఆమెను తప్పించారని అప్పట్లో ప్రచారం నడిచింది. ఒకవేళ సామాజిక సమీకరణల దృష్ట్యా పురందేశ్వరికి అవకాశం రాకుంటే మాత్రం.. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కు ఛాన్స్ ఇస్తారని తెలుస్తోంది. అయితే ఏ పార్టీకి ఇస్తారో తెలియదు కానీ ఏపీ నుంచి మరో కేంద్రమంత్రి పదవి ఖాయమని టాక్ నడుస్తోంది. ఉపరాష్ట్రపతిఎన్నికలు పూర్తయ్యాయి. తదుపరి బీహార్ తో పాటు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి పెట్టనుంది బిజెపి. బీహార్ లో నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్డీఏ, తమిళనాడులో అన్న డీఎంకేతో పొత్తు ద్వారా అధికారంలోకి రావాలని బిజెపి భావిస్తోంది. అయితే ఇప్పుడు మిత్రుల ద్వారా ముందుకెళ్లాలని చూస్తున్న బిజెపి.. కేంద్ర మంత్రివర్గాన్ని విస్తరించి మిత్రులకు పదవులు కేటాయించాలని చూస్తోంది. బీహార్లో జెడియుకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వనుంది. తమిళనాడు నుంచి బిజెపి మాజీ చీఫ్ అన్నామలైకు మంత్రి పదవి ఇచ్చేందుకు సుముఖంగా ఉంది. ఇంకోవైపు ఏపీ నుంచి ఒకరిని కేంద్రమంత్రి వర్గంలోకి తీసుకోవాలని చూస్తోంది. అదే జరిగితే మూడు పార్టీల్లో ఎవరికి అవకాశం దక్కుతుంది అన్నది ప్రశ్నగా మిగులుతోంది.ఏపీ నుంచి ప్రస్తుతం ముగ్గురు మంత్రులు ఉన్నారు. బిజెపి నుంచి నరసాపురం ఎంపీ భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, తెలుగుదేశం పార్టీ నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ ఉన్నారు. అయితే కేంద్ర మంత్రివర్గం తూర్పు సమయంలోనే జనసేనకు అవకాశం ఇచ్చారు ప్రధాని నరేంద్ర మోడీ. అప్పట్లో కేంద్ర మంత్రివర్గంలో చేరేందుకు పవన్ కళ్యాణ్ పెద్దగా సుముఖత వ్యక్తం చేయలేనట్టు తెలుస్తోంది. అయితే ఇప్పుడు మంత్రివర్గ విస్తరణలో ఛాన్స్ ఇస్తే దక్కించుకోవాలని పవన్ భావిస్తున్నట్లు సమాచారం. ఆ పార్టీకి రెండుచోట్ల ఎంపీలు ఉన్నారు. మచిలీపట్నం నుంచి జనసేన తరఫున గెలిచిన బాలసౌరి సీనియర్. జనసేనకు గాని ఆ పదవి కేటాయిస్తే బాల సౌరికి అవకాశం దొరికి పరిస్థితి ఉంటుంది. లేకుంటే మాత్రం నాగబాబును కేంద్ర రాజకీయాల్లోకి పంపించాలని పవన్ భావిస్తే ఆయన మంత్రి పదవి చేపట్టే అవకాశం ఉంది.తెలుగుదేశం పార్టీకి సంబంధించి ఇప్పటికే ఇద్దరు మంత్రులు ఉన్నారు. కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్రంలో కీలకమైన పౌర విమానయాన శాఖను దక్కించుకున్నారు. గుంటూరు ఎంపీ చంద్రశేఖర్ మాత్రం సహాయ మంత్రి పదవితో ఉన్నారు. తెలుగుదేశం పార్టీకి కేటాయిస్తే మాత్రం రాయలసీమ ప్రాంతానికి చెందిన ఎంపీకి అవకాశం ఇచ్చే పరిస్థితి కనిపిస్తోంది. ఈ లెక్కన హిందూపురం, చిత్తూరు ఎంపీల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఒకవేళ రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వదలుచుకుంటే నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి చంద్రబాబు అవకాశం ఇస్తారని తెలుస్తోంది.బిజెపికి సంబంధించి ఇప్పటికే నరసాపురం ఎంపీ భూపతి రాజు శ్రీనివాస వర్మ కేంద్ర సహాయ మంత్రిగా ఉన్నారు. మరోసారి బిజెపికి అవకాశం ఇవ్వాలనుకుంటే ప్రముఖంగా పురందేశ్వరి పేరు వినిపిస్తోంది. మొన్నటి వరకు ఆమె ఏపీ బీజేపీ చీఫ్ గా ఉండేవారు. కేంద్రమంత్రి పదవి కారణంగానే ఆమెను తప్పించారని అప్పట్లో ప్రచారం నడిచింది. ఒకవేళ సామాజిక సమీకరణల దృష్ట్యా పురందేశ్వరికి అవకాశం రాకుంటే మాత్రం.. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కు ఛాన్స్ ఇస్తారని తెలుస్తోంది. అయితే ఏ పార్టీకి ఇస్తారో తెలియదు కానీ ఏపీ నుంచి మరో కేంద్రమంత్రి పదవి ఖాయమని టాక్ నడుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# లోకేష్ ఫస్ట్ టాస్క్ కంప్లీటెడ్...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన తనయుడు లోకేశ్ కోసం రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసినట్లు స్పష్టంగా తెలుస్తుంది. చంద్రబాబు ఒక మార్గాన్ని ఏర్పరుస్తున్నట్లు కనపడుతుంది. రహదారిని ఏర్పాటు చేసి లోకేశ్ రాజకీయ ప్రయాణానికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఎక్కువగా చంద్రబాబు ఈ టర్మ్ లో కనిపిస్తుంది. గతంలో మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో చంద్రబాబు నాయుడులో ఈ ఆలోచన లేదు. ఆయన మదిలోకి కూడా రాలేదు. కానీ లోకేశ్ చేతికి అందిరావడంతో తన కళ్ల ముందే కుమారుడిని అందలం ఎక్కించాలన్నది కన్నతండ్రి తాపత్రయం చంద్రబాబులో స్పష్టంగా కనిపిస్తుంది. లోకేశ్ ను ప్రజల్లోకి పంపడమే కాకుండా ఆయనకు రాజకీయాల్లో ఎత్తుపల్లాలను గురించి ప్రాక్టికల్స్ గా ఈ ఐదేళ్ల కాలం ఉపయోగించేటట్లే కనపడుతుంది. . ఇప్పటికే తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల విషయంలో లోకేశ్ దే పైచేయి కనిపిస్తుంది. లోకేశ్ కు ప్రత్యేక టీం ఉంది. ఆయన పార్టీ కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షిస్తూ కార్యకర్తలతో పాటు పార్టీ నేతలను కూడా గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కార్యకర్తలలో జోష్ నింపుతూనే వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవసరమైన అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నారు. టీడీపీ ముఖ్య కార్యకర్త కు ఏ ఆపద వచ్చినా వెంటనే లోకేశ్ క్షణంలో సోషల్ మీడియాలో స్పందించడమే కాకుండా ఆపదలో ఉన్న వారికి వెంటనే సాయాన్ని కూడా ప్రకటిస్తున్నారు. తాను స్వయంగా ప్రకటించడమే కాకుండా స్థానిక నేతలను పురమాయించి కార్యకర్తలను ఆదుకోవాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. అప్పుడేనా? టీడీపీ మంత్రులతో కూడా... ఇక మంత్రివర్గ సమావేశం ప్రారంభానికి ముందు టీడీపీకి చెందిన మంత్రులతో లోకేశ్ గత కొన్ని దఫాలుగా ప్రత్యేకంగా సమావేశమవుతున్నారు. వారితో మంత్రివర్గ భేటీ కంటే ముందుగా మాట్లాడుతున్నారు. ఒకరకంగా మినీ కేబినెట్ మీటింగ్ లోకేశ్ నిర్వహిస్తున్నారని పార్టీకి చెందిన నేతలే అంటున్నారు. కూటమిలోని మిత్ర పక్షాలకుచెందిన మంత్రులను ఈ సమావేశాలకు పిలవకపోయినా అత్యధిక సంఖ్యలో ఉన్న తన పార్టీకి చెందిన మంత్రులతో సమావేశమై వారికి దిశానిర్దేశం చేస్తున్నారు. ఇప్పటికైతే ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఒక క్లారిటీ మాత్రం వచ్చేసింది. లోకేశ్ నేరుగానే ఆదేశాలు జారీ చేస్తుండటంతో త్వరలోనే ఆయన అందలం ఎక్కడం ఖాయమన్న కామెంట్స్ సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి.ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ కూడా... ఇటీవల లోకేశ్ తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తుండటం, కేంద్ర మంత్రులతో సమావేశాలు, మోదీ, అమిత్ షాలతో భేటీలు వంటి వాటితో మరింతగా రాజకీయాలను అందిపుచ్చుకునేలా చంద్రబాబు నాయుడు అవకాశం కల్పిస్తున్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ముందు కూడా లోకేశ్ ఢిల్లీకి వెళ్లడం, పార్టీ ఎంపీలతో కలసి మాట్లాడటం వంటివి ఈ తరహాలోనివే. కార్యకర్తలకు, పార్టీ నేతలకు, మంత్రులకు, ఎంపీలకు అయితే ఒక క్లారిటీ వచ్చింది. వచ్చే ఎన్నికల వరకూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఆయన నాయకత్వంలోనే వెళతారంటున్నారు. అదే వచ్చే ఎన్నికల్లో తిరిగి కూటమి ప్రభుత్వం విజయం సాధిస్తే మాత్రం ఖచ్చితంగా నారా లోకేశ్ ప్రభుత్వ పగ్గాలు చేపట్టడం ఖాయమన్న అభిప్రాయం ఇప్పుడు పార్టీలో మార్మోగుతుంది. అందుకే ఇప్పటి నుంచే టీడీపీ అంతా లోకేశ్ చుట్టూ తిరుగుతుండటానికి అదే కారణమన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

**లోకేష్.. ఎలా మారారు.. ఎంతలా మారారు**

మంత్రి నారా లోకేష్. ప్రతికూలతల నుంచి ఎదగాలనుకునే యువ నాయకులకు ఆయన ఒక ఆదర్శం. ఎలాంటి లోకేష్.. ఎలా మారారు.. ఎంతలా మారారు అనేది ఇప్పుడు ప్రధాన చర్చ. పప్పు అన్నవారే ఇప్పుడు పప్పులో కాలేశామని బాధపడుతున్నారు. లోకేష్ విషయంలో తప్పు చేశామని పశ్చాత్తాప పడుతున్నారు. అప్పుడెప్పుడో తండ్రి చాటు బిడ్డను చూసి.. వచ్చిరాని మాటను చూసి ఏవేవో వాగేశారు. కానీ ప్రతి మాటను, ప్రతి అడ్డంకిని గుణపాఠంగా మార్చుకున్నారు లోకేష్. నిమిషానికి నిమిషానికి.. ప్రతి గంటకు.. ప్రతి రోజుకు.. ప్రతి నెలకు.. ప్రతి ఏడాదికి తనలో ఉన్న పరిణితిని పెంచుకున్నారు లోకేష్. ఎవరైతే ఎగతాళి చేశారో? ఎవరైతే తక్కువ చేసి మాట్లాడారో? వారందరికీ తన పనితీరు ద్వారా సమాధానం చెప్పారు. తన విషయంలో దూకుడు ప్రదర్శించిన వారికి రెడ్ బుక్ పనితనం చూపించారు. అదే సమయంలో రాజకీయ పరిణితి పెంచుకున్నారు. ఎలా అయితే ప్రజల్లోకి వెళ్ళగలమో ఆలోచన చేసి అందుకు అనుగుణంగా అడుగులు వేస్తున్నారు. చేసిందే చెబుతున్నారు. అనవసర వ్యాఖ్యలకు దూరంగా ఉంటున్నారు. ముఖ్యంగా ప్రజల అభిమానాన్ని పొందే మంచి పనులను ఎంచుకుంటున్నారు. రాజకీయ ప్రత్యర్థుల అంచనాలకు అందకుండా రాజకీయాలు చేస్తున్నారు.మొన్న ఆ మధ్యన దావోస్ పర్యటనకు వెళ్లారు. సీఎం చంద్రబాబు తో పాటు ఇతర మంత్రులు, అధికారుల బృందం సైతం వచ్చింది. లోకేష్ చాలామంది ఐటీ దిగ్గజాలు, పారిశ్రామికవేత్తలతో సమావేశం అయ్యారు. కానీ అదిగో పెట్టుబడులు.. ఇదిగో పెట్టుబడులు అంటూ మాత్రం ప్రకటనలు చేయలేదు. అంతకుముందే లండన్ పర్యటనకు వెళ్లారు. ప్రముఖ దిగ్గజ సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపారు. అవన్నీ సానుకూలం అని చెప్పారే కానీ.. ప్రచార ఆర్భాటం చేయలేదు. కొద్ది రోజుల కిందట సింగపూర్ వెళ్లారు. అక్కడి పారిశ్రామికవేత్తలతో సమావేశం అయ్యారు. తాము ఎందుకు వెళ్ళామో చెప్పారు కానీ.. ఇక్కడ కూడా ఎటువంటి ఆర్భాటం చేయలేదు. అయితే ప్రతిరోజు ఏదో ఒక పరిశ్రమ, సంస్థ ఏపీలో తాము పెట్టుబడులు పెడుతున్నామని చెబుతోంది. ప్రకటనలు చేస్తోంది. అలా చేస్తున్న సంస్థల ప్రతినిధులు లోకేష్ చర్చలు జరిపిన వారే. అయితే వారంతట వారు ఇప్పుడు లోకేష్ పేరు చెబుతున్నారు. ప్రజలు కూడా లోకేష్ పని తీరును మెచ్చుకుంటున్నారు.మొన్న ఆ మధ్యన ఢిల్లీ వెళ్లారు నారా లోకేష్. ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశం అయ్యారు. గంట పాటు వారి సమావేశం జరిగింది. తాను ఢిల్లీ ఎందుకు వెళ్లానో లోకేష్ మీడియాకు వివరించారు కూడా. అంతకుముందు మే నెలలో కుటుంబ సమేతంగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీతో డిన్నర్ భేటీ చేశారు. అయితే ఇలా ప్రధాని నరేంద్ర మోడీని కలుస్తున్న క్రమంలో ఎటువంటి హడావిడి చేయడం లేదు. కేవలం తన పని తాను చేసుకుని ముందుకు సాగుతున్నారు. అయితే ఒక్కటి మాత్రం నిజం తెలుగుదేశం పార్టీని ఒంటి చేత్తో నడపగలుగుతున్నారు. ప్రభుత్వంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. కూటమి సమన్వయం లోనూ ఆయన పాత్ర కీలకం. ఇంకోవైపు రాష్ట్రానికి పెట్టుబడులు తేవడంలో కూడా కీ రోల్ ప్లే చేస్తున్నారు. అయితే ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండవచ్చని చేసి చూపిస్తున్నారు. తాజాగా నేపాల్ లో చిక్కుకున్న ఏపీ ప్రజలను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకురాగలిగారు. కూటమికి కీలకమైన అనంతపురం సక్సెస్ సభకు సైతం దూరంగా ఉన్నారు. సచివాలయంలో ఉంటూ.. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ.. లోకేష్ అనుసరించిన వైఖరి ఆకట్టుకుంటోంది. మొత్తానికైతే నేటి ట్రెండ్ కు తగ్గట్టు లోకేష్ రాజకీయం ఉంది. విశ్లేషకులు సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఏపీలో ఐపీఎస్‌ల బదిలీ

-**మొదటిపేజీ తరువాయి**

సీనియర్ ఐఏఎస్ అధికారులను కూడా బదిలీ చేశారు వచ్చేవారం మరి కొంతమంది సీనియర్ ఐపీఎస్ అధికారులను బదిలీ చేసే అవకాశం ఉంది ఇప్పటివరకు జిల్లాలలో పని చేసిన ఎస్పీలు వారి పనితీరు ఆధారంగా బదిలీలను చేసినట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది కొంతమందికి మళ్లీ జిల్లా ఎస్పీలుగా అవకాశం ఇచ్చారుఏపీలో 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమిస్తూ డీజీపీ హరీశ్‌కుమార్ శనివారం గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. 7 జిల్లాలకు కొత్త అధికారులను నియమించగా.. మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ చేశారు. 12 జిల్లాల్లో ప్రస్తుతం ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీగా రాహుల్ మీనా, బాపట్లకు ఉమామహేశ్వర్, కృష్ణా జిల్లాకు విద్యాసాగర్ నాయుడు, నెల్లూరుకు అజితా వేజెండ్ల, తిరుపతికి సుబ్బరాయుడు, అన్నమయ్యకు ధీరజ్ కునుగిలి, వైఎస్సార్ కడపకు నచికేత్, గుంటూరుకు వకుల్ జిందాల్, నంద్యాలకు సునీల్ షెరాన్, విజయనగరంకు ఏఆర్ దామోదర్, పల్నాడుకు డి.కృష్ణారావు, ప్రకాశం జిల్లాకు హర్షవర్ధన్ రాజును సత్యసాయి జిల్లా ఎస్పీగా సతీష్ కుమార్ నునియమించారు. రాబోవు రోజుల్లో మరికొంతమంది ఐపీఎస్ అధికారులు బదిలీ చేసే అవకాశం ఉంది ఇప్పుడు చాలామంది బదిలీ అయిన ఐపీఎస్ అధికారులకు ఇంకా పోస్టింగ్ ఇవ్వకపోవడంతో మరొకసారి వచ్చేవారం భారీ ఎత్తున ఐపిఎస్ అధికారులు బదిలీలు జరుగుతాయని సీనియర్ ఐపిఎస్ అధికారి అంకుశంతో అన్నారు పనితీరు ఆధారంగానే బదిలీలు జరిగాయని జిల్లాలలో గట్టిగా పనిచేసి శాంతి భద్రతలు పరిరక్షణలో శక్తివంచను లేకుండా కృషి చేసిన అధికారులకు మళ్లీ జిల్లాలకు పంపించామని సీనియర్ ఐపీఎస్ అంకుశంతో అన్నారు ఇందులో ఎటువంటి రాజకీయ జోక్యం లేదని పనితీరు ఆధారంగానే అధికారులను బదిలీ చేయడం జరిగిందని రాబోవు రోజుల్లో కూడా ఇదే విధంగా బదిలీలు ఉంటాయని అన్నారు

## నేరాలను ఉపేక్షించకండి

-**మొదటిపేజీ తరువాయి**


మా పార్టీ ప్రజా ప్రతినిధులను కూడా అరెస్టు చేసిన సందర్భాలు రాయలసీమలో ఉన్నాయి. అంత కఠినంగా ఉండడం వల్లనే నాడు ఫ్యాక్షన్ ను దూరం చేయగలిగాం. ఫ్యాక్షన్ లో ప్రాణాలు కోల్పోయిన వారి పిల్లలను ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్‌లో చదివించాను. వారు మళ్లీ ఫ్యాక్షన్‌వైపు వెళ్లకుండా చర్యలు తీసుకున్నాను. ఒకప్పుడు రాజకీయ నాయకులు అవసరానికి రౌడీలను, క్రిమినల్స్‌ను వాడుకునే వాళ్లు. అయితే నేడు రాజకీయాల ముసుగులో నేరాలు చేస్తున్నారు. పాలిటిక్స్‌ను క్రిమినలైజ్ చేశారు. వివేకా హత్య విషయంలో ఏం జరిగిందో ప్రతి పోలీసు అధికారి స్టడీ చేయాలి. ఒక దారుణ హత్యను గుండెపోటు అన్నారు... తరువాత హత్య అన్నారు... తరవాత నాపై నెట్టారు... సీబీఐ కావాలి అన్నారు...తర్వాత వద్దు అన్నారు... ఇలా ఒక్కటి కాదు... దేశంలో మరే కేసులోనూ ఇన్ని మలుపులు ఉండవు. పోలీసు అధికారులకు ఇదొక పెద్ద కేస్ స్టడీ. ఇదొక్కటే కాదు... మొన్న మన ప్రభుత్వంలో సింగయ్య మతి ఉదంతాన్ని గమనించే ఉంటారు. వాళ్ల కారు కింద పడి వాళ్ల కార్యకర్త చనిపోతే కూడా పట్టించుకోలేదు. దాన్ని దాచి పెట్టారు. రెండు రోజుల తరువాత వీడియో బయటపడకపోతే ఘటన ఎలా జరిగిందో కూడా తెలిసేది కాదు. ఈ విషయంలో పోలీసు అధికారులు తప్పుడు ప్రచారాన్ని నమ్మారు. చివరికి విషయం బయటపడ్డాక... కార్యకర్తపై కారు ఎక్కించిన పార్టీ నేతలే బాధిత కుటుంబంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడించారు. అంబులెన్స్ లో ఏదో జరిగిందని చెప్పే ప్రయత్నం చేశారు. అంటే వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరు అర్థం చేసుకోవాలి. అలాంటి వాళ్లు ఉన్న రోజుల్లో మనం ప్రభుత్వాలు నడుపుతున్నామనేది మీరంతా గుర్తుంచుకోవాలి." అని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రం బాగుంటే మనం అంతా బాగుంటాం. ఈ క్రమంలో అత్యంత ముఖ్యమైనది లా అండ్ ఆర్డర్. అందుకే సుదీర్ఘ కసరత్తు తరువాత అన్ని అంశాలు చూసి మీకు అవకాశం ఇచ్చాను. ప్రూవ్ చేసుకోండి. బెస్ట్ ఫెర్ఫామెన్స్ చూపించండి. ఆల్ ది బెస్ట్.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## గండికోటకు అవార్డు

-**మొదటిపేజీ తరువాయి**

ఎగ్జిబిషన్‌లో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం సత్తా చాటింది. వ్యాపారం, విశ్రాంతి ప్రయాణం పర్యాటకంలో రాష్ట్రం తన ఉనికిని ప్రదర్శించింది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో వైవిధ్య ప్రదర్శనతో రాష్ట్రం తన విశాలమైన పర్యాటక అవకాశాలను అందంగా, ఆకర్షణీయంగా ప్రదర్శించి అవార్డు సాధించింది. ఈ అవార్డును ఏపీ టూరిజం అథారిటీకి చెందిన చీఫ్ మార్కెటింగ్ అధికారిణి, కమ్యూనికేషన్ ఆఫీసర్ పద్మారాణి సీలా అందుకున్నారు. అదే విధంగా ఈవెంట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ స్టాల్ వద్ద పర్యాటక ప్రొఫెషనల్స్‌కు రాష్ట్రంలోని విభిన్న ఆకర్షణలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా వారసత్వ ప్రదేశాలు, సముద్రతీర పర్యాటక గమ్యస్థానాలు, గ్రామీణ పర్యాటకం, పర్యావరణ పర్యాటక ఆవిష్కరణల ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శన రాష్ట్రాన్ని ఆఫ్బీట్, సస్టెయినబుల్ మరియు అనుభవాత్మక పర్యాటక గమ్యస్థానంగా స్థిరపరచిందనడంలో అతిశయోక్తి లేదు. 'భారతదేశపు గ్రాండ్ కేనియన్'గా గుర్తింపు పొందిన ఏపీ లోని గండికోటకు భారత ప్రభుత్వం పర్యాటక మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహించిన 'రెస్పాన్సిబుల్ టూరిజం అవార్డ్స్'లో 'మోస్ట్ ప్రామిసింగ్ న్యూ డెస్టినేషన్ అవార్డు' లభించింది. ఈ అవార్డు గండికోటకు వరించడం ద్వారా అడ్వెంచర్ టూరిజం ఇష్టపడే పర్యాటకులకు ఉత్సాహం ఇస్తోంది. బీఎల్టీఎమ్ 2025లో, ఆంధ్రప్రదేశ్ టూరిజం ప్రతినిధులు ఆ2ఆ స్పీడ్ నెట్‌వర్కింగ్ సెషన్లలో పాల్గొన్నారు. తద్వారా శ్రీలంక, ఇజ్రాయెల్, సెయింట్ పీటర్స్‌బర్గ్, నార్తర్న్ యూరోప్ నుండి వచ్చిన కార్పొరేట్ బయ్యర్లు, మైస్ ప్లానర్లు, టూర్ ఆపరేటర్లు, డెస్టినేషన్ మేనేజ్మెంట్ కంపెనీలు, హాస్పిటాలిటీ బ్రాండ్స్, అంతర్జాతీయ టూరిజం బోర్డులతో పరస్పర విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, కొత్త మైత్రీ సంబంధాలను నెలకొల్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం, గండికోట, సూర్యలంక బీచ్ తదితర ప్రదేశాల ద్వారా ప్రపంచ స్థాయి మైస్ సదుపాయాలను అభివద్ధి చేయాలని సంకల్పించింది. మొత్తంగా కాన్ఫరెన్స్‌లు, కార్పొరేట్ ఈవెంట్లు, ప్రోత్సాహక ప్యాకేజీలు వంటి వాటి ద్వారా మైస్ టూరిజం విభాగంలో అగ్రగామిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశంలో కేవలం బిజినెస్ మరియు మైస్ పర్యాటకంపై దష్టి సారించిన ప్రధాన ట్రేడ్ షో అయిన ఈవెంట్‌లో 500కిపైగా ఎగ్జిబిటర్లు, 15,000కిపైగా ప్రీ%-%క్వాలిఫైడ్ బయ్యర్లు పాల్గొన్నారు.ఫెయిర్‌ఫెస్ట్ మీడియా లిమిటెడ్ ఈ ఈవెంట్ నిర్వహించింది.. ఈ ట్రేడ్ షోలో పాల్గొనడం ద్వారా ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ అవకాశాలను ప్రపంచానికి తెలిపినట్లు అయింది.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి వైసీపీ అడ్డుపడుతోంది..



**విజయనగరం:** భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం శరవేగంగా జరుగుతోందని, కేంద్రమంత్రిగా తాను స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇప్పటివరకూ మొత్తం 86 శాతం ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు పూర్తైనట్లు పేర్కొన్నారు. రన్ వే, ఎర్త్ వర్క్, ట్యాక్సీ స్టాండ్ల పనులు ఇప్పటికే పూర్తైనట్లు చెప్పారు. టెర్మినల్, ఏటీసీ, బిల్డింగ్స్, కనెక్టింగ్ రోడ్ల పనులు త్వరలో పూర్తవుతాయని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. 2026వ సంవత్సరం జూన్‌లో భోగాపురం ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభిస్తామని రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఎయిర్ పోర్టుకు వచ్చేందుకు ఏడు ప్రధాన రహదారులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విశాఖ నుంచి ఎయిర్ పోర్ట్ రాకపోకల కోసం సులభతరమైన రవాణా సౌకర్యం కల్పిస్తామని చెప్పుకొచ్చారు. 2026 ఏప్రిల్‌లోపు ఏడు రహదారులను పూర్తి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనుసంధానంగా బీచ్ కారిడార్ పనులూ త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వ్యక్తిగత ప్రయోజనాల కోసం బీచ్ కారిడార్ అలైన్మెంట్ మార్చారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వైసీపీ విషం కక్కుతోందని రామ్మోహన్ నాయుడు విమర్శించారు. వైసీపీ నేతలు పెట్టుబడిదారులను భయపెట్టి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం అభివృద్ధి కోసం ప్రయత్నిస్తుంటే.. వైసీపీ అడుగడుగునా అడ్డుపడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణం పూర్తికాని మెడికల్ కాలేజీల కోసం మాత్రమే పీపీపీ మోడల్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. పెట్టుబడిదారులు, కూటమి నేతలపై వైసీపీ రౌడీయిజం చేస్తోందని రామ్మోహన్ నాయకుడు ధ్వజమెత్తారు.

# సంపాదకీయం

## రాజకీయ సాహిత్య సవ్యసాచి బూర్గుల

అపర చాణక్యునిగా పేరెన్నిక గన్న దివంగత ప్రధాని పివి నరసింహారావుకు ఆయన గురువు. ఆయన న్యాయవాది, బహుభాషా వేత్త, స్వాతంత్ర్య సమర యోధుడు, రాజనీతిజ్ఞుడు. హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవస్థాపకుల్లో ఒకరు. సాహితీ వేత్త. బహు భాషా కోవిదులు. రెండు రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసిన తొలితరం కాంగ్రెస్ నాయకులు. ఆయనే హైదరాబాద్ రాష్ట్రానికి ప్రజల ద్వారా ఎన్నికైన మొట్టమొదటి, చిట్టచివరి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బూర్గుల రామకృష్ణారావుతో పీవీకి ప్రత్యేక అనుబంధం ఉండేది. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు గురువు ఆయన. బూర్గుల న్యాయవాదిగా పనిచేసే రోజుల్లో ఆయన వద్ద పి.వి. సహాయకునిగా పనిచేయడమే కాకుండా రాజకీయాల్లో ఆయన వారసునిగా ఎదిగారు. రామకృష్ణరావు విళంబి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ విదియ 1899 మార్చి 13 న నరసింగరావు, రంగనాయకమ్మ దంపతులకు కల్వకుర్తి తాలూకా పడకల్లు గ్రామంలో తమ మాతామహులైన వెల్దండ శేషారావు గారి ఇంట జన్మించారు. ఇంటి పేరు పుల్లం రాజు. అయితే స్వగ్రామమైన బూర్గుల నామమే ఇంటి పేరుగా మారింది. ధర్మపంత్ స్కూలు (హైదరాబాద్) లో ప్రాథమిక విద్యను అభ్యసించారు. 1915లో మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. పూణె లోని ఫెర్గూసన్ కళాశాలలో బీఏ (హానర్స్) డిగ్రీ చదివారు. బొంబాయి విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం అభ్యసించి ఎల్.ఎల్.బి. పట్టాను పొందారు. న్యాయశాస్త్ర విద్యార్థిగా ఉన్నప్పుడు ఇండియన్ సోషల్ రీఫార్మర్ పత్రికలో వరకట్న దురాచారాన్ని ఖండిస్తూ ఆంగ్లంలో వ్యాసాలు రాసి పాఠకులు, సంపాదకుల మన్ననలు పొందారు.1922లో ఆంగ్ల ప్రభుత్వం వారు బీరార్ ను నిజాంకు ఇచ్చివేయాలని కూడా పై పత్రికల్లోనూ, ఉర్దూ పత్రికల్లోనూ వ్యాసాలు రాశారు. బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్బీ (లా డిగ్రీ) పూర్తిచేసి, హైదరాబాద్‌లో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. బూర్గుల దగ్గర పివి నరసింహారావు జూనియర్ లాయర్‌గా పనిచేశారు. 1923లో హైదరాబాదులో న్యాయవాద వృత్తి ప్రారంభించి అగ్రస్థాయికి చేరారు. న్యాయవాదిగా ఉంటూనే, రాజకీయాల్లో పాల్గొన్నారు.ఆంధ్రోద్యమం, గ్రంథాలయోద్యమం, భూదానోద్యమం మొదలైన వాటిలో పాల్గొన్నారు. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి మొదలైన వారితో కలిసి పనిచేసారు. శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంకు అధ్యక్షుడిగా, కార్యదర్శిగా పనిచేసారు. హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు వ్యవస్థాపకుల్లో బూర్గుల ప్రముఖులు. పార్టీ తరపున ఆయన అనేక కార్యక్రమాలకు నేతృత్వం వహించాడు. 1931లో నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగిన ఆంధ్రమహా సభకు బూర్గుల అధ్యక్షత వహించారు. శాసనోల్లంఘన ఉద్యమం లోను, క్విట్ ఇండియా ఉద్యమం లోను పాల్గొని కారాగార వాసం అనుభవించారు. 1948లో పోలీసు చర్య తరువాత హైదరాబాదు రాష్ట్రం ఏర్పాటు అయి, వెల్లోడి ముఖ్య మంత్రిగా సైనిక ప్రభుత్వం ఏర్పడినపుడు, ఆయన రెవిన్యూ, విద్యాశాఖల మంత్రి అయ్యారు. రెవెన్యూ మంత్రిగా వినోబాభావే ప్రారంభించిన భూదానోద్యమానికి చట్టబద్దత కల్పించారు. 1952లో మొదటిసారి హైదరాబాదు రాష్ట్రానికి ఎన్నికలు జరిగిపుడు, మహబూబ్ నగర్ జిల్లాలోని షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి హైదరాబాద్ శాసనసభకు ఎన్నికయ్యారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి అయ్యారు. పూర్తి మెజారిటీ లేకున్ననూ, మంత్రివర్గంలో సంపూర్ణ సహకారం లేకున్ననూ, పరిపాలన దక్షుడైన ముఖ్య మంత్రిగా పేరుగాంచారు. 1956లో హైదరాబాదు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలను విడదీసి, కోస్తా, రాయలసీమ లతో కలిపి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు అయినపుడు, కొత్త రాష్ట్రానికి నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి కాగా, బూర్గుల, కేరళ రాష్ట్రానికి గవర్నరుగా నియుక్తులై, 1960 వరకు కేరళ గవర్నరుగా పనిచేసి, తరువాత 1962 వరకు ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా కొనసాగారు. 1948 జనవరిలో ప్రభుత్వ ఏజెంట్ జనరల్‌గా హైదరాబాద్ వచ్చిన కె.యం. మున్షీని నిజాం ఆజ్ఞలకు విరుద్ధంగా అందరికన్నా ముందే సందర్శించి పాలకుల ఆగ్రహానికి గురయ్యారు. ఆ సంవత్సరంలోనే హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నాయకులై ప్రజా ఉద్యమానికి సారథ్యం వహించారు. హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం కావడానికి కృషి సల్పిన తీరు విశేషమైనది. రాజకీయ రంగంలోనే కాకుండా సాంఘిక సాంస్కృతిక రంగాల్లో ఆయన చేసిన సేవ ప్రత్యేకమైనది. ఖాదీ బోర్డు విచారణ సంఘం, మధ్యప్రదేశ్ విషయ పరిశీలన సంఘం, ఆంధ్రప్రదేశ్ భారత్ సేవక సమాజం అధ్యక్షులుగా ఉన్నారు. చరిత్ర, శాస్త్ర విజ్ఞానాల తెలుగు ఉర్దూ అకాడమీ, భారతీయ విద్యాభవన్, ప్రశాంతి విద్వత్ పరిషత్ అధ్యక్షులుగా విశేష సాంస్కృతిక సేవలందించారు. క్లాసికల్ లాంగ్వేజి కమిషన్ సభ్యులుగా, దక్షిణ భారత హిందీ ప్రచార సభ, సంస్కృత పరిషత్‌ల ఉపాధ్యక్షులుగా భాషా సేవలు అందించారు. ఆయన అనేక భాషలలో నిష్ణాతులు. అవన్నీ ఆయన సొంతంగా, ఆసక్తితో నేర్చుకున్నవే. అర్ధరాత్రి వరకు ఫైళ్లలో నిమగ్నమై, తర్వాత బూర్గుల సంస్కృతంలో మునిగి తేలేవారు. బూర్గుల బహు భాషావేత్త, సాహితీవేత్త. తెలుగు, హిందీ, ఆంగ్లం, కన్నడ, మరాఠీ, ఉర్దూ, పారశీక, సంస్కృత భాషల్లో బూర్గులకు ప్రావీణ్యం ఉంది. మహారాష్ట్రలో చదివే రోజుల్లోనే ఆంగ్లంలో కవితలు, సానెట్లు, వ్యాసాలు రాసి కాలేజీ సంచికలో ప్రచురించారు. థామస్ గ్రే ఎలిజీని 'మృత సంస్మృతి' పేరుతో స్వతంత్ర రచన అనిపించే విధంగా అనువదించారు. ఆంగ్ల భాషలో ఆయన స్వయంగా రచించిన భావగీతాలు 'ద డ్రీమ్ ఆఫ్ పొయెట్రీస్ అండ్ అదర్ పోయెమ్స్' పేరుతో వెలువడ్డాయి. పారశీక వాఙ్మయ చరిత్ర ఆయన రచనలలో పేరు పొందినది. జగన్నాథ పండితరాయల లహరీ పంచకమును, శంకరాచార్యుల సౌందర్య లహరి, కనకధారా స్తవమును తెలుగులోకి అనువదించారు. కృష్ణ శతకం, సంస్కృతంలో శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, శారదస్తుతి, గౌరీస్తుతి, వాణీస్తుతి, లక్ష్మీస్తుతి, శ్రీకృష్ణాష్టకం, రెడ్డి రాజుల కాలం-మత సంస్కృతులు (పరిశోధనా వ్యాసం) మొదలైనవి ఆయన ఇతర రచనలు. అయన రచించిన వ్యాసాలు 'సారస్వత వ్యాస ముక్తావళి' పేరుతో అచ్చయింది. పండిత రాజ పంచామృతం, కృష్ణశతకం, వేంకటేశ్వర సుప్రభాతం, నర్మద్.గీతాలు, పుష్పాంజలి, తొలిచుక్క (కవితలు), నివేదన (కవితలు), పారశీక వ్మాయ చరిత్ర మొదలైన గ్రంథాలు వెలువరించడమే కాకుండా ఎన్నో కావ్యాలకు పీఠికలు రాశారు. అనువాద రచనలు కూడా చేశారు. వానమామలై, కాళోజీ, దాశరథి, నారాయణరెడ్డి ప్రోత్సాహంతో 'తెలంగాణ రచయితల సంఘం' ఏర్పాటు చేసి సాహితీలోక ప్రసిద్ధులైనారు. ఆయనకు1953లో ఆంధ్ర విశ్వ విద్యాలయం అయనకు డాక్టర్ ఆఫ్ లిటరేచర్ గౌరవపట్టాను ప్రదానం చేసింది.1956లో ఉస్మానియా విశ్వ విద్యాలయం డాక్టర్ ఆఫ్ లాస్ అనే పట్టాను ఇచ్చింది. బూర్గుల 1967, సెప్టెంబర్ 14 న గుండె పోటుతో మరణించారు.

# జాతి ఐక్యతకు దోహదకారి హిందీ




భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏక తాటిపై నడిపి, హిందీ భాష ఆనాడు దోహద పడిందనే భావనతో గాంధీజీ స్ఫూర్తితో, 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగం లోని 351 వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని జాతీయ భాషగా గుర్తిస్తూ పొందు పరిచారు. అప్పటి నుంచి ప్రతి ఏటా నుండి ఈ తేదీని "హిందీ దివస్" (రాష్ట్ర భాషా దినోత్సవం)గా జరుపుకోవడం ఆనవాయితీ. ప్రశంసలు పొందిన భారతీయ పండితుడు, చరిత్ర కారుడు, వేదాంతవేత్త, సాహితీ వేత్త, హిందీ పండితుడు, సర్వోదయ కార్యకర్త, గాంధేయ వాది, పాత్రికేయుడు, రాజకీయ నాయకుడు, సంస్కృత భాషపై సాధికారికత కలిగిన, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన బీయాహర్ రాజేంద్ర సింహ, 1949 సెప్టెంబర్ 14న తన 50 వ పుట్టిన రోజున, హిందీని అధికారిక భాషగా స్వీకరించిన తరువాత వారి ప్రయత్నాలు ఫలించాయి. ఈ మేరకు హిందీకి అనుకూలంగా బియాహర్ రాజేంద్ర సింహతో పాటు హజారీ ప్రసాద్ ద్వివేది, కాకా కలేల్కర్, మైథిలి శరణ్ గుప్త మరియు సేథ్ గోవింద్ దాస్ చేసిన కృషికి కృతజ్ఞతలు తెలుపుతూ భారత రాజ్యాంగ సభ భారతదేశ రిపబ్లిక్ యొక్క రెండు అధికారిక భాషలలో దేవనాగరి లిపిలో వ్రాయబడిన ఒకటిగా హిందీని రాజ్యాంగ సభ ఆమోదంతో స్వీకరించింది. 1949 సెప్టెంబరు 14వ తేదీన హిందీని జాతీయ భాషగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించగా, ఈ నిర్ణయం 1950 జనవరి 26 న అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం ఆమోదించింది. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 343 ప్రకారం, దేవనాగరి లిపిలో వ్రాసిన హిందీని అధికారిక భాషగా స్వీకరించారు. మొత్తం మీద, భారత దేశంలో 22 షెడ్యూల్డ్ భాషలు ఉన్నాయి, వాటిలో రెండు అధికారికంగా యూనియన్ స్థాయిలో ఉపయోగించ బడతాయి: హిందీ, ఇంగ్లీష్. అధికారిక భాష హిందీ దేవనాగరిక లిపి నుంచి రూపొందించ బడింది. ఈ భాష ఇండో యూరోపియన్ భాష సంతతికి సంబంధించిన ఇండో-ఆర్యన్ శాఖకు చెందినది. హిందీ అంటే "పర్షియన్ కానుక" అని అర్థం. హిందీ" మరియు "హిందూ" అనే పదాలు పాత పర్షియన్ కు చెందినవి, ఇవి "సింధు నది"ని సూచించే సంస్కృత పేరు సింధు నుండి వచ్చాయి. దీని అర్థం " హింద్ (భారత దేశం) యొక్క లేదా చెందినది". హిందీ భాష చాలా వరకూ సంస్కృతం నుంచి గ్రహించ బడినది. అయితే కాలక్రమంలో ఉత్తర భారతదేశం లోని ముస్లిం ప్రభావం వల్ల పర్షియన్, అరబిక్, టర్కిష్ పదాలు హిందీలో చేరి ఉర్దూ భాష ఆవిర్భవించింది. మనం శుద్ధ హిందీ(ప్యూర్ హిందీ) భాషను రేడియోలలో, టి.వి. వార్తలలో వినవచ్చు. ప్రస్తుతం చలామణిలో ఉన్న హిందీ భాష చాలా వరకూ సులభతరం చేయ బడింది. ఉత్తర భారత దేశంలో ఇస్లామిక్ పరిపాలన వచ్చిన తరువాత, పాత హిందీ పెర్షియన్, అరబిక్ నుండి అనేక రుణ పదాలను సంపాదిం చింది. ఇది హిందూస్థానీ అభివృద్ధికి దారి తీసింది. అవధి మరియు బ్రజ్ భాష వంటి సాహిత్య ప్రామాణీ కరణ ద్వారా హిందీ బెల్ట్ యొక్క వివిధ మాండలికాలు మరియు భాషలు ప్రాముఖ్యతను సంతరించు కున్నాయి. మొఘల్ కాలం (1800 లు) చివరి భాగంలో భాషా ప్రతిష్టను పొందింది. ఆధునిక హిందీ మరియు దాని సాహిత్య సంప్రదాయం 18 వ శతాబ్దం చివరిలో ఉద్భవించింది. ముందుగా దీనిని ఉత్తర భారత దేశం యొక్క భాషగా (ప్రస్తుత పాకిస్తాన్ తో సహా ) బ్రిటిష్ వలస వాదులు మరియు స్వదేశీ ప్రజలు స్వీకరించారు. 19 వ శతాబ్దం చివరలో, ఉర్దూ నుండి వేరుగా ఉన్న హిందూస్థానీ యొక్క ప్రామాణిక రూపంగా హిందీని మరింత అభివృద్ధి చేసే ఉద్యమం ఏర్పడింది. జాతిపిత మహాత్మా గాంధీ కూడా దేశంలో ఐక్యతను తీసుకు రావడానికి ఈ భాషనే వాడేవారు. ఈ భాషను "లాంగ్వేజ్ ఆఫ్ యూనిటి" అనేవారు. 9 రాష్ట్రాల్లో మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాలలో అధికార భాష కాగా, 3 రాష్ట్రాల అదనపు అధికార భాష. బీహార్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్ (అదనపు), హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జార?ండ్, మధ్యప్రదేశ్, మిజోరం (అదనపు), రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ (బ్లాక్స్, డివిజన్లు లేదా 10 శాతం కంటే ఎక్కువ జనాభా ఉన్న జిల్లాల్లో) అండమాన్ మరియు నికోబార్ దీవులు, దాద్రా మరియు నగర్ హవేలి, డామన్ దయ్యూ, ఢిల్లీలలో రాజ్య మేలుతోంది.1954 లో, భారత ప్రభుత్వం హిందీ వ్యాకరణాన్ని సిద్ధం చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసిందిబీ కమిటీ నివేదిక 1958 లో "ఎ బేసిక్ గ్రామర్ ఆఫ్ మోడరన్ హిందీ"గా విడుదలైంది. రాతలో ఏక రూపతను తీసుకు రావడానికి, కొన్ని దేవనాగరి అక్షరాల ఆకారాన్ని మెరుగు పరచడానికి మరియు ఇతర భాషల నుండి శబ్దాలను వ్యక్తీకరించడానికి కృషి జరిగింది. ఇతరులు అర్ధం చేసు కోవడాన్ని సులభమైన బాష హిందీ ఒక్కటేనని గుర్తు చేశారు. ప్రపంచం లోని చాలా దేశాలలో హిందీ భాషను మాట్లాడుతారు. భారత దేశం వెలుపల, హిందీ మాట్లాడేవారు నేపాల్ లో 8 మిలియన్లు, యూ.ఎస్.ఏ లో 8,63,077, మారిషస్ లో 4,50,170బీ ఫిజీలో 3,80,000బీ దక్షిణాఫ్రికాలో 2,50,292బీ సురినామ్‌లో 1,50,000బీ ఉగాండాలో 1,00,000బీ యునైటెడ్ కింగ్‌డమ్‌లో 45,800బీ న్యూజిలాండ్‌లో 20వేలు, జర్మనీలో 20వేలు, ట్రినిడాడ్ మరియు టొబాగోలో 26వేలు, సింగపూర్‌లో 3 వేలు, మారిషస్, ట్రినిడాడ్, అమెరికా, దక్షిణాఫ్రికా, న్యూజి ల్యాండ్ వంటి చాలా దేశాలలో ఇప్పటికీ హిందీ ముఖ్య భాషగా ఉంది. ఆసియా వెలుపల , భోజ్‌పురి , బిహారీ భాషలు , ఫిజియన్ మరియు ఇంగ్లీష్ ప్రభావంతో అవధి భాష (తూర్పు హిందీ మాండలికం) ఫిజీలో మాట్లాడ బడుతోంది. ఇది ఫిజీలో 1997 రాజ్యాంగం ప్రకారం "హిందుస్తానీ" గా పిలువబడే అధికారిక భాష. అయితే 2013 ఫిజి రాజ్యాంగంలో దీనిని " ఫిజి హిందీ " అని పిలుస్తారు. ఫిజీలో 3.8 లక్షల మంది మాట్లాడు తున్నారు. 2011 నేపాల్ జనాభా లెక్కల ప్రకారం నేపాల్‌లో సుమారు 77,569 మంది హిందీని మొదటి భాషగా, ఇంకా 1,225,950 మంది రెండవ భాషగా మాట్లాడతారు. దక్షిణాఫ్రికాలో రక్షిత భాషగా, రాజ్యాంగం ప్రకారం,దక్షిణాఫ్రికా భాషా బోర్డు ఇతర భాషలతో పాటు హిందీ పట్ల గౌరవాన్ని ప్రోత్సహిస్తున్నది. ఉర్దూ మాట్లాడే చాలా మంది పాకిస్తానీయులకు హిందీ అర్థం చేసుకోవడం చాలా సులభం. ఇది హిందీ మాదిరిగానే హిందూస్థానీ భాష యొక్క ప్రామాణిక రిజిస్టర్‌బీ ఆధునిక హిందీ నేడు 250 మిలియన్లకు పైగా ప్రజలకు మొదటి భాషగా, 1.8 బిలియన్ల ప్రజలు మాట్లాడే భాషగా ఉంది. అంటే దేశంలో 1/8 వ ప్రజలు ఉపయోగించే భాషగా, దేశాన్ని ఏకం చేసే భాషగా హిందీ గుర్తించ బడుతోంది. జాతీయ భాషగా వర్ధిల్లుతోంది. హిందీ నేర్చు కోవడానికి చాలామంది ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆర్టికల్ 351 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు తమకు నచ్చిన భాషలో పని చేయడానికి స్వేచ్ఛను కలిగి ఉన్నాయి. స్థానికేతర హిందీ మాట్లాడే వారిపై బలవంతపు రుద్దడానికి విస్తృతమైన ప్రతిఘటన, ముఖ్యంగా దక్షిణ భారత దేశంలో (తమిళనాడు వంటివి) 1963 అధికారిక భాషల చట్టం ఆమోదించడానికి దారితీసింది. ప్రపంచం లోనే ఎక్కువగా మాట్లాడే భాషలలో ఒకటిగా హిందీ భాషకు ప్రత్యేక గుర్తింపు ఉండడం గమనార్హం. అయితే మాతృభాషపై ఉన్న మమకారముతో సంబంధిత రాష్ట్రములలో ప్రతివారికి విద్యా విధానాలు అందాలంటే తప్పని సరిగా మాతృభాష లోనే చదువు కోవాలి. విభిన్న భాషలు ఉన్న భారత దేశములో ఒకరి భావావేశాలు మరొకరు అర్ధము చేసు కునేందుకు ఒక కనీస ఉమ్మడి భాష అవసరము ఎంతైనా ఉంది. ప్రపంచ దేశాల ప్రజలతో సంభాషించేందుకు ఇంగ్లీష్ కు ఉన్న ప్రాముఖ్యత మరియేఇతర భాషకు లేదు. ఇంగ్లీష్ నేర్చుకోవడం తప్పనిసరి అవుతున్నది. ఈ విధముగా హిందీయేతర ప్రాంతాలలో మూడు భాషలు నేర్చుకోవడం కష్టతరము, ఇబ్బందులకు హేతువు అవుతుంది. కనుక హిందీని అనవసరముగా నేర్చుకోమని బలవంత పెట్టకూడ దనేది విద్యావేత్తల అభిప్రాయం. నరేంద్ర మోడీ ప్రభుత్వం అందుకే ప్రాథమిక దశలో విద్యార్థులకు మాతృ భాషలో విద్య నేర్చుకునే విషయంపై ప్రధానంగా దృష్టి నిలిపింది.

# తొలితరం నవలా రచయిత్రి





బొమ్మ హేమా దేవి తెలుగు సాహిత్య చరిత్రలో తొలి తరానికి చెందిన స్త్రీ నవలా రచయిత్రిగా విశిష్ట స్థానం పొందిన అరుదైన ప్రతిభావతి. 1931 సెప్టెంబర్ 14వ తేదీన నిజామా బాద్‌లో రామా గౌడ్, గంగాదేవి దంపతులకు జన్మించిన ఈమెకు యమున అని పేరు పెట్టారు. దాతృత్వం, ఉదారతకు కీర్తి పొందిన అపర దానకర్ణుడు రాజా నర్సాగౌడ్ పెద్ద మనుమరాలు అయిన ఆమెను చెల్లెలు రంజనతో కలిసి హైదరాబాదు నారాయణ గూడలోని ఆంధ్ర గర్ల్స్ హైస్కూలులో చదివించారు. ఆ పాఠశాలే ఆ కాలంలో నిజాం రాష్ట్రంలో ఏకైక తెలుగు మాధ్యమ విద్యాసంస్థ. విద్యాభ్యాసం ద్వారా సాహిత్యంపై ఆకర్షణ పెంపొందించి, ఆరంభ దశలోనే సృజనాత్మకతను ఆవిష్కరించ గలిగింది. పదహారేళ్ల వయసులో కరీంనగర్ జిల్లా మానకొండూరుకు చెందిన బొమ్మ నారాయణ గౌడ్‌తో వివాహం జరిగింది. వివాహానంతరం రుక్మిణి అనే పేరుతో కుటుంబ జీవితం ప్రారంభించినా, రచనా రంగంలో మాత్రం యమున, దేవిరమ వంటి కలం పేర్లతో సాహిత్య సృజన మొదలు పెట్టింది. నారాయణగౌడ్ ఇంజనీరుగా హైదరాబాదులో స్థిరపడడంతో, ఆ నగరమే ఆమె జీవితానికి, రచనలకు కేంద్రమైంది. 1973లో కోడలి పేరుతో "హేమా దేవి" అనే కలం పేరు స్వీకరించి వ్రాసిన కుంకుమ పూలు కథకు తొలి బహుమతి దక్కడంతో ఆ పేరే శాశ్వతమైంది. అప్పటి నుండి ఆమె రచనలు "బొమ్మ హేమాదేవి" పేరిట తెలుగు పాఠక లోకంలో విస్తారంగా ప్రసిద్ధి చెందాయి. హేమా దేవి రచనా ప్రస్థానం 1960లలో ప్రారంభమై, దాదాపు నలభై ఏళ్లపాటు అచంచలంగా కొనసాగింది. తొలి నవల భావన భార్గవి 1960లో వెలువడింది. అనంతరం నవధాన్యాలు, నవరసాలు, దీప, తార, లవ్ స్టోరీ, తపస్విని, కుంకుమ పూలు, నవ భారతి, ప్రేమే నేరమౌనా, వంటి నవలలు వెలువరించింది. నవలలతో పాటు వందకు పైగా కథలను కూడా రచించింది. అన్నపూర్ణ, అభయ, ఆలింగనము, ఇజాజత్ హై, ఏక్ స్కూటర్ కీ వాపసీ, మిస్టర్ అనంత్, మేఘన, బాంచెన్ దొరసానీ, చిరుదీపం, నవతరం వంటి కథలు సామాజిక అన్యాయాలు, కుటుంబ విభేదాలు, ప్రేమ, మానవ సంబంధాల వివిధ కోణాలను స్పష్టంగా ప్రతిఫలించాయి. రేడియో నాటికల రచనలోనూ ఆమె ప్రతిభ ప్రతిభా సంపన్నమైంది. పొగమంచు వంటి రేడియో నాటికలు ఆ కాలంలో శ్రోతల ఆదరణ పొందాయి. హేమా దేవి రచనలు ఆ కాలంలో ప్రసిద్ధిగాంచిన జయశ్రీ, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, ప్రజాతంత్ర, తరుణ, కళాసాగర్, అనామిక, సామ్య, ప్రభవ మొదలైన పత్రికలలో ధారా వాహికలుగా వచ్చాయి. ఆమె సాహిత్యంలో మహిళా జీవితానుభవాలు, కుటుంబ ఆచారాలు, సంప్రదాయాల ఒత్తిడి మాత్రమే కాకుండా, బిసి వర్గాల వాస్తవాలు, దళిత జీవన చిత్రణ కూడా చోటు చేసుకున్నాయి. అందువల్ల ఆమెను తెలుగులో తొలి బిసి స్త్రీవాద రచయిత్రిగా పరిగణించారు. ౹వశ్రీబస్త్రబ ఔశీఎవఆ ఔతీఓవతీం 1950-1975 వంటి పరిశోధన గ్రంథాల్లో ఆమె రచనలకు ప్రత్యేక ప్రస్తావన లభించింది. 2017లో ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా సంగిశెట్టి శ్రీనివాస్ సంపాదకత్వంలో "బొమ్మ హేమాదేవి కథలు" అనే కథల సంకలనం వెలువడింది. ఈ గ్రంథం ఆమె సాహిత్య వారసత్వాన్ని తదుపరి తరాలకు చేరువ చేసింది. 1996 నవంబరు 26న 65 ఏళ్ల వయసులో హేమాదేవి కన్నుమూశారు. కానీ ఆమె సాహిత్యం మాత్రం చిరస్థాయిగా నిలిచింది. మహిళా స్వరాన్ని వెలుగులోనికి తెచ్చిన ఆమె రచనలు స్త్రీ వాద చైతన్యానికి బలాన్నిస్తూనే, సమాజంలోని అన్యాయాలపై ప్రశ్నలెత్తే అగ్ని జ్వాలలుగా నిలిచాయి. సరళమైన శైలి, యదార్థ వాదం, సామాజిక చైతన్యం కలగలిపిన ఆమె నవలలు, కథలు నేటికీ పాఠక హృదయాలను కదిలిస్తూనే ఉన్నాయి. అందువల్ల బొమ్మ హేమా దేవి తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయి కీర్తిని సంపాదించిన విశిష్ట రచయిత్రిగా నిలిచారు.

# ఆత్మకూరు గురుకుల పాఠశాలలో విషజ్వరాలపై తక్షణ చర్యలకు మంత్రి ఆనం ఆదేశం



**సెప్టెంబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** జిల్లా కలెక్టర్, అధికారులతో గ్రూప్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మంత్రి ఆనం ఆదేశాలతో అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం.... ఆత్మకూరుకు కదిలిన వైద్య బృందాలు... జిల్లావ్యాప్తంగా విద్యాలయాల్లో ఎటువంటి వర్షాకాల వ్యాధులు ప్రబలకుండా పిల్లల ఆరోగ్యం పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఆనం ఆదేశం. నెల్లూరు జిల్లా ఆత్మకూరు బాలికల గురుకుల పాఠశాలలో విషజ్వరాల కలకలంపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తక్షణమే స్పందించారు. విష జ్వరాల సమాచారం తెలియగానే మంత్రి అధికారులను అప్రమత్తం చేసి విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఆదేశించారు. ఆత్మకూరు గురుకుల పాఠశాల ఘటనపై నెల్లూరు లోని క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, అన్నిస్థాయిల అధికారులతో మంత్రి అత్యవసరంగా గ్రూప్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి చేపట్టాల్సిన చర్యలపై సూచనలు,ఆదేశాలిచ్చారు. మంత్రి ఆనం ఆదేశాలతో సమాయత్తమైన వైద్యారోగ్య, రెవెన్యూ, పోలీసు అధికారులు ఆత్మకూరు గురుకుల పాఠశాలకు తరలివెళ్లి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఏ ఒక్క విద్యార్థికి కూడా ఇబ్బంది కలగకుండా చూడాలని మంత్రి ఆనం అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. వైద్యులు జ్వరాల బారిన పడిన విద్యార్థినులకు సమీపంలో ఉండే జిల్లా వైద్యశాలకు తరలించి తక్షణ వైద్యసేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం జ్వరాల బారినపడిన విద్యార్థునుల ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలు, హాస్టళ్లలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, స్వచ్ఛమైన తాగునీటిని విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఆనం హెచ్చరించారు. స్థానిక కూటమి నేతలు,మున్సిపల్ చైర్ పర్సన్,పలువురు కౌన్సిలర్ల తోటి తెలుగుదేశం పార్టీ నేతలంతా సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

# యూరియా పంపిణీపై కఠిన పర్యవేక్షణ బాపట్ల కలెక్టర్ ఆదేశాలు





**బాపట్ల సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రైతులకు ఎరువులు అందుబాటులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్, వి, వినోద్ కుమార్ ఐఏఎస్ ఆదేశించారు.శనివారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని మార్క్‌ఫెడ్ స్టాక్ స్టోరేజ్ గోదాం ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు ఇప్పటివరకు వచ్చిన యూరియా నిల్వలు, రైతు సేవా కేంద్రాలు, పీఎసీసీలు, డీసీఎంఎస్‌లకు పంపిణీ వివరాలను అధికారులు సమగ్రంగా తనిఖీ చేసి నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు.సీఎంఏఐడి యాప్ ద్వారా రైతులకు యూరియా అందజేయాలని, రైతులు యూరియా కొనుగోలులో ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటే లేదా అధిక ధరలకు అమ్మకాలపై గమనించిన పక్షంలో వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన రైతులకు సూచించారు.రైతులకు ఎరువుల కోసం ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన స్టాక్‌ను రైతు సేవా కేంద్రాలకు సకాలంలో పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్‌డీఓ గ్లోరియా, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డీఈఓ పూల్ లో ఉన్న లాంగ్వేజ్ పండిట్ల సమస్యలను పరిష్కరించాలి

**నోబెల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్.టి.ఏ)రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు**




**రాయచోటి సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాష్ట్రంలో చాలా సంవత్సరాలుగా డీ.ఈ.ఓ. పూల్ లో పనిచేస్తూ ఉపాధ్యాయ బదిలీలు జరిగిన ప్రతిసారి శాశ్వత స్థానాలు లేక ఇబ్బంది పడుతున్న లాంగ్వేజ్ పండిట్ల సమస్యకు ఒక శాశ్వత పరిష్కారం చూపాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్.టి.ఏ) రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం రాయచోటి పట్టణంలోని డైట్ పాఠశాలలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన లాంగ్వేజ్ పండిట్ లు కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిత,పిఈటి వ్యవస్థ రద్దయి సుమారు 6 సంవత్సరాలు పూర్తయినప్పటికీ సరిపడా పాఠశాల సహాయకులు పోస్టులు లేని కారణంగా రాష్ట్రంలో చాలా మంది పండితులు డిఇఓ పూల్ లో పని చేస్తూ పదోన్నతికి నోచుకోక,శాశ్వత స్థానాలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.ఈ విషయంలో పండితులు కోర్టును ఆశ్రయించగా గౌరవ కోర్టు కూడా వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చిన సందర్భంగా పండితుల ఇబ్బందులు పరిష్కరించే విధంగా ఒక శాశ్వత పరిష్కార దిశగా కృషి చేసి వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.వీలైనంత త్వరలో ప్రభుత్వం తోనూ, పాఠశాల విద్యాశాఖ అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కారం వచ్చేలా కృషి చేస్తామని తనను కలిసిన పండితులకు ఎన్.టి.ఏ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పండిత నాయకులు బి . శ్రీనివాస దేవేంద్ర,శ్రీనివాస . కిరణ్ కుమార్, తిరుపాలు నాయక్, మురళి, శృతి, లావణ్య, రొటీనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సూపర్



**గుంతకల్లు సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** పట్టణంలోని డాక్టర్ సరోజినీ నాయుడు పురపాలక బాలికల ఉన్నత పాఠశాల నందు శనివారం డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ జనవిజ్ఞాన వేదిక డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ పరిశీలించడ%శీ% జరిగింది.250 మందికి దాకా ఎస్సీ ఎస్టీ విద్యార్థులు చదువుతున్నటువంటి ఈ పాఠశాల నందు మెనూ ప్రకారం మంచిగా భోజనం అందిస్తున్నారని, విద్యార్థుల ద్వారా తెలుసుకోవడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు ఇస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంలో పౌష్టిక ఆహారం విలువలతో కూడినది అని వారంలో ఆరు రోజులు పాటు రోజుకు ఒక ప్రత్యేకమైన వంట చొప్పున భోజనం ఇవ్వడం అభినందనీయమని దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉంటూ చదువుల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాల అధిరోహించా లని హరిప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు.ఇందులో స్కూల్ హెచ్ఎం శంకరయ్య ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,వంట ఏజెన్సీ నిర్వాహకులు పద్మావతి నాగరాజు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తుమ్మల లవకుమార్ ఎన్నిక




**రాయచోటి సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** విజయవాడ కేంద్రంగా ఈనెల 11,12 తేదీలలో జరిగిన ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసి యేషన్ (ఏఐఎస్ఏ)రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ లో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అన్నమయ్య జిల్లా నుండి ఏఐఎస్ఎ జిల్లా అధ్యక్షులు తుమ్మల లవకుమార్ ను రాష్ట్ర కమిటీ ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లా,అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించామన్నారు.ఇది గమనించిన రాష్ట్ర నాయకత్వం మరో బాధ్యతను నాకు అప్పగించడం జరిగిందన్నారు.నా మీద నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించిన సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ,భవిష్యత్తులో సంఘ నిర్మాణానికి కృషి చేస్తూ,విద్యా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడానికి కార్యాచరణ తయారు చేస్తామని తెలియజేశారు.

## ప్రజా సేవకే ప్రాధాన్యం కలెక్టర్ వినోద్ కుమార్




**బాపట్ల, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేసి ప్రతి అర్హుడికి ప్రయోజనం చేకూరేలా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు . శనివారం బాపట్ల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇకపై ప్రజలకు కావలసిన ప్రతి సౌకర్యం కల్పించే దిశగా నిరంతరం శ్రమిస్తాను. అంతకు ముందు అనంతపురం జిల్లాలో 18 నెలల పాటు కలెక్టర్‌గా పనిచేసి అనుభవాన్ని సొంతం చేసుకున్నాను. అదే అనుభవంతో బాపట్ల జిల్లాలోనూ సేవలు అందిస్తాను అని పేర్కొన్నారు.తర్వాత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరాలు, రెవెన్యూ, ల్యాండ్స్, రికార్డ్స్, ఆర్‌డీ ఓ కార్యాలయాలు, సీపీఓ, ఎన్ఐసీ తదితర విభాగాలను పరిశీలించి అధికారులకు సూచనలు జారీ చేశారు.ఇంతకుముందు కలెక్టరేట్‌కు చేరుకున్న కలెక్టర్ ని జిల్లా రెవెన్యూ అధికారి, ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడు, ఏఓ మల్లిఖార్జునరావు మరియు వేదపండితులు పూర్ణకుంభ స్వాగతంతో ఆహ్వానించారు. అనంతరం జిల్లా అధికారులు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, చీరాల ఎమ్మెల్యే కొండయ్య కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు అందజేశారు.

## రైతులకు సరిపడ యూరియా అందించాలి



**కుక్కునూరు,ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 13 :** రైతులకు యూరియా సరిపడా అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు ప్రభుత్వాని డిమాండ్ చేశారు.శనివారం నాడు సుందరయ్య భవనం ప్రజా సంఘాలు కార్యాలయంలో జరిగిన సీపీఎం ముఖ్యకార్యకర్తలు సమావేశంలో నాగేంద్రరావు మాట్లాడుతూ,మండలంలోని రైతులకు యూరియా సరిగా అందక,తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,పంట ఎదుగుదలకు అవసరమైన యూరియా లేకపోవడంతో రైతులు నష్టపోయే పరిస్థితి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వెంటనే సమస్య పరిష్కరించి రైతులకు యూరియా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వా ని కోరారు.ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బుయ్యన శ్రీను,యర్నం సాయికిరణ్, పులదాసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాట్యవిద్వన్మణి" అవార్డును అందుకున్న ఎస్.వి మ్యూజిక్ అండ్ డాన్స్ కళాశాల ప్రిన్సిపల్




**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** తిరుపతికి చెందిన రాయలసీమ రంగస్థలి సంస్థ వారి 35వ వార్షిక నృత్యోత్సవ కళోత్సవాలలో భాగంగా శ్రీకృష్ణదేవరాయ కళాదర్బార్ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ నృత్యకారిణి టీటీడీ, ఎస్వీ మ్యూజిక్ అండ్ డాన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాఎం ఉమా ముద్దు బాలను "నాట్యవిద్వన్మణి" అనే బిరుదుతో సత్కరించారు.ఈ బిరుదును ప్రముఖ నృత్య గురువులు డాఎం స్వరాజ్యలక్ష్మి సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ డాఎం ఉమాముద్దు బాలచే నృత్య దర్శకత్వం వహించిన శ్రీనివాస కళ్యాణం, గోదా కళ్యాణం, అష్టలక్ష్మి వైభవం, వెంగమాంబ జీవిత గాథ కళాఖండాలో అద్భుతంగా ఉంటాయని కొనియాడారు. శ్రీవారి ఆశీస్సులతో మరిన్ని బిరుదులను పొందాలని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, టిడిపి నాయకులు మబ్బు దేవా నారాయణరెడ్డి, రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ కార్యదర్శి కే ఎన్ రాజా, కార్యవర్గ సభ్యులు , సుబ్రహ్మణ్యం రెడ్డి , రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నిస్వార్థ సమాజ సేవకుడు:జయన్న

**అనారోగ్య బాధితుడిని పరామర్శించి దాతల సహకారంతో ముప్పై వేల రూపాయలు ఆర్థిక సహాయం**

**గుంతకల్లు సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):**కుందుర్పి మండలం యర్రగుంట గ్రామానికి చెందిన హనుమంతరాయుడు గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఉన్నదంతా చికిత్స కోసం ఖర్చు చేసుకున్నారు.తన సొంత గ్రామానికి చెందిన యువకుడు మరియు బంధు వు ఆపదలో ఉన్న విషయం తెలుసుకున్న గుంతకల్లు యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న తన వంతు సహాయంగా ఇరువై వేల రూపాయలు మరియు మిత్రుడు మంజునాథ్ (కానిస్టేబుల్) ఐదువేల రూపాయలు మరియు ఇతర దాతల సహకారంతో కొంత అమౌంట్ ను పోగు చేసి ముప్పై వేల రూపాయలు బాధిత కుటుంబానికి శనివా రం అందిస్తూ, అదేవిధంగా ఇంకా కొన్ని రోజుల తర్వాత ఇంకా ఇరవై వేల రూపాయలు అమౌంట్ ఆర్థిక సహాయం చేస్తానని తెలుపుతూ తన ఉదార స్వభావం ను చాటుకు న్నారు.గత కొన్ని సంవత్సరా లు గా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందు కు వెళుతున్నట్లు ఒక ప్రకటన లో తెలిపారు.సమాజం లో సాటి వ్యక్తి ఇబ్బంది పడుతూ అనారోగ్యానికి గురి అయితే అలాంటి వ్యక్తులకు సహాయం చేసినప్పుడే మానవ జీవితా నికి సార్థకత ఉంటుందని తెలిపారు.సేవ చేయాలనే సంకల్పాన్ని ఒక వరంగా భావిస్తున్నానని చెప్పారు. భవిష్యత్తు లో మరెన్నో



సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉంటానని ఒక ప్రకటనలో జయన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో శివలింగప్ప (మాజీ సర్పంచ్), రుద్రముని, వన్నూరస్వామి ,ఓబయ్య, సురేష్(ఫీల్డ్ అసిస్టెంట్), జయచంద్ర (ఆర్ఎంపి), ఓబయ్య, సురేష్ (ఫోటోగ్రా ఫర్), సందీప్,తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి నందు నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సూపర్డెంట్ కు డివైఎఫ్ఐ వినతి

**గుంతకల్లు సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు లోని ప్రభుత్వ ఆసుపత్రి నందు సమస్యలను పరిష్కరించాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జయవర్ధన్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు అడ్మిట్ అయిన పేషెంట్లు దగ్గరకి వెళ్లి ట్రీట్మెంట్ చేయకుండా వారిని నర్సింగ్ స్టేషన్ దగ్గరకు పిలుచుకొని వారికి ఇంజక్షన్ మరియు మందులు ఇవ్వడం జరుగుతుంది.అలా కాకుండా అడ్మిట్ అయిన బెడ్ దగ్గరికి వెళ్లి ట్రీట్మెంట్ చేయాలని డివైఎఫ్ఐ గా విజ్ఞప్తి చేయడం జరిగింది.అదేవిధంగా ఓపి సమయంలో డ్యూటీ డాక్టర్లు దగ్గర ఒక్క బీపీ మీటర్ గాని ఉండడం లేదు,అదేవిధంగా ప్రతి ఒక్క డాక్టరు చేతస్కోప్ తో పేషెంట్లను పరీక్ష చేయ కుండా కేవలం వారిని మాట్లా. డించి మందులు ఇచ్చి పంపిం చడం జరుగుతుంది.అలా కాకుండా వారిని పరీక్షించి వారికి మందులు ఇవ్వాలని డివైఎఫ్ఐ గా విజ్ఞప్తి చేయడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రి నందు టుబెక్టామీ ఆపరేషన్ కూడా చేయకుండా ఏదో కొంత మేరకు మాత్రమే



చేస్తూ మిగతా వాటిని అనంతపురం రెఫర్ చేయడం జరుగుతుంది . అనంతపురం వద్దనుకుంటే వారిని ప్రైవేట్ క్లినిక్ నందు కూడా అదే డాక్టర్స్ చేయడం జరుగుతుంది.వీటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సురేంద్రబాబు, షాషా,నాగిరెడ్డి, సోహెల్,మహి తదితరులు పాల్గొన్నారు.

# పితాని సత్యనారాయణకు మా కుటుంబ పక్షముగా కృతజ్ఞతలు

: పెనుగొండ సొసైటీ అధ్యక్షులు నక్క వేదవ్యాస శాస్త్రి.

**పెనుగొండ సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ నక్క శ్యామలసోని వేదవ్యాస శాస్త్రికి అరుదైన గౌరవం దక్కింది.ఆమె పెనుగొండ గ్రామపంచాయతీ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టి నుంచి గ్రామ అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పనలో ఆమె కనపరచిన పనితీరును గుర్తించి ఈనెల సెప్టెంబరు 15వ తారీఖున ఢిల్లీలో భారత్ నాణ్యతా మండలి( క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న సర్పంచ్ సంవాద్ కాన్ క్లేవ్ ప్రోగ్రాంలో పాల్గొనేందుకు ఆమెకు ఆహ్వానం అందింది.జల శక్తి మంత్రిత్వ శాఖ సహకారంతో జరుగుతున్న ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా 75 మంది సర్పంచులను ఎంపిక చేయగా ఈ 75 మంది సర్పంచుల్లో పెనుగొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నక్క శ్యామల సోనీ వేద వ్యాస శాస్త్రి 11వ స్థానంలో ఆమెను ఎంపిక చేయడం గమనించాల్సిన విషయం.ఈ సదస్సులో పాల్గొనే సర్పంచులు గ్రామాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం విధులు వినియోగంపై గ్రామంలో త్రాగునీరు పారిశుధ్యం సమస్యల పరిష్కారం పై తమ అభిప్రాయాలను తెలియజేసి, అనుభవాలను పంచుకోనున్నారు. అలాగే పెనుగొండ గ్రామ అభివృద్ధికి స్థానిక శాసనసభ్యులు,పూజ్యులు పెద్దలు, గురుసమానులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ సహకారంతో పెనుగొండ గ్రామాన్ని అభివృద్ధి పథంలోనూ మౌలిక సదుపాయాల కల్పనలోనూ నిత్యం ప్రజలకు



అందుబాటులో ఉంటూ అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామంలో సర్పంచ్ గా మొదటి పౌరురాలుగా ఆమె అందిస్తున్నటువంటి సేవలు గురించి ఈ కార్యక్రమంలో పెనుగొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నక్క శ్యామలసోనీ వేదవ్యాస శాస్త్రి పలు విషయాలను పంచుకోనున్నారు. కాగా ఇంతటి అరుదైన గౌరవానికి పశ్చిమగోదావరి జిల్లా నుంచి ఎంపికైనందుకు సర్పంచ్ శ్యామల సోనీ కి స్థానిక శాసనసభ్యులు పీతాని సత్యనారాయణ, మండలంలోని పలువురు సర్పంచులు, ఆత్మీయులు, అభిమానులు,ఆమెకు శుభాకాంక్షలు



తెలియజేశారు. కాగా ఇదే విషయంపై స్పందించిన పెనుగొండ సొసైటీ అధ్యక్షులు నక్క వేదవేష శాస్త్రి మాట్లాడుతూ సర్పంచిగా నా శ్రీమతి శ్యామల సోని ఇంత అరుదైన గౌరవాన్ని దక్కించుకోవడానికి ముఖ్య కారకులు గొప్ప మనసున్నటువంటి మా గురు సమానులు స్థానిక శాసనసభ్యులు పితాని సత్యనారాయణ అందించిన సహకారంతోనే ఇది సాధ్యమైందని అందుకు మా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు నా కుటుంబ పక్షముగా, మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

# వ్యక్తిత్వ వికాసం యువత భవిష్యత్తుకు మూలాధారం

**బద్వేల్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్)** యువత భవిష్యత్తులో ముందుకు సాగాలంటే వ్యక్తిత్వ వికాసం చాలా అవసరమని చిన్మయ మిషన్ కడప శాఖ అధ్యక్షులు పూజ్యశ్రీ స్వామి తురియానంద సరస్వతి అన్నారు. నేడు శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ పీజీ (అటానమస్) కళాశాల లో యువత లో వ్యక్తిత్వ వికాసం అన్న అంశం పట్ల జరిగిన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. భగవద్గీత యువతకు మార్గదర్శకమని, నేటి పోటీ ప్రపంచంలో బడిదుడుకలను ఎదుర్కొని జీవనం సాగించాలంటే గీతా పారాయణం ఒక దిక్సూచి అని ఆయన యువతకు సూచించారు. దేశ అభివృద్ధి కోసం యువత సాంకేతిక తో పాటు మెరుగైన జీవన శైలి ని అలవరచుకోవాలని ఆయన తెలిపారు. యువతను మంచి భవిష్యత్తు వైపు నడిపించడం కోసం రామకృష్ణ సేవా సమితి ఎప్పుడు తమ వంతు కృషి చేస్తూనే ఉంటుందని రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు అంకయ్య తెలిపారు. యువత ఇటువంటి అవకాశాలను వినియోగించుకొని వ్యక్తిత్వ వికాసం పట్ల అవగాహన



పెంచుకొని ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాచపూడి నాగభూషణం విద్యాసంస్థల పరిపాలన అధికారి రాచపూడి వెంకట సాయి కృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ బాల ఓబులేసు, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత రణభేరి కరపత్రాలు విడుదల



**గుంతకల్లు సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):** బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈనెల 24వ తేదీన విజయవాడ,గాంధీనగర్, ధర్నా చౌక్ నందు ఉదయం 10 గంటల నుండి,రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్ అధ్యక్షతన "దళిత రణభేరి" పేరుతో జరుగు మహా ధర్నా కార్యక్రమానికి సంబంధించి చలో విజయవాడ కరపత్రాలను గుంతకల్లు పట్టణంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో శనివారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడమైనది.ఈ మహా ధర్నాకు వేలాదిగా తరలి రావలసిందిగా కార్యకర్తలకు, పార్టీ శ్రేయోభిలాషులకు, సానుభూతిపరులకు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం జిల్లా ఇన్చార్జ్ మరియు గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ బైనేని శ్రీనివాసరాజు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు ఎం.జామిని, సిరి శెట్టి పరశురాముడు, పట్టణ ఇంచార్జ్ ఎల్. సి. హెచ్.సుధాకర్,పట్టణ అధ్యక్షుడు బోయ రాధాకృష్ణ, నియోజకవర్గం ఇంచార్జ్ కురువ మల్లికార్జున నియోజకవర్గ మహిళా కన్వీనర్ బి.నాగవేణి, నియోజకవర్గ బాంసెఫ్ కన్వీనర్ ఎం. జె. విల్సన్ బాబు పట్టణ మహిళా కన్వీనర్ జి.శశికళ మండల ప్రధాన కార్యదర్శి చిన్న పౌల్ రాజు, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో వీల్ చైర్ అందచేత

**దాతల సహకారంతో లయన్స్ సేవలు విస్తృతం చేస్తాం అధ్యక్షులు లయన్ పసుపులేటి శ్యామ్**

**లయన్స్ సేవలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి రీజనల్ చైర్మన్ లయన్ షేక్. మహమ్మద్**



**రాయచోటి సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాయచోటి పట్నంలోని ఎస్ఎన్ కాలనీ బాలాజీ నగర్ లో ఉండే చిన్నప్పటి నుంచి మానసిక వ్యాధితో బాధపడుతున్న రెడ్డి కుమార్ అనే బాబుకి జేబీఉల్లా గారి ఆర్థిక సాయంతో వీల్ చైర్ అందించడం జరిగిందని అధ్యక్షులు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు.అనంతరం దాత షేక్ ముస్తఫా కొడుకు షేక్ జబీఉల్ల మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి మానసిక వ్యాధితో బాధపడుతున్న రెడ్డి కుమార్ కి వీల్ చైర్ అవసరం ఉందని అధ్యక్షులు పసుపులేటి శ్యామ్ గారి ద్వారా తెలిసిన వెంటనే మా వంతుగా మేము అతనికి వీల్ చైర్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ షేక్ మహమ్మద్, మాజీ అధ్యక్షులు పి. శివరెడ్డి, లయన్ షంషీర్ వలి పాల్గొన్నారు.

## ఏపీలో ఎస్పీల బదిలీలు

**సెప్టెంబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** 14 జిల్లాలకు కొత్త ఎస్పీల నియామకం12 జిల్లాల్లో ప్రస్తుతం ఉన్న ఎస్పీల కొనసాగింపు నెల్లూరు- అజితా వేజెండ్ల బాపట్ల ఎస్పీగా ఉమామహేశ్వర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీగా రాహుల్ మీనా విజయనగరం ఎస్పీగా ఎఆర్ దామోదర్ కృష్ణా ఎస్పీగా విద్యాసాగర్ నాయుడు గుంటూరు ఎస్పీగా వకుల్ జిందాల్ పల్నాడు ఎస్పీగా డి. కృష్ణారావు ప్రకాశం ఎస్పీగా హర్షవర్ధన్ రాజు చిత్తూరు ఎస్పీగా తుషార్ డూడి శ్రీసత్యసాయి ఎస్పీగా సతీష్ కుమార్ తిరుపతి ఎస్పీగా సుబ్బారాయుడు అన్నమయ్య జిల్లా ఎస్పీగా ధీరజ్ కడప జిల్లా ఎస్పీగా నచికేత్ నంద్యాల జిల్లా ఎస్పీగా సునీల్ షెరాన్.




## కరెంట్ ఆఫీస్ సెంటర్ లో విద్యార్థిని రాత్రి దారుణ హత్యా..

**సెప్టెంబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ).** - బి ఫార్మసీ ఫైనల్ ఇయర్ పూర్తయిన మైధిలి ప్రియను కత్తితో పొడిచి చంపేసిన నిఖిల్.. - మాట్లాడాలని రూముకి పిలిచి.. కత్తితో పొడిచి చంపిన స్నేహితుడు.. ఆపై పోలీస్ స్టేషన్లో లొంగుబాటు.. - మృతదేహాన్ని నెల్లూరు మార్చురీకి తరలించిన పోలీసులు.. - నిందితున్ని కఠినంగా శిక్షించాలని మృతురాలి బంధువులు డిమాండ్.. ఆగని కత్తి పోట్లు గాల్లో కలిసి పోతున్న ప్రాణాలు..మానవ మృగాలు గా మారుతున్న యువత కత్తి కల్చర్ పోయేది ఎప్పుడు?ప్రజల ప్రాణాలకు ముప్పు తప్పేది ఎప్పుడు. రాజకీయ నీడలో రౌడీ షీటర్లు అండతో కత్తులు పట్టిన వందల మంది మానవ మృగాలు,వీరితో ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రజల ప్రాణాలకు పెనుముప్పు. రెండు రోజుల క్రితం గూడూరులో ఓ యువకుడిని అత్యంత దారుణంగా కత్తులతో నరికి చంపిన ఘటన మరొక ముందే నెల్లూరు నగరంలో ఓ యువతిని నమ్మించి అత్యంత కిరాతకంగా పొడిచి చంపిన ఘటన నెల్లూరు జిల్లా ప్రజల్లో తీవ్ర భయాందోళన రేకెత్తిస్తుంది. పోలీసు లాఠీలకు కౌన్సిలింగ్ కు మానవ మృగాలు భయపడే పరిస్థితి పోయింది ఇక తూటాలకు పని చెప్పందే పరిస్థితి అదుపులోకి వచ్చేలా లేదు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ప్రజాస్వామ్యం శాంతి భద్రతలు పూర్తిస్థాయిలో గతి తప్పిన వేళ ఎంత ప్రయత్నించినా పోలీసులు లా అండ్ ఆర్డర్ ను అదుపులోకి తీసుకురావాలని ఎంత ప్రయత్నిస్తున్న కొన్ని సంవత్సరాలుగా వెళ్ళూనుకు పోయిన నేర సామ్రాజ్యం పై విజయం సాధించలేకపోతున్నారు.



# గ్రామాల అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి





- ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే కూటమి లక్ష్యం
- ప్రజల అవసరాల దృష్ట్యా శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు
- ప్రతీ గ్రామంలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ
- పలు గ్రామాల్లో సుమారు 7.70 కోట్లు ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ నిధులతో నిర్మించిన బీటీ రోడ్లు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే , రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్

**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** గ్రామాలతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ,ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు.శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలంలోని లోలుగు గ్రామం నుండి విఆర్ గూడెం వరకు రూ.3.90 కోట్లు , రెడ్డిపేట ,తానేం , దల్లిపేట గ్రామ పరిమితిలలో మూడు మర్రి చెట్లు వరకు సుమారు రూ.3.80 కోట్లు ఎన్ .ఆర్.జి.ఈ.ఎస్ నిధులతో నిర్మించిన బీటీ రోడ్లు ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సరైన రహదారులు లేక ఇబ్బందులు పడుతున్నా ఆయా గ్రామాలకు కూటమి ప్రభుత్వం అధికారులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మోక్షం లభించిందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు బీటీ రోడ్లు, కాలువలు, తాగునీరు, వీధి లైట్లు వంటి మౌలిక వసతుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు .నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు.ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులు కూడా కూటమి ప్రభుత్వ ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అభివృద్ధి పనులను మరింత పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే రవికుమార్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పి. ఎ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ , సూపరింటెండింగ్ ఇంజనీర్ పి సత్యన్నారాయణ ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ తిరుపతి రావు ,డి.ఈ.ఈ ఆర్ గజపతి రావు , ఏ.ఈ.ఈ పి.టి రాజు, జిల్లా టి. ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు , మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి ,చోళ శ్రీనివాస రావు , ఏ.ఎం.సి మాజీ చెర్మం అన్నెపు రాము , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,పి. ఏ.సి.ఎస్ చైర్మెన్ వందాన మురళీ , డైరెక్టర్ కింజరాపు రమణ ,గోరింట సర్పంచ్ చింతాడ వాసుదేవ రావు ,తుంగ పేట సర్పంచ్ పప్పల వేణుగోపాలం ,లోలుగు కామరాజు , సువ్వారి మధు , ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వర రావు,రఘురామ్ , కూటమి నాయకులు , కార్యకర్తలు ,స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్ అండ్ బి అధికారులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా స్వామ్య వ్యవస్థ లో ఫోర్త్ పిల్లర్ ఆఫ్ ది డెమోక్రసీ మీడియా

- ప్రతిక ,జర్నలిస్టుల విషయంలో కూటమి ప్రవర్తిస్తున్న తీరు దారుణం
- ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపే భాధ్యత పత్రికలకు ఉంది
- ప్రభుత్వ అరాచకాలపై జర్నలిస్టులు ప్రచురించే కథనాలపై క్రిమినల్ కేసులు పెట్టడం తగదు
- జర్నలిస్టుల హక్కులకు భారత రాజ్యాంగం లో ఆర్టికల్ 19(1) ప్రకారం రక్షణ వుంది
- వైఎస్సార్ సీపీ రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షుడు , వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దుంపల రామారావు

**శ్రీకాకుళం ,ప్రజాజ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వం పత్రిక విషయంలో అందులో ముఖ్యంగా సాక్షి ' ఎడిటర్, జర్నలిస్టుల పట్ల వ్యవహరిస్తున్న తీరు, నోరు నొక్కడానికి పోలీస్ యంత్రాంగం వ్యవస్థ తీరు చూస్తుంటే ఇది ప్రజాస్వామ్యం కి గొడ్డలి పట్టు అన్నట్లు ఉందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షుడు , వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దుంపల రామారావు మండిపడ్డారు.ప్రజాస్వామ్య వ్యవస్థ లో ప్రభుత్వం లోని లోపాల్ని ఎత్తు చూపే భాధ్యత పత్రికలకు ఉందన్నారు. ప్రభుత్వ లోపాలును ఎండ గడుతూ రాసిన పత్రికలపై నోరు నొక్కుతామని ప్రభుత్వం అనుకుంటే అది ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా వ్యవస్థకు భంగం కలిగించినట్లేనని పేర్కొన్నారు. ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై జర్నలిస్టులు కథనాలు రాస్తే క్రిమినల్ కేసులు పెట్టడం సరికాదని ,అలా చేస్తే భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19 (1) ప్రకారం జర్నలిస్ట్ హక్కులకు రక్షణ ఉందని తాజాగా సుప్రీంకోర్టు గుర్తుచేసిందన్నారు. సాక్షిలో వచ్చిన కథనాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం కార్యాలయం లోకి చొరబడి జర్నలిస్టు విచారణ చేస్తుంటే సుప్రీం ధర్మాసనం చేసిన వాక్యము గుర్తొస్తున్నాయన్నారు. సాక్షి మీడియా చేసుకొని పోలీసులంతా దాడులు చేయడం వేధింపులు గురి చేయడం చాలాచోట్ల కనిపిస్తున్నాయని తెలిపారు.ఇది ప్రజాస్వామ్యం కి గౌరవం కాదని , మీడియాని తొక్కి వేసే ప్రయత్నంలో గతంలో చాలాసార్లు విఫలం అయ్యే సందర్భాలు ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాక్షిపై దాడులు, బెదిరింపులు చేయడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లడం వల్ల ప్రమాదాలకు దారితీస్తుందన్నారు .రాజకీయ పార్టీలు తమ తమ కోణాల్లో రాజకీయం చేసుకోవాలీ తప్ప పత్రికా సంస్థను, పత్రికా విలేకరులను పోలీస్ యంత్రాంగం ద్వారా వేధించడం గతంలో ఏ ప్రభుత్వం చేయలేదని పేర్కొన్నారు.సాక్షిపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ,ప్రభుత్వం తన తీరు మార్చుకోకపోతే ప్రజలే బుద్ది చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు.



# అయ్యు సిఎం గారు నాడు సింగపూర్ అన్నారు - నేడు మున్సిపాలిటీ అంటున్నారు - ఇది రైతులని మోసం చేయడం కాదా?

వైఎస్ఆర్ సీపీ స్టేట్ సోషల్ మీడియా విభాగం జాయింట్ సెక్రటరీ మజ్జిగ పాల్ రెడ్డి

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి** రాజధాని అమరావతిలో నవనగరాలు కట్టాలంటే 50వేల ఎకరాలు కావాలని నిర్ణయించి మొత్తం ల్యాండ్ పూలింగ్ ద్వారా 34,390 ఎకరాలను సుమారు 28,740 మంది రైతుల నుండి సేకరించిన విషయం తెలిసిందే. ఇదికాక చుట్టూ ఉన్న ప్రభుత్వ భూమితో కలిపి మొత్తం 53 వేల ఎకరాల భూమిని సమీకరించారు. ఈ భూ సమీకరణకు చంద్రబాబు గారు 2015 నుండి 2019 వరకు రైతులకి చెప్పిన మాటలు చూస్తే షాంగై తరహాలో అమరావతి నిర్మాణం అన్నారు, టొక్యో స్థాయిలో అమరావతి నిర్మాణం అన్నారు, ఇస్తాంబుల్ తరహాలో అమరావతి నిర్మాణం అన్నారు, సింగపూర్ లా తుళ్ళూరు అన్నారు, అమరావతి కి శ్రీలంక మాస్టర్ ప్లాన్ అన్నారు, అమరావతిలో కొరియన్ సిటి అని చెప్పారు. ఇవన్నీ కూడా చంద్రబాబు గారు సేకరించిన 53వేల ఎకరాల భూమిని చూపించే అన్నారు. ఇక ఇప్పుడు చూస్తే మరో 44 వేల ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. ఇంత భూమి అవసరమా అంటే 34 ఎకరాలు సేకరించి అన్ని దేశాల పెర్లు చెప్పిన ఆయన ఇప్పుడు 33 వేల ఎకరాలకు మాత్రమే అభివృద్ధిని పరిమితం చేస్తే అమరావతి మున్సిపాలిటీ మాత్రమే అవుతుందని చెప్పారు. అంటే అన్ని దేశాల పేర్లు చెప్పినప్పుడు ఇది మున్సిపాలిటీ కి మాత్రమే సరిపోయే భూమి అని చంద్రబాబు గారికి తెలియద? లేక మళ్ళీ భూమి సేకరించే ప్లాన్ ఉందని తెలిసే ఆ విషయం చెప్పకుండా దాచారా?అసలు ఆయన కలలు కన్న నవ నగరాలు నిర్మాణం అవ్వాలంటే ఎన్ని ఎకరాలు అవసరమౌతాయొ చంద్రబాబు గారి దగ్గరైనా ఒక ప్రణాళీక ఉందా? రాజధాని నిర్మాణంలో భూసేకరణకు అంతం ఉండదా. ఇది నిరంతరం విస్తరించుకుంటూ పోతారా? రాజధాని విషయంలో చంద్రబాబు గారు ముందు భూములు ఇవ్వండి ప్రపంచ స్థాయి రాజధాని అని చెప్పి ఇప్పుడు




సేకరించిన 34,390 ఎకరాలు ఉంటే మున్సిపాలిటీకి మాత్రమే సరిపోతుందని చెప్పడం కచ్చితంగ ఆ రైతులని మోసం చేయడమే అవుతుంది. 34,390 ఎకరాలకి మున్సిపాలిటీకి మాత్రమే అవుతుంది అంటే నిజంగా రైతులు నాడు భూమిని త్యాగం చేసే వాళ్ళ?

## చాలాకాలంగా ఉన్న మురికి నీటి కాలువ సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్ పవన్ గౌడ్



**గుంతకల్లు సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మున్సిపాలిటీ 20వ వార్డు నందు చాలా కాలంగా ప్రధాన సమస్యగా ఉన్న మురుగునీటి కాలువ సమస్యను శనివారం వార్డు కౌన్సిలర్,యువనేత పవన్ గౌడ్ పరిష్కరించడం జరిగింది.వివరాల్లోకి వెళితే గత కొన్ని సంవత్సరాలుగా చిన్నగా ఉన్న మురుగునీటి కాలువ వర్షాలకు మురుగు నీరు ప్రధాన రహదారులు పైకి రావడం,ప్రజల విష జ్వరాలకు గురి కావడం జరుగుతుంది. పవన్ గౌడ్ ఈ సమస్యను మున్సిపల్ అధికారులు దృష్టికి తీసుకెళ్లి,సమస్యను పరిష్కరిం చడం జరిగింది.కాలువ వెడల్పు కోసం శనివారం మున్సిపల్ ఇంజనీర్ తో పవన్ గౌడ్ వార్డు నందు పర్యటించ డం జరిగింది.కాలువ నిర్మాణ పనులు సోమవారం నుంచి ప్రారంభిస్తామని అధికారులు పేర్కొన్నారు.సమస్యను పరిష్కరించినందుకుగాను కౌన్సిలర్ పవన్ గౌడ్ కి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజే శారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటితో జలమయమైన తాడిపూడి గ్రామ రోడ్లు

. నీటిలో తేలియాడుతున్న పాఠశాల



**తాళ్లపూడి, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి న్యూస్** శనివారం కురిసిన వర్షానికి తా ళ్లపూడి మండలం తాడిపూడి గ్రామం లో డ్రైనేజీ వ్యవస్థ సరి గా లేని కారణంగా వర్షపు నీరు మరియు డ్రైనేజీ నీరు కలిసి పోయి తాడిపూడి గ్రామ రహ దారులు జలమయమయ్యా యి.ముఖ్యంగా తాడిపూడి నుండి రాగోలపల్లి వెళ్లే ప్రధాన రహదారి నదిని తలపిస్తూ కనిపించింది. ఎస్సీ కాలనీ లో ఉన్న ప్రాథమిక పాఠశాల పూర్తి గా నీటితో తేలియాడింది . పాఠశాల తరగతి గదులలోకి వర్షపు నీరు చేరింది ఈ సంద ర్భంగా గ్రామస్తులు మాట్లాడు తూ ఇటువంటి కలుషితమైన నీటిలో తిరిగితే రోగాలన బారి న పడే ప్రమాదం ఉందని స్థాని కులు ఆవేదన చెందుతున్నారు డ్రైనేజీ వ్యవ స్థను మెరుగుప రచాలని పంచాయతీ అధికా రులను కోరుతున్నారు

## లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్. ఎం. డి. షఫీ నాయక్ కు ఘన సన్మానించిన

మండల జనసేన ఇంచార్జ్ పవన్ కుమార్ ఫస్ట్ న్యూస్ పెద్దపల్లి శేఖర్



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ కార్యాలయం నందు నూతనంగా నియమించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఎస్. ఎం. డి. షఫీ నాయక్ లక్కిరెడ్డిపల్లి జనసేన మండల ఇంచార్జ్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఫాస్ట్ న్యూస్ పెద్దపల్లి శేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అత్యంత వెనుకబడిన రాయచోటి నియోజకవర్గం లో గల లక్కిరెడ్డి పల్లె ప్రాంతాన్ని అన్ని విధాలుగా రైతులకు ఉపయోగపడే విధంగా తీసుకొని పోయి అభివృద్ధి పరిచి రైతులకు అందుబాటులోకి మార్కెట్ యార్డ్ ను తీర్చిదిద్దాలని రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని రైతుల టిడిపి నాయకులు కావలి ఆంజనేయులు నూతన చైర్మన్ ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి హాస్పిటల్ కమిటీ చైర్మన్ వెంకట్రామరాజు, మండల కన్వీనర్ పకీరయ్య , చంద్రశేఖర్, సంజీవ రాజు, కూటమి కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపూడి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి దేవకుమార్




**తాళ్లపూడి, సెప్టెంబర్13, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి పోలీస్ స్టేషన్ ను శనివారం తనిఖీ చేసిన కొవ్వూరు డి.ఎస్పి. దేవకుమార్ మరియు సి.ఐ. విజయబాబు అనం తరం డి.ఎస్.పి యువ ప్రెస్ టీం తో మాట్లాడుతూ సాధా రణ తనిఖీలలో భాగంగా తాళ్లపూడి పోలీస్ స్టేషన్ కు రావడం జరిగిందని అన్నారు. పోలీ స్ స్టేషన్లో ఉన్న కేసులను పరిశీ లించామని పెండింగ్ కేసులు ఏమైనా ఉంటే త్వరితగతిన పూర్తిచేయాలని ఎస్సై. టి. రామకృష్ణ కు ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గ పరిధి లో ఉన్న స్టేషన్ సిబ్బంది ఎప్పటికప్పు డు అప్రమత్తంగా ఉంటూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకుండా అలాగే బెల్ట్ షాపులను అరికట్టాలని ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా తగుజాగ్రత్తలు తీసుకుంటున్నారని అన్నారు. అంతే కాకుం డా తాళ్లపూడి పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి ఆలో చన చేస్తున్నామని అన్నారు

## శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా హిందీ భాషా దినోత్సవం



**గుంతకల్లు సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):** జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని ఉరవకొండ రోడ్డులో గల శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో హిందీ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మంజునాథ్, కరస్పాండెంట్స్ ఓంకారప్ప, గురు మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో 1949లో సెప్టెంబర్ 14న రాజ్యాంగంలోని 351వ అధికరణం 8వ షెడ్యూ ల్ లో హిందీ భాషను జాతీయ భాషగా గుర్తించినట్లు చెప్పారు.అప్పటినుండి హిందీ దివస్ వేడుకలు నిర్వహించు కున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులతో జరిగిన హిందీ కళారూపాలు అందని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, సీఈఓ శ్రీనివాస్, ప్రైమరీ ఇన్చార్జి సరోజమ్మ మరియు అధ్యాపక బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న మహిళలకు అస్త్రం 'శక్తి' యాప్





**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** జిల్లా ఎస్పీ శ్రీ వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలో మహిళలు, బాలికల భద్రత కోసం 'శక్తి యాప్' పై అవగాహన కార్యక్రమాలు శక్తి టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి.రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ, భద్రత కోసం అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ప్రాధాన్యతపై శనివారం జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పించారు.ప్రతి మహిళ, బాలిక, విద్యార్థిని తప్పనిసరిగా ప్లే స్టోర్ ద్వారా శక్తి యాప్ డౌన్లోడ్ చేసి, వ్యక్తిగత వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ఒక అస్త్రంలా పనిచేస్తుందని, ఆపద సమయంలో తక్షణ సహాయానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని శక్తి టీమ్ వివరించింది.ఎస్.ఓ.ఎస్ బటన్ లేదా డయల్ 112 ద్వారా ఫిర్యాదు చేసిన వెంటనే, 10 నిమిషాల్లో సంబంధిత పోలీస్ అధికారులు మహిళల చెంత చేరుకుని రక్షణ చర్యలు చేపడతారని హామీ ఇచ్చారు.యాప్ వినియోగం, సేవలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై విస్తృత స్థాయిలో మహిళలకు అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శక్తి టీమ్ పిలుపునిచ్చింది. అన్నమయ్య పోలీస్

# సేంద్రీయ వ్యవసాయం తో అధిక దిగుబడులు





- ప్రతీ ఒక్క రైతు సహజ వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి
- మాజీ సర్పంచ్ ,విజయనగరం పార్లమెంట్ బీసీ కమిటీ అధికార ప్రతినిధి కంచరాన సూరన్న నాయుడు

**జి సిగడాం, ప్రజా జ్యోతి న్యూస్:** భూసారానికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా చేసే సేంద్రీయ వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని ధవళ పేట మాజీ సర్పంచ్ ,విజయనగరం పార్లమెంట్ బీసీ కమిటీ అధికార ప్రతినిధి కంచరాన సూరన్న నాయుడు అన్నారు. జి సిగడాం మండలం దవళ గ్రామంలో శనివారం నాడు వరి సాగులో కొంత మేర సేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేశారు. భూమిని సారవంతం చేయుటకు గాను రసాయన ఎరువులు , పురుగుల మందులు వాడకం తగ్గిస్తూ సేంద్రీయ పద్ధతుల్లో తయారు చేసిన జిల్లేడు , జీవామృతం ద్రావణాలను డ్రోన్ తో సుమారు 6 ఎకరాల్లో పిచికారి చేశారు. ఈ సందర్భంగా కంచరాన సూరన్న నాయుడు మాట్లాడుతూ పంట సాగులో రసాయన ఎరువులు వాడకపోవడం వల్ల ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నారు. ప్రతీ ఒక్క రైతు సహజ వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలన్నారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా స్థిరమైన వ్యవసాయానికి దోహదం చేస్తుందన్నారు.

# మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయం.

ఎమ్మెల్ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీ ఎస్ ఆర్ టి సి వైస్ చైర్మన్ మునిరత్నం మాట్లాడుతూ. నేపాల్ లో రాజకీయ సంక్షోభం హింసాత్మకం కావడంతో అక్కడ చిక్కుకున్న తెలుగు వాళ్ళను సురక్షితంగా తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయమని అన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో నేపాల్ నుంచి తెలుగు వాళ్లను రాష్ట్రానికి సురక్షితంగా తీసుకువచ్చారన్నారు. ఎప్పుడు సంక్షోభం తలెత్తిన చంద్రబాబు అందరికంటే ముందుంటారని పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గం అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. హంద్రీనీవా విషయంలో నీళ్ళు రావడం లేదంటూ తప్పుడు ప్రచారాలు చేస్తే అదే నీళ్లలో ముంచి వస్తుందో లేదో చెప్పిస్తామంటూ మండిపడ్డారు.రాజకీయాలు పక్కన పెట్టి కుప్పం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలంటు వైసిపికి హితవు పలికారు. సమావేశంలో ఊడ చైర్మన్ డాక్టర్




సురేష్ బాబు, టీటీడీ బోర్డు సభ్యులు శాంతారామ్, రెస్కో చైర్మన్ ప్రతాప్ తెలుగుదేశం పార్టీ మ

## పత్రికా రంగంపై దాడి ప్రజాస్వామ్యానికి పెనుముప్పు

- సాక్షి దినపత్రికపై కక్ష సాధింపు చర్యలు సమర్థనీయం కాదు
- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్:**
ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ గా పేర్కొనబడే, మీడియా సంస్థల గొంతు నొక్కాలని చూడటం, ప్రజాస్వామ్యం పట్ల నేరుగా దాడి వంటిదని మాజీ స్పీకర్ , శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త ,వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం అన్నారు.పత్రికా స్వేచ్ఛను పాలక వర్గాలు పరిరక్షించినప్పుడే, నిజాలను నిర్భయంగా పాత్రికేయులు వెలికి తీయగలన్నారు. పత్రికారంగం,నాలుగో మూలస్తంభమని,దానిని అణగదొక్కే ఏ ప్రయత్నమూ సమర్థనీయం కాదని పేర్కొన్నారు. శనివారం ఆముదాలవలసలోని తన స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పత్రిక రంగంపై వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్త రాసిందని మీడియా సంస్థలపై కేసులు పెట్టడం అన్యాయం అన్నారు.సాక్షి దినపత్రికలో పోలీస్ అధికారుల పదోన్నతులు, బదిలీలపై కథనం ప్రచురించిందని ఎడిటర్ ఆర్.ధనుంజయరెడ్డి, మరో ఇద్దరు పాత్రికేయులను గంటల తరబడి విచారణ పేరుతో వేధించడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం అన్నారు.ఇది కూటమి ప్రభుత్వ పాలకుల కక్ష సాధింపుకు నిదర్శనం అని ఆక్షేపించారు.ప్రభుత్వంలోని అవినీతి, లోపాలను వెలికితీసే ప్రయత్నమే పాత్రికేయ ధర్మమన్నారు.అలాంటి ప్రయత్నాలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.వార్తల్లో ఏమైనా అభ్యంతరకర అంశాలు ఉంటే,సంబంధిత అధికారులకు రిజాదర్ ఇచ్చే అవకాశం ఉందన్నారు.కానీ అధికార దుర్వినియోగంతో కేసులు పెట్టి పాత్రికేయులను బెదిరించడం ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేయటం వంటిదని అన్నారు.ప్రతిపక్షాల గొంతును వినిపిస్తున్న మీడియాపై కక్షసాధింపు ధోరణి అవలంబించడం సరైంది కాదని,ప్రజల ప్రయోజనాలను దెబ్బతీసే విధానాలు ఎప్పటికీ నిలవవని ఆయన స్పష్టం చేశారు. ఎరువుల కొరతతో రైతుల గగ్గోలు:మాజీ స్పీకర్ తమ్మినేని జిల్లాలో అగ్రికల్చరల్ అసిస్టెంట్లు కలెక్టర్ కార్యాలయం ఎదుట రాత్రివేళల్లోనే ఆందోళన చేపట్టిన సంఘటనపై మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం తన నివాసంలో




మీడియాతో మాట్లాడుతూ,రైతులకు కనీస అవసరమైన ఎరువులు సకాలంలో అందించలేని ప్రస్తుత కూటమి ప్రభుత్వం డొల్లతనమే బయటపడుతోందని ఆయన విమర్శించారు. సమస్యను ఉద్యోగుల భుజాలపై మోపడం అన్యాయమని తమ్మినేని పేర్కొన్నారు.రైతు సేవా కేంద్రాల్లో రాజకీయ జోక్యం పెరగడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.మహిళలు,గర్భిణులు, బాలింతల వరకు రాత్రివేళల్లో సమావేశాలకు హాజరుకావాల్సిన పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అగ్రికల్చరల్ అసిస్టెంట్ల ఆవేదనే చెబుతోందని వ్యాఖ్యానించారు.గత ప్రభుత్వ హయాంలో ఎరువుల సరఫరాలో ఎప్పుడూ ఇలాంటి సమస్యలు రాలేదని గుర్తుచేస్తూ,కరోనా వంటి కష్టకాలంలో కూడా రైతులు ఎరువుల కోసం ఆందోళన చేయలేదని ఆయన పేర్కొన్నారు.రైతుల కన్నీరు పెట్టిన ప్రభుత్వాలు నిలదొక్కుకోలేవని హెచ్చరించిన తమ్మినేని, వెంటనే ఎరువుల కొరత నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు బూత్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి అల్లంశెట్టి ఉమామహేశ్వరావు బూర్జ జడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు మాజీ డీసీసీబీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు పాల్గున్నారు

## సుజనమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్



**తాళ్లపూడి, సెప్టెంబర్ 13,ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గం తాళ్ల పూడి మండలం పెద్దేవం గ్రామ వాస్తవ్యులు సిర్రా గంగారావు, గోపి ల మాతృమూర్తి సిర్రా. సుజనమ్మ ఇటీవల మరణించ డం జరిగింది. మరణవార్త తెలుసుకుని శనివారం పెద్దేవం గ్రామంలో వారి నివాసానికి వెళ్లిఆమెచిత్రపటానికినివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె .ఎస్. జవహర్ ఆయనతో పాటు ఆత్కూరి రాంబాబు , బోడపా టి.కాశీవిశ్వనాథం,నక్కా.చిట్టిబాబు , పట్టపు శ్రీను , తిగిరిపల్లి రాజేంద్ర , గెడ్డం విజయ్ భాస్కర్ , మెరుపో వెంకట్రావు , మల్లిపూడి రాంబాబు , కొడమంచిలి. ఇమ్ము, శివప్రసాద్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు

## కరిబండి కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే




**తాళ్లపూడి, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి న్యూస్** విద్యార్థులకు ఇంటర్, డిగ్రీ భవిష్యత్తుకు ఒక మంచి పునాది అని ఈ వయసులో తీసుకునే నిర్ణయాలే ఉన్నత స్థితికి తీసుకువెళతాయని కరిబండి కాలేజ్ ప్రిన్సిపాల్ మురళి అన్నారు.ముఖ్యంగా నేటి యువత సెల్ ఫోన్ లకు బానిస లైపోతున్నారని, వాటిని విడిచిపెట్టి చదువుపై దృష్టి సారించాలని అన్నారు. డిగ్రీ, ఎస్ జి ఆర్ అండ్ ఎస్ ఎస్ కే జూనియర్ కళాశాల విద్యార్థు లు శనివారం ఫ్రెషర్స్ డే వేడుక లు తాళ్లపూడి కరిబండి కాలేజీ లో ఘనంగా నిర్వహించారు. ఇంటర్ మరియు డిగ్రీ మెదటి సంవత్సరం విద్యార్థులకు సీని యర్ విద్యార్థులు కొలహాలంగా స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగాపలునృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ పి. ముర ళి, వైస్ ప్రిన్సిపాల్ డి మాధవ రావు, అధ్యాపకులు పాపారా వు, ఎం. సత్యనారాయణ, రవీంద్రబాబు, అరుణ సాయి, పద్మ కుమారి, గీత, శ్రావంతి, రాధ లక్ష్మి, విద్యార్థిని, విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు

## ఆక్రమణలు తొలగించి వర్షపు నీరు బయటకు వెళ్లేలా చర్యలు చేపట్టాలి



. పంచాయతీ సిబ్బంది పై అసహనం వ్యక్తం చేసిన పలువురు

**తాళ్లపూడి, సెప్టెంబరు 13, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామపంచాయతీ పరిధిలోని రావూరుపాడులో శనివారం కురిసినవర్షానికిప్రధానరహదారి మరియు ఎస్సీ కాలనీ లోని రోడ్లు నీటమునిగాయి వర్షపు నీరు బయటకు వెళ్లక పోవడా నికి ప్రధానమైన కారణం డ్రైనే జీ కి ఆస్కారం లేకుండా ఎవరి కి వారు ఇంటి బయట పంచా యతీ స్థలాలను ఆక్ర మించుకు ని మెరకలు చేసుకుని మొక్క లు పెంచుకుంటున్నారని. ఆ ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తే సమ స్యకు మార్గం దొరుకు తుందని పలు వురు కోరుతున్నారు గత శనివారం కూడా కురిసిన వర్షా నికి ప్రధాన రహదారి వర్షపు నీటితో జలమయ మైన కథనం పలు దినపత్రికలో ప్రచరితమై న సంగతి తెలిసిన దే అయినా గాని పంచాయతీ సిబ్బంది స్పందన కరువైందని గ్రామస్తు లు అసహనం వ్యక్తం చేస్తు న్నారు

## ఎటువంటి సమాచారం తెలపకుండా విద్యుత్ సరఫరా తీస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

**గుంతకల్లు సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఆలూరులో రోడ్లు ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ లో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా ఆపేయడమై నది.మెయింటెనెన్స్ అని విద్యుత్ సరఫరా ఆపడే మైనది. విద్యుత్ సరఫరా పాపి చేస్తున్నట్లు ప్రజలకు పత్రిక ద్వారా,వాట్సప్ ద్వారా గాని సమాచార తెలియలేదని, శనివారం రోజు చాలా విద్యార్థులు,నిరుద్యోగులు ఆన్లైన్ లో ఉద్యోగ ఇంటర్వ్యూ ఉన్న కారణంగా కొంతమంది పేద ప్రజలు ఇంట్లో ఇన్వెర్టర్ కూడా లేని పరిస్థితి ప్రతి ఒక్కరూ ఇబ్బంది పడ్డారు. కలెక్టర్ వారు మరియు ఉన్నత విద్యుత్ శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు విచారం చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.ఈ విషయం విద్యుత్ సబ్స్టేషన్ ఢీ 2 ఏఈ ని ప్రజా జ్యోతి విలేఖరి ఫోన్లో సంప్రదించగా ప్రతి నెల రెండవ శనివారం (సెకండ్ సాటర్డే) రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ మరమ్మత్తులు కారణంగా సరఫరాను ఆపివేయడం జరుగుతుందని ఈ విషయం పట్టణ ప్రజలకు తెలిసిన విషయమే అని ఇకనుంచి విద్యుత్తు సమస్యలు ఏమున్నా విద్యుత్ సరఫరా అంతరాయం గురించి పత్రికల ద్వారా ముందుగానే తెలియజేస్తామని తెలిపారు.

## మేకా నారాయణ రావు కుటుంబానికి ఎమ్మెల్యే రవికుమార్ పరామర్శ



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండలం తం డ్యాం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ప్రతినిధి ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేకా నారాయణ రావు మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులైయ్యారు. ఈ విషయం తెలిసిన ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ. సి చైర్మెన్ కూన రవికుమార్ నారాయణ రావు కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## టాప్ గ్రేడ్ బొప్పాయి ఎగుమతి ధర కిలో 8 రూపాయలుగా నిర్ణయం

సెకండ్ గ్రేట్ బొప్పాయి ఎగుమతి ధర కిలో 7 రూపాయలుగా నిర్ణయం

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రైల్వే కోడూరు, సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** సెప్టెంబర్ 14వ తారీఖున టాప్ గ్రేడ్ బొప్పాయి ఎగుమతి ధర కిలో 08 రూపాయలుగా నిర్ణయించబడిందని సెకండ్ గ్రేట్ బొప్పాయి ఎగుమతి ధర కిలో 07 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరైనా ట్రేడర్లు తక్కువ ధరకు అమ్మితే వారిపై ఫిర్యాదు చేసేందుకు కంట్రోల్ రూమ్ను (9573990331, 9030315951) సంప్రదించవచ్చని రైతులకు సూచించారు.

# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి కానీ రాజకీయ మాటలు వద్దు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ భాష

**వైఎస్ఆర్ కడప జిల్లా సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరులో ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంపై కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఎస్. ఇర్ఫాన్ భాష శనివారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ హాజరై ఉన్నప్పటికీ కమిషనర్ అనూహ్యంగా సభ వదిలి వెళ్లిపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. క్వారమ్ సభ్యులు ఉన్న సందర్భంలో సభను నడిపే హక్కు పూర్తిగా చైర్మన్‌దేనని స్పష్టం చేశారు.అయితే ఆ సమావేశంపై ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసంబద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టబద్ధమైన సమావేశానికి చట్టబద్ధత లేదని చెప్పడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమే అని విమర్శించారు. సభ చట్టబద్ధమా కాదా అన్నది ఎమ్మెల్యే మాట్లాడే విషయం కాదని తేల్చిచెప్పారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సమావేశాన్ని కమిషనర్ వదిలి వెళ్లిపోవడంతో పై అధికారులకు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని, చివరికి గత్యంతరం లేక కమీషనర్ సభను కొనసాగించాల్సి వచ్చిందని ఇర్ఫాన్ భాష తెలిపారు.అదే సమయంలో స్థానిక ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి పై ఆయన ఘాటైన విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచినా ప్రొద్దుటూరులో ఒక్క అభివృద్ధి పని కూడా పూర్తికాలేదు. రాష్ట్ర ప్రభుత్వంనుంచి ఎలాంటి నిధులు తెచ్చుకోలేకపోయారు. రైతులు యూరియా కోసం తంటాలు పడుతున్నా ఎమ్మెల్యే మాత్రం మౌనం వహిస్తున్నారు అని ఆరోపించారు.కౌన్సిల్ సమావేశం వాయిదా పడిపోయి ఉంటే ప్రొద్దుటూరు ఎగ్జిబిషన్ వేలంపాట కూడా జరగకుండా పోయేదని తెలియచేసారు. పట్టణ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ప్రజా అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఇర్ఫాన్ భాష స్పష్టం చేశారు.



# వైఎస్సార్,జగన్ గాలిలో గెలిచిన ఎమ్మెల్యే కొట్టు

**నియోజకవర్గ చరిత్రలోనే అవినీతి నాయకుడు**
**జనసేన నాయకుల ఘాటుగా బహిరంగ విమర్శలు**



**తాడేపల్లిగూడెం,సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్:** తాడేపల్లిగూడెం మాజీ ఎమ్మెల్యే కొట్టు సత్యనారాయణ రెండుసార్లు గాలివాటంలో గెలిచారు తప్ప ప్రజాబలం తో గెలవలేదని పలువురు జనసేన నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పట్టణంలోని జనసేన నాయకుడు ఉంగరాల శ్రీనివాస్ నివాసంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో వైసీపీ నుంచి జనసేనలో చేరిన పలువురు ముఖ్య నాయకులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కొట్టు గాలివాటం లో గెలిచారు తప్ప తన సొంత చరిష్మా తో గాని, ప్రజా బలంతో గాని గెలవలేదని వారు పేర్కొన్నారు. 2004లో వై.యస్. రాజశేఖర్ రెడ్డి గాలి, 2019లో వై.యస్. జగన్మోహన్ రెడ్డి గాలిలో ఆయన ఎమ్మెల్యేగా గెలిచారన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న బొలిశెట్టి శ్రీనివాస్ కు జనంలో సొంత చరిష్మా ఉందన్నారు. ప్రజా బలం తో గెలిచారన్నారు. ఆ కారణంగానే తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం చరిత్రలోనే ఎన్నడూ లేనంత రికార్డు స్థాయి మెజారిటీ వచ్చిందన్నారు. కనీసం బొలిశెట్టికి వచ్చిన మెజారిటీ ఓట్లు కూడా మొన్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన కొట్టుకు రాలేదని వారు ఉదాహరించారు. ఇదే ఆయన పట్ల ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకతకు నిదర్శనమని పేర్కొన్నారు. అది తెలుసుకోకుండా లేనిపోని ఆరోపణలు చేయడం తగదని ఖండించారు. నియోజకవర్గం చరిత్రలోనే అత్యంత అవినీతి ఎమ్మెల్యేగా కొట్టు రికార్డు సృష్టించారని ఆరోపించారు. తన సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలు దగ్గర కూడా లక్షల్లో లంచాలు తీసుకున్న ఘన చరిత్ర ఆయనకు ఉందని విమర్శించారు. అది తెలుసుకోకుండా ప్రస్తుత ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మీద, ఆయన తనయుడు మీద, అలాగే షాడో ఎమ్మెల్యే ఉన్నారంటూ ఆరోపణలు చేయడాన్ని వారంతా తీవ్రంగా తప్పుపట్టారు. కొట్టు ఎవరి నుంచి లంచాలు తీసుకోలేదని ఆయన ఇష్ట దైవమైన ఆంజనేయ స్వామి మీద ప్రమాణం చేయగలరా అని సవాల్ విసిరారు. తామంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా మొదటి నుంచి ఎంతో కష్టపడి పని చేసామన్నారు. అలాంటిది కొట్టు వైసీపీలోకి వచ్చాక పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన తమలాంటి వారిని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఆయన అవినీతి, అరాచకం, అహంకారం, అక్రమాలకు విసుగెత్తిపోయి గత ఎన్నికల ముందు వైసీపీని వీడి జనసేనలో చేరడం జరిగింది అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అధికారంలో ఉన్నా, లేకపోయినా ఎవరికి కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆదుకున్నారన్నారు. ఆయన నాయకత్వానికి మెచ్చి తామంతా జనసేనలో చేరడం జరిగిందన్నారు. ఇప్పుడే కాదు భవిష్యత్తులో కూడా తామంతా ఒకే మాట మీద ఒకే బాటగా ఉండి కొట్టు సత్యనారాయణ ను ఓడిస్తామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయన నాయకత్వాన్ని తాము సహించేది లేదన్నారు. కొట్టు అవినీతిని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, ఆయన ఎలాంటి అవినీతికి పాల్పడలేదని ఆంజనేయ స్వామి మీద ప్రమాణం చేసి చెప్పగలరా అని సవాల్ విసిరారు. ఈ విలేకరుల సమావేశంలో జనసేన, టిడిపి నాయకులు ఉంగరాల శ్రీనివాస్ తో పాటు మేడపాటి చెల్లారెడ్డి, పైబోయిన వైదేహి, చింతకాయల సత్యనారాయణ, అడ్డాల నరసింహారావు, చిత్తూరి నాగేంద్ర, దూద్ భాష, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వానికి మీ ప్రభుత్వానికి తేడ ఎంటో చెప్పండి చంద్రబాబు

**ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటు పరం చేయడం అభివృద్దా**
**నీటి పారుదల ప్రాజెక్టుల పైన చిత్తశుద్ధి ఏది**
**యువతకు ఉపాధి అవకాశాలు ఎక్కడ**
**ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ చార్జీలు పెంచము అని చెప్పలేదా**
**దేశ సంపదలను కాపాడటం లో యువత ముందు రావాలి**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య**




**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రస్తుత చంద్రబాబు ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వానికి తేడా ఏమిటో చెప్పాలని చంద్రబాబును శనివారం ఉదయం రాజంపేట ఏఐటియుసి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య సూటిగా ప్రశ్నించారు. గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు తీసుకొని వస్తే రాష్ట్రంలో ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారు పవన్ కళ్యాణ్ గారు బిజెపి నాయకత్వంలో వచ్చిన మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ వైపు తీసుకుని వెళ్లడం ఉన్న కళాశాలలో మేము నడపలేమని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఉత్తరాలు రాయడం చాలా దారుణమని ఆయన మండిపడ్డారు. వైద్య విద్య చదవాలంటే ఒక వైపు కోట్ల రూపాయలకు అమ్మకానికి గురవుతా ఉంటే రాష్ట్రానికి వచ్చినటువంటి సువర్ణ అవకాశాన్ని వదులుకొని ప్రైవేట్ పరం చేస్తూ వైద్య విద్యను వ్యాపారంగా మార్చుకోవడానికి ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పడం చూస్తే గతంలో నుండి కూడా చంద్రబాబు అంటే ప్రైవేటీకరణ ప్రైవేటీకరణ అంటే చంద్రబాబు అనే నానుడిని చంద్రబాబు నాయుడు సార్ధకత చేసుకుంటున్నారని, గతంలో కూడా విచ్చలవిడిగా ఇంజనీరింగ్ కళాశాలలు, మెడికల్ కళాశాలలు, వృత్తి నైపుణ్య కళాశాలలో ప్రైవేటు రంగంలో వచ్చాయని పూర్తిగా చేసేసాడని చంద్రబాబుకు అసలు ప్రభుత్వ రంగం అంటేనే నచ్చదని అది ఎందుకో అతనికి రావాల్సిన మామూలు రావని అన్ని ప్రైవేట్ రంగంలోనే ఉండాలని అలా ఉంటే అతను ఆస్తులు పెంచుకోవచ్చని అలా అన్ని ప్రైవేటు రంగం చేస్తున్నారు అని ఆరోపించారు. మెడికల్ కళాశాలాలు ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని కులాలలోని పేదలకు 2000 సీట్లు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదాని లాంటి వారికి మెడికల్ కళాశాలలు చెప్పడం సరికాదని పేదవర్గాలకు ప్రభుత్వ వైద్య విద్యను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. చంద్రబాబు అధికారంలో రాకముందు చాలా గట్టిగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు విద్యుత్ చార్జీలు పెంచారని మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలే పెంచమని చిలకల పలుకుల పలికారనీ ఆయనతో పాటు ఆయన కుమారుడు మరో ముందడుగు వేసి యువగలం పాదయాత్రలో మీటర్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండని ప్రకటించారని కానీ నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వ ఆలోచనలే విధానాలే కొనసాగిస్తు విపరీతంగా విద్యుత్ చార్జీలు పెంచాలని స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని అన్నారు. ప్రజల పైన బారాలు వేసి ప్రభుత్వ పెద్దలు మాత్రం 12 శాతం లంచాలు తీసుకున్నారని అన్నారు. మరోవైపు మాది రైతు ప్రభుత్వం అంటారు కానీ రైతులకు మాత్రం యూరియా అందించడంలో అలసత్వం వహిస్తే వారికి యూరియా ఇవ్వండి అని అడిగితే ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే పద్ధతిలో కొంతమంది పోలీసు అధికారులు పచ్చ చుక్కలు వేసుకుని టిడిపి నాయకులుగా అవతార వ్యక్తి ప్రశ్నించే గొంతుకలపై దాడులు చేయడం పాత కేసులు ఏమన్నా ఉంటే అవి తిరగడం వారిని ఇబ్బంది పెట్టడం కేసులు బనాయిస్తున్నారు కమ్యూనిస్టు పార్టీగా ఈ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నామని గత జగన్మోహన్ రెడ్డి పాలన కంటే ప్రస్తుత మీ ప్రభుత్వం మీ పాలన నీ పాలకవర్గం ఏ విధంగా మంచిదో చెప్పమని అడుగుతున్నామని అన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి నాలుగు సంవత్సరాలు కావస్తున్నది మీ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నది కానీ దీనిపైన ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన ఎందుకు చేస్తున్నారని అలాగే గాలేరు నగరి సుజల స్రవంతి కి మూడున్నర దశాబ్దమైన ఇప్పటికీ ఇప్పటికీ వాటికి నిధులు కేటాయించకుండా ఎందుకు అలసత్వం దాంతోపాటు జిల్లాలో ఉన్నటువంటి అనేక చిన్న పెద్ద ప్రాజెక్టుల మరమతులకు గాని వాటి కుడి ఎడమ కాలువలో నిర్మించడంలో గాని ఎందుకు నిధులు కేటాయించడం లేదు చెప్పాలని డిమాండ్ చేశారు. మన వైపు దేశంలో పరిపాలిస్తున్నటువంటి నరేంద్ర మోడీ దొంగ ఓట్లను చేర్చడం ఈవీఎంలను మార్చడం , రాజ్యాంగని సైతం మారుస్తామని ప్రకటించడం ప్రజాస్వామ్య విలువలను పాతర వేస్తున్నారని ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతిపక్ష అధికార పక్ష పార్టీలు అన్నీ కూడా బిజెపితోనే అండగా అవుతున్నారని దానికి ఉదాహరణ మొన్న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి పార్టీ ఎంపీలు ఎన్ డి ఏ అభ్యర్థికి ఓట్లు వేయడమే నిదర్శనమని ఇక్కడ మాత్రం మేము వారికి వ్యతిరేకమని అంటారు తప్పితే అక్కడ మాత్రం అందరూ మోడీకి పనిచేస్తున్నారని అన్నారు. యువత ఆలోచన చేయాలని పక్క దేశాలలో పరిస్థితులు అధ్యయనం చేయాలని మన దేశ సంపదను అమ్మకానికి పెట్టారని ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేస్తున్నారని మొత్తానికి దేశాన్ని అమ్మకానికి పెట్టారని కావున యువత వాట్సప్ యూనివర్సిటీలో మునిగిపోకుండా ఈ దేశ సమగ్రతను ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడడంలో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్ పట్టణ కార్యదర్శి ఈ సికిందర్ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు నాయకులు రమణ. తదితరులు పాల్గొన్నారు

## డెంగ్యూ జ్వరంతో చికిత్స పొందుతున్న రెండు సంవత్సరాల బాబుకు రక్తదానం చేసిన రక్తదాత అనిల్ కుమార్




**గుంతకల్లు సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):** శనివారం గుంతకల్లు పట్టణంలోని ఆర్ టి గుప్తా హాస్పిటల్ నందు 2 సం" బాబుకు డెంగ్యూ జ్వరంతో ప్లైట్లెట్స్ తగ్గడంతో బి నెగిటివ్ ప్లేట్లెట్ అవసరం కాగా పేషెంట్ తరపున వారు ప్రాణదాత సేవా సమితి సభ్యుడు హనుమంతుని సంప్రదించగా బి నెగిటివ్ రక్తదాత అనిల్ కుమార్ కి ఫోను చేయగా వెంటనే స్పందించి గుంతకల్లు గోపి బ్లడ్ బ్యాంక్ కొచ్చి (ఎస్ డి పి) సింగిల్ డోనర్ ప్లేట్లెట్స్ దానం చేశారు.సకాలంలో స్పందించిన రక్తదాత ఎన్ని పనులు ఉన్నా వదులుకొని వచ్చి రక్తదానం చేయడానికి వచ్చిన రక్తదాత అనిల్ కుమార్ కి,ప్రాణదాత సేవా సమితి వారికి బాలుడి తల్లిదండ్రులు,బంధువులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ రక్తదానంలో పాల్గొన్నవారు 108 సార్లు రక్తదాత తిప్పన్న,హుస్సేన్, పరశు రాం,హనుమంతు, బర్మశాల రఘు,రవిశంకర్, అది,రాజు,గఫూర్, ఏఎన్ఎం సంధ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్పై ఏనుగు దాడి



**పలమనేరు సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి** శనివారం ఉదయం 5:45 కిగంగవరం, పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో చొరబడిన ఒంటరి ఏనుగు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సుకుమార్పై దాడి చేసింది. ఏనుగును అడవిలోకి మళ్లించేందుకు ప్రయత్నిస్తుండగా వెనక్కు తిరిగిన ఏనుగు సుకుమార్పై పడిపోవడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన పలమనేరు ఏరియా ఆస్పత్రికి తరలించారు.


## వాలంటరీల విధులను వాలంటరీలకే అప్పగించి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు పని భారం తగ్గించండి



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లా మన రాష్ట్రంలో రెండు లక్షల అరవై వేలు పైచిలుకు వాలంటీర్ వ్యవస్థ గత ప్రభుత్వం నియమించడం జరిగినది ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేసి గ్రామ వార్డు సచివాలయంలో పనిచేసే 1,26,000 మంది సచివాలయ సిబ్బంది రాజ్యాంగ బద్ధమైనటువంటి నోటిఫికేషన్ ద్వారా ఎగ్జామ్ రాసి మెరిట్ ఆధారంగా వచ్చినవారు వారిని కూటమి ప్రభుత్వం సర్వేలు మరియు పింఛన్ల పంపిణీ లోను మరియు 516 రకాలైనటువంటి సర్వీస్ లను పూర్తిగా సచివాలయ సిబ్బందికి అప్పగించి వాళ్లను ఆత్మ గౌరవాన్ని భంగం కలిగించేటట్టు ఈ కూటమి ప్రభుత్వము చర్య తీసుకున్నడం జరిగినది కావున వెంటనే వాలంటరీలకు కేటాయించిన విధులను ఉద్యోగులు వెంటనే గ్రామ వార్డు సచివాలయంలో పనిచేసే ఉద్యోగస్తులకు ఒత్తిడి భారము పూర్తిగా సర్వేలలో పింఛన్లు పంపిణీలను మిగతా సర్వేలలో కూడా మినహాయించాలని అన్నమయ్య జిల్లా వాలంటరీల అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు చెన్నూరు వెంకట్రామ ఈరోజు శనివారం ఒక ప్రకటన విడుదల చేయడం జరిగినది.

## బహుజన్ సమాజ్ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో

**ఈ నెల 24 న దళిత రణభేరి ధర్నా**
**శ్రీ బందెల గౌతమ్ కుమార్ గారి" అధ్యక్షతన**



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** విజయవాడలో ధర్నా చౌక్ దగ్గర జరుగుతున్నటువంటి "దళిత రణభేరి"ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసే క్రమంలో, "దళిత రణభేరి" ధర్నా కార్యక్రమానికి సంబంధించి సుండుపల్లె మండలం లోని పలు దళిత వాడల్లో పర్యటించి, కరపత్రాలు ఆవిష్కరించి, దళితుల మీద గత ప్రభుత్వంలో, ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న దాడులను వివరించి 24వ తేదీ ధర్నాకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనదిఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి వెంకటరమణ గారు, జిల్లా కార్యదర్శి పెదవీటి నరసింహులు గారు, రాయచోటి అసెంబ్లీ అధ్యక్షులు అబ్బవరం నాగేశ్వర్ గార్లు పాల్గొన్నారు పెద్దవీటి నరసింహులుబహుజన్ సమాజ్ పార్టీఅన్నమయ్య జిల్లా కార్యదర్శి

## రాయచోటి లక్ష్మీ బేకరీ నీ ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్



**రాయచోటి సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాయచోటి పట్టణంలోని బస్టాండ్ రోడ్డులోని లక్ష్మీ బేకరీలో కేక్‌కు సంబంధించిన వినియోగదారుల ఫిర్యాదు అందడంతో, గౌరవ మున్సిపల్ కమిషనర్ గారు అకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా కేకులు తయారయ్యే కిచెన్, వాడుతున్న పదార్థాలు మరియు కేక్‌లో ఉపయోగించే ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం బేకరీ యజమానికి తగు సూచనలు చేస్తూ, పాత్రలను శుభ్రంగా ఉంచుకోవాలని, వాటికి మూతలు పెట్టాలని, ఎల్లప్పుడూ తాజా పదార్థాలు మాత్రమే వినియోగించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఆ తరువాత యజమానిపై రూ.500 జరిమానా విధించి, ఆ మొత్తం మున్సిపల్ ఖజానాలో జమ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, పట్టణంలో ఉన్న అన్ని బేకరీలు, స్పీడ్ స్టవ్‌లు మరియు హోటళ్లను సక్రమంగా తనిఖీ చేయాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. , రాయచోటి

# పాత పట్టా స్థలంలో దౌర్జన్యంగా రోడ్డు నిర్మాణం

**పట్టాదారులపై దౌర్జన్యానికి దిగిన సీఐ,ఎస్ఐ లు**
**ఎంఈఓ,పాఠశాల ఉపాధ్యాయురాలు ఫిర్యాదుతోనే రోడ్డు వేశామంటున్న తహసిల్దార్**
**పాఠశాలకు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ దారి ఉన్నప్పటికీ ఆక్రమణదారులకు అండగా నిలిచిన అధికారులు**



**సుండుపల్లె సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి జిల్లా** పట్టా భూములతో మాకు పని లేదు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ దారి ఉన్న మాకు సంబంధం లేదు.మాకు చేయి తడిపే వాళ్ళకే మేము అండగా నిలుస్తాం అంటూ సుండుపల్లె మండల రెవెన్యూ అధికారులతో పాటు విద్యాశాఖ అధికారులు పోలీసులు వెంటబెట్టుకొని దౌర్జన్యంగా పట్టా స్థలంలో జెసిపి యంత్రంతో అవసరం లేకపోయినా పాఠశాల స్థలం ఆక్రమించిన వారికి అండగా నిలుస్తూ రోడ్డు నిర్మాణం చేపట్టిన సంఘటన సుండుపల్లి మండలంలోని చిన్నగొల్లపల్లి గ్రామం పూజారి వాండ్లపల్లె వద్ద శుక్రవారం జరిగింది.బాధితుల కథనం మేరకు వివరాల్లోకి వెళితే పూజారి వాండ్లపల్లెలో 2001 సంవత్సరంలో ప్రభుత్వం పిల్లల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ పాఠశాలను మంజూరు చేసింది.పనులను పూర్తి చేసి 2002 సంవత్సరంలో పాఠశాలను ప్రారంభించారు.అప్పటి నుండి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా గ్రామానికి మధ్యలో ఉన్న దారి వెంబడి పాఠశాల వద్దకు వెళ్లి విధులు ముగించుకుని వెళ్లేవారు.అయితే పల్లె అనుకొని ఉన్న సర్వేనెంబర్ 1298 లో గల మా పాత పట్టా భూమిలో ఎటువంటి రోడ్డు లేదు.ఆ భూమి పూజారి పెద్ద సుబ్బరాయుడు,పూజారి చిన్న సుబ్బరాయుడు ఆధీనంలో సాగులో ఉంది.ఈ క్రమంలో అన్నదమ్ముల మధ్య సమస్యల వలన దాదాపు పది సంవత్సరాలు పాటు ఆ భూమిలో ఎటువంటి పంట సాగు చేయకుండా అలాగే వదిలేశారు.దీంతో ఆ భూమి పల్లె పక్కనే ఉండడంతో గ్రామస్తులతో పాటు కొంతమంది విద్యార్థులు కూడా కాలి బాటలాగా పల్లివారింటి వెళ్లేవారు.అది దాయాదుల సమస్యల వలన బాగా పరిష్కారాలు కాకపోవడంతో ఆ భూమి గురించి వారు కూడా పట్టించుకోలేదు. ఇటీవల భాగ పరిష్కారాలు పూర్తి చేసుకొని భూమిని సాగు చేసుకునేందుకు పల్లెలో నుంచి పశు వులు,కోళ్ళు పొలంలోకి రాకుండా రాతి కూసాలనాటి కంచ ఏర్పాటు చేసుకునేందుకు పనులు ముమ్మరం చేస్తున్న సమయంలో పూజారి వానపల్లికి చెందిన దారికి కానీ భూమికి గాని ఎటువంటి సంబంధం లేని యుద్ధం సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు దౌర్జన్యం చేసి రాతికుసాలు విరగ్గొట్టినప్పటికీ బాధితులు ఫిర్యాదును పట్టించుకోకుండా ఎటువంటి కేసు నమోదు చేయని పోలీసులు దౌర్జన్యకారులకు,ఆక్రమణదారులకు అండగా నిలిచారు. అంతటితో ఆగకుండా పట్టా స్థలంలో దౌర్జన్యంగా రోడ్డు వేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసిన సమయంలో భూమి యజమానులు అడ్డుకోవడంతో ఆ కార్యక్రమాన్ని కొద్ది రోజులు వాయిదా వేసి శుక్రవారం తిరిగి దౌర్జనంగా సుండుపల్లె మండలం తాసిల్దార్ తో పాటు రాయచోటి రూరల్ సీఐ సుండుపల్లి ఎస్సై సుండుపల్లె తాసిల్దార్ కార్యాలయ ఆర్ ఐ మహిళా పోలీసులు పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పూజారి వాండ్లపల్లి చేరుకుని జెసిపి వాహనంతో దౌర్జన్యంగా పట్టా స్థలంలో రోడ్డు వేశారు.ఇదేమిటని అడ్డుకున్న పట్టాదారులను దుర్భాషలాడుతూ వృద్ధులు,పిల్లలని కూడా చూడకుండా దౌర్జన్యం చేస్తూ బెదిరింపులకు పాల్పడుతూ రోడ్డు వేశారు.పట్టా స్థలంలో రోడ్డు ఎలా వేస్తారు అంటూ తాసిల్దార్ ను ప్రశ్నిస్తే మాకు ఏమి సంబంధం లేదని,పాఠశాలకు వచ్చేందుకు రోడ్డు లేకుండా ఆక్రమించారని ఎంఈఓ వెంకటేష్ నాయక్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయురాలు రమాదేవి ఫిర్యాదు చేయడంతోనే మేము వచ్చి రోడ్డు వేయాల్సి వచ్చిందని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.వందలాది ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందించే చెరువును ఆక్రమించి,అక్రమంగా బోరు వేసి పంట సాగు చేయడంతో పాటు పాఠశాల స్థలాన్ని కూడా పూర్తిస్థాయిలో ఆక్రమించి చెట్లు నాటి,పల్లెలో దారిన ఆక్రమించి గోడ కట్టిన దౌర్జన్యకారులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం పక్కనపెట్టి తమ పట్టా స్థలంలో రోడ్డు వేయడంపై కోర్టుకు వెళ్లి ప్రైవేట్ కేసు వేసి కోర్టు ద్వారా న్యాయం అడుగుతామని బాధితులు చెబుతున్నారు.

## రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ చైర్మన్ శ్రీమతి ఉండవల్లి శ్రీదేవి గారినీ స్తానిక బుధవారపేట లో 15 వ వార్డు కు ఆహ్వానించటం జరిగింది.





**(ప్రజా జ్యోతి న్యూస్) కర్నూలు సెప్టెంబరు 13** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అతిపెద్ద దళితవాడ ఐన బుధవారపేట లో ఒక ప్రభుత్వ పాఠశాల లేకపోవటం వలన స్థానికంగా ఉండే నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన పిల్లలు చదువుకోవటానికి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అంటు తెలియజేయడం జరిగింది. కలెక్టర్ వారి కార్యలయం వెనుకవైపు ఉన్న ఇందిరా గాంధీ మెమోరియల్ హైస్కూలు లో విద్యార్థుల సంఖ్య పెరిగిపోవడంతో ఆ పాఠశాలలో కొత్తగా విద్యార్థులను చేర్చుకోక పోవడం అదేవిధంగా స్థానికంగా వీధిలో ఉన్న ఇందిరా ప్రియదర్శిని ఎలిమెంటరీ స్కూల్ (తోటబడి), గుడ్ షాపర్డ్ ఎలిమెంటరీ స్కూల్ (చర్చి బడి)మరియు ఆది ఆంధ్ర అప్పర్ ప్రైమరీ స్కూల్ మూతబడటం వలన దూర ప్రాంతలలో ఉన్న మున్సిపల్ హైస్కూలు మరియు టౌన్ మాడల్ హైస్కూలు కు ఇక్కడి పిల్లలు వెళ్ళేక మధ్యలోనే స్కూలు మానేస్తున్నారు. డ్రపౌట్స్ గా మారిపోయి చదువుకు దూరం అవుతున్న నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన పిల్లలు చిన్నవయసులోనే కూలిపనులకు వెళుతూ బాలకార్మికులుగా మారిపోతున్నారు. అదేవిధంగా పేదరికంలో మగ్గిపోతున్నారు. అందువల్ల స్థానికంగా ఉన్న దామోదరం సంజీవయ్య పార్క్ ఏర్పాటు చేయగా మిగిలిన (కుడివైపున ఉన్న కాళీస్థలంలో ) స్కూలు భవనం ఏర్పాటు చేయవలసిందిగా గౌరవ మంత్రివర్యులు మా అభిమాన నాయకుడు పెద్దలు శ్రీ. భరత్ అన్న గారి నీ విన్నపం చేయటం జరిగింది. అందుకు అంగీకరించిన గౌరవ మంత్రివర్యులు పెద్దలు శ్రీ. భరత్ అన్న గారు స్కూలు ఏర్పాటుకు అంగీకరించటం జరిగింది అని తెలుపుతూ వీలైతే తమరు కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నే అతిపెద్ద దళితవాడ ఐన బుధవారపేట లో నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన పిల్లలు చదువుకోవటానికి స్కూలు ఏర్పాటుకు తమవంతుగా సహాకారం అందించ వలసిందిగా దరూరు జేమ్స్ రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు .అంబేద్కర్ దళిత నిరుపేద సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు. కోరటం జరిగింది

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు.**
**జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.**




**(ప్రజా జ్యోతి న్యూస్) కర్నూలు సెప్టెంబరు 13** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు, జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారులు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## ప్రస్తుత ఎస్పీ తుషార్ డూడి బదిలీ బాపట్లకు కొత్త ఎస్పీగా ఉమామహేశ్వర్

**బాపట్ల సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా నూతన ఎస్పీగా బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ నియమితులయ్యారు. ప్రస్తుత ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ చిత్తూరు జిల్లాకు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా ఏర్పడిన తర్వాత మూడవ ఎస్పీగా బి. ఉమామహేశ్వర్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆయన గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గురజాల, కడప, అదిలాబాద్ సబ్ డివిజన్ లలో డిఎస్పీగా విధులు నిర్వహించారు. అనంతరం అదనపు ఎస్పీగా అదిలాబాద్, వరంగల్ అర్బన్ జిల్లాల్లో సేవలు అందించారు. తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాడర్‌లో ఎస్పీగా పదోన్నతి పొంది ఇంటెలిజెన్స్, విజిలెన్స్, సీఐడీ విభాగాల్లో విభిన్న బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం సీఐడీలో ఎస్పీగా ఉన్న ఆయన బాపట్ల జిల్లాకు బదిలీ అయినారు.




## నిరుపేదలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాను:

వైసిపి నేత మురళి కృష్ణంరాజు



**కాకినాడ సెప్టెంబర్.. 13 ( ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నిరుపేదల కష్టాన్ని తన కష్టంగా భావిస్తూ ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు శనివారం ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన ఆకుల వీరబాబు ఇటీవల కాకినాడలో సూర్య గ్లోబల్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నాడు. విషయం తెలుసుకున్న ముదునూరి ఆకుల వీరబాబును పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని, రూ. 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు . ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో పార్టీలకతీతంగా నిరుపేదలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జువ్వల సుజాత, బాబులు, దొరబాబు, నాని పల్లి చంటి, పోకనాటి వెంకటేశ్వరరావు, నల్ల వెంకటేష్, కోలా తాతబాబు, దొడ్డిపట్ల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ ఫార్మర్ దొంగలను అరెస్ట్ చేసిన బి.కోడూరు పోలీసులు

**బద్వేల్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రిష్ణయ్య గారి అద్వర్యం లో బి.కోడూరు సబ్- ఇన్స్పెక్టర్ సురేష్ మరియు బద్వేల్ రూరల్ సబ్- ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ ఇరువురు కలిసి శనివారం నాడు బి.కోడూరు మండలంలోని పెద్దుల్లపల్లి గ్రామం క్రాస్ రోడ్ (బద్వేల్-పోరుమామిళ్ల మెయిన్ రోడ్) వద్ద దాసరి శివ, దాసరి ఉపేంద్ర, జగన్నాథం సాయికుమార్ లను అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద ఉన్న సంచులలో ట్రాన్స్ ఫార్మర్ లలో దొంగలించిన రాగి ముద్దలు ఉండగా, అవి ఎక్కడివి అని విచారించగా వారు బి.కోడూరు, బద్వేల్ మరియు గోపవరం మండలాలో గల వివిధ గ్రామాలలోని వ్యవసాయ పొలాలలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లను పగుల కొట్టి అందులో ఉన్న రాగి వైర్ ను దొంగలించుకొని వెళుతున్నట్లు వెల్లడించి నందున, వారిని అదుపులోకి తీసుకోని వారి వద్ద నుండి సుమారు 60 కేజీల చోరి కాబడిన రాగివైర్ ను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి కోర్ట్ నందు హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు.


## శిధిలావస్థకు చేరిన బి.సి బాలుర సంక్షేమ వసతి గృహం



**గోపవరం సెప్టెంబర్ 13( ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం బద్వేలు పట్టణం లోగల బి.సి సంక్షేమ బాలుర వసతిగృహాన్ని జాతీయ బి.సి సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి పట్టణ అభివృద్ధి సొసైటీ,ఆవాజ్ కమిటి సభ్యులు సందర్శించి వసతిగృహం స్థితిగతులను,విద్యార్థుల వసతి భోజన సౌకర్యాలను పరిశీలించి తెలుసుకొనడమైనది.హాస్టల్ వెల్ఫేర్ అధికారి అట్లూరు ఇన్చార్జి వుడటం, వల్ల. ఎన్నో సంవత్సరాలుగా వంటశాల, స్టోర్ గది,పిల్లల వసతి గదుల శ్లాబులు పెచ్చులూడిపడి శిధిలావస్థలో మూతపడి వుండటం,9 బాత్రూమ్,9 టాయిలెట్లు నిరుపయోగంగా ఉండటం ఆయన సందర్శించి పరిశీలించడమైనది..ఈ సందర్భంగా జాతీయ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ గతంలో ఈ హాస్టల్ నందు 150 మంది విద్యార్థులు ఉండేవారు. నేడు 70 మందికి తగ్గిపోవడం వసతి గృహ సౌకర్యాలు సరిగ్గా లేకపోవడం కారణంగా విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గినదని, కావున ప్రభుత్వం వెంటనే భోజన వసతి సౌకర్యాలు మెరుగుపరచే చర్యలు చేపట్టాలని అలాగే సిబ్బంది తగినంత మంది లేకపోవడం వల్ల వసతి గృహం నిరుపయోగంగా ఉండడంవల్ల విద్యార్థులు ఇక్కడ చేరడం లేదు అందుకుగాను తగినంత సిబ్బందిని నియమించి పేద బి.సి పిల్లలందరూ చదువుకోవడానికి వసతి గృహాన్ని నిర్మాణం పనులు చేయాలని మేము కోరుచున్నాము అలాగే సంబంధిత జిల్లా అధికారులు పర్యవేక్షణను పెంచి సిబ్బంది పనితీరును మెరుగుపరచి విద్యార్థుల సంఖ్య పెరుగుటకు చర్యలు తీసుకోవలసినది గా కోరడమైనది.ఈ కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి సొసైటీ కోశాధికారి పి.శ్రీనివాసులు రెడ్డి,ఆవాజ్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ అన్వర్ భాష, జాతీయ బి.సి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యు.వెంకటరమణ, జాయింట్ సెక్రటరి యస్.యన్.సుబ్బరాయుడు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుపై మండిపడ్డ డిసిసి ప్రెసిడెంట్ గాజుల భాస్కర్


**పట్టణంలో అన్నమయ్య జిల్లా డిసిసి ప్రెసిడెంట్ గాజుల భాస్కర్ పర్యటించారు**



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత మూడు సంవత్సరాలుగా .టమోటా. బొప్పాయి .మామిడి పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని. రైతులు యూరియా కోసం రోడ్లపై వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్నారని . రైతులకు యూరియా సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అన్నారు.బొప్పాయి సాగు చేసిన రైతులు కోట్లాది రూపాయల నష్టపోయారని బొప్పాయి పంటను కొనే నాథుడ లేదని అన్నారు.మామిడి రైతులకు ఇప్పటివరకు ఇన్ ఫుట్ సబ్సిడీ మంజూరు కాలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేకి ప్రభుత్వంగా నిరూపించుకుందన్నారు. సీఎం చంద్రబాబు ఎప్పటికీ రైతులకు వ్యతిరేకి అన్నారు.హంగు ఆర్భాటాల తప్ప రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి లేదన్నారు. నెలకొకసారి ఈవెంట్లు పెట్టుకొని సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అని ప్రచారాలు చేసుకోవడమే తప్ప సూపర్ సిక్స్ పూర్తిగా సూపర్ ఫ్లాప్ అయిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఒకటిన్నర సంవత్సరం తర్వాత రైతులకు ?7,000 రైతు భరోసా ఇచ్చి రైతులకు సంబరాలు చేసుకోమంటున్నారు.ఒక్కరోజు కూలీలకు చెల్లించడానికి ?7,000 సరిపోతాయన్నారు. సీఎం చంద్రబాబు పై పడ్డ రైతు వ్యతిరేకి ముద్ర తొలగించుకోవాలంటే అవకాశాన్ని సీఎం సద్వినియోగం చేసుకొని రైతులకు మంచి చేయాలని కోరారు .సీఎం చంద్రబాబు ఎప్పటికీ రైతు వ్యతిరేకిగా సీఎం మిగిలిపోతారని అన్నారు.గాజుల భాస్కర్. డిసిసి అన్నమయ్య జిల్లా ప్రెసిడెంట్.

# 32 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రారంభించిన టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి

**బద్వేల్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా కాశినాయన మండలంలోని ఇటుకలపాడు , సావిశెట్టిపల్లె , కొండరాజు పల్లె ,వరికుంట్ల గ్రామాల చెరువులకు బ్రహ్మ సాగర్ ఎడమ కాలువ నుండి లిఫ్ట్ ద్వారా చెరువులకు నీరు నింపేందుకు 32 కోట్లు రూపాయలతో పనులు ప్రారంభించిన బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి మరియు బద్వేల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న, బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నరిశెట్టి సుప్రజ కాంట్రాక్టర్ పద్మనాభ రెడ్డి లు కలసి సావిశెట్టిపల్లె దగ్గర శంకుస్థాపన చేసి పనిని ప్రారంభించారు అనంతరం బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాశినాయన మండలంలో తెలుగు గంగ కాలువకు ఎగువన ఉండే గ్రామాల ప్రజలకు ఐదువేల ఎకరాలకు నీరు అందించడమే లక్ష్యమని అంతేకాకుండా రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా ఉండాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం రైతుల అదృష్టమని కాశినాయన మండలంలో ఎమ్మెల్సీ సొంత మండలం అయినప్పటికీ ఆయన చేసింది ఏమీ లేదు అని ప్రజలను మభ్యపెట్టడం తప్పితే ఆయన ఏమి చేయలేదన్నారు ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు రైతులందరూ కాంట్రాక్టర్ కు సహకరించి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా దగ్గర ఉండి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలని తెలుగు గంగ డి ఈ శ్రీకాంత్ రెడ్డి మరియు ఏఈ రమణారెడ్డిలకు సూచించారు రితీష్ రెడ్డిని విలేకరులు కత్తెరగండ్ల శివాలయం గురించి మీరేమంటారు అంటే నాకు డాక్యుమెంట్ ఇవ్వండి నేను ప్రెస్ మీట్ పెడతాను అని రితీష్ రెడ్డి చెప్పారు అంతేకాకుండా ఓబులాపురం నుండి వరికుంట్ల వరకు రోడ్డు చాలా అద్వానమైన పరిస్థితిలో ఉన్నది కంపచెట్లు తొలగించాలని అడగక వెంటనే తొలగిస్తామని



ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ జోగ్గారిపల్లె తిరుమలరెడ్డి , డిప్యూటీ తాసిల్దార్ రవిశంకర్, కాశినాయన మండలం ఎస్సై యోగేంద్ర, పోరుమామిళ్ల బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నాగేంద్ర , కాశినాయన మండలం క్లస్టర్ ఇంచార్జ్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ బంగారు గురువిరెడ్డి , సర్పంచ్ ఖాజావలి, మాజీ మార్కెట్ చైర్మన్ చెన్న రాయుడు, పోరుమామిళ్ల టిడిపి నాయకులు చిన్న వెంకటసుబ్బయ్య, కృష్ణారెడ్డి, ఎంపిటిసి రమణ, ఇటుకులపాడు డీలర్ నాగేష్ , సుబ్బారెడ్డి, ఉప్పులూరు పోలిరెడ్డి , పంగా రవీంద్రారెడ్డి, కోడిగుడ్లపాడు శ్రీనివాసులు రెడ్డి, దున్నెపు కృష్ణారెడ్డి , విజయ్ రెడ్డి , వడ్డమాను విజయ కుమార్ రెడ్డి టిడిపి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జెండాలు, పార్టీలు లేవు మాదంతా రైతు సంక్షేమ ఎజెండా

**హైదరాబాద్ /ఘట్కేసర్ :** జెండాలు, పార్టీలు లేవు మాదంతా రైతు సంక్షేమ ఎజెండా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.ఘట్కేసర్ లో రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మద్దతు ప్రకటించారు.. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ జెండాలు, పార్టీలు లేవు. మాదంతా రైతు సంక్షేమ ఎజెండా అని అన్ని పార్టీ నాయకులు సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి శంకరప్ప గారిని అధ్యక్షులుగా పెట్టి మీరు జరుపుతున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నానన్నారు.రైతులకు ఎప్పుడూ కూడా టెంట్ వేసుకోవాలి ధర్నా చేయాలి అనే భావన ఉండదు. పొలంలో పంటలు పండించుకుంటూ గౌరవంగా బతకాలను కుం టారు. ప్రభుత్వం ఇచ్చిన మాట అమలు చేయకపోతే... గుర్తు చేసే క్రమంలో రైతులు టెంట్ వేసి మైకు పెడితే అది పీకేస్తే ఉద్యమాలు ఆగిపోతాయి అనే వెర్రిబాగుల తనం మంచిది కాదు అని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. 9 కోట్ల రూపాయల బకాయిలు ఉన్నది వాస్తవం మేము ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కు పంపించాము అక్కడే పెండింగ్ ఉందని అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సెక్రటరీకి ఫోన్ చేస్తే చెప్పారు. రైతులకు ఫైనాన్స్ డిపార్ట్మెంట్, చీఫ్ సెక్రటరీ తెలియదు. తెలంగాణ వ్యాప్తంగా అందరికీ రుణమాఫీ చేసి ఘట్కేసర్, మేడ్చల్ రైతులు ఏం పాపం చేశారు.ఎప్పుడూ కూడా ఎద్దు ఏడ్చిన యవసం రైతు ఏడ్చినారు రాజ్యం బాగుపడదు. మేము డాంబికాలకు పోయే వాళ్ళం కాదు. ఈ పదవి మా అలంకారం కోసం రాలేదు. ప్రజల ఓట్లకు పుట్టిందే ఎంపీ పదవి. వాళ్ల కోసం ఎక్కడికైనా వెళ్తాం దేనికోసమైనా



కొట్లాడుతానన్నారు. నేను జిహెచ్ఎంసి మీటింగ్ కు వెళ్తే మీరు ఎంపీ కదా ఎందుకు వచ్చారు అని అడిగారు. నేను ఈ సభకు వచ్చి సమస్యలు ప్రస్తావిస్తే నాలుగు పైసలు వచ్చి డెవలప్మెంట్ జరుగుతుంది అని వచ్చాను. ఆనాడు ముఖ్యమంత్రి అయిన మంత్రులైన ప్రజల సమస్యలు వినడానికి ఒక రెండు గంటల పాటు దర్వాజా తెరిచి ఏ సంఘం వారు వచ్చిన సమస్యలు తెలుసుకునేవారు. ఇప్పుడు గోడలు పెట్టుకుంటున్నారు మాది కాంగ్రెస్ పార్టీ మా ఎమ్మెల్యే, ఎంపీ ఉంటేనే పనిచేస్తాం అంటున్నారు. మీ తాత జాగీరా అని అడుగుతున్నాను...అవసరమైతే నేనే ముఖ్యమంత్రి గారి అపాయింట్మెంట్ కోరుతాను. మిమ్మల్ని అందరిని తీసుకువెళ్తాను. ఈ దీక్షలో పాల్గొన్న మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ నా సంపూర్ణ మద్దతు మీకు ఎప్పటికీ ఉంటుంది.ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ , విక్రం రెడ్డి , బుద్ధి శ్రీనివాస్, రామిరెడ్డి, మహిపాల్ రెడ్డి, బసవరాజు, రామోజీ, లక్ష్మారెడ్డి, శోభ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కలసి ఉంటే కలదు సుఖం,, రాజి మార్గమే ఉత్తమం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి.హెచ్ రమేష్ బాబు**

**జయశంకర్ భూపాలపల్లి :** రాజి మార్గాన్ని ఎంచుకొని వివా దాలు లేని జీవితాలను గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి.హెచ్.రమేష్ బాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తిగారు మాట్లాడుతూ చిన్న చిన్న విషయాల్లో పంతాలకు పోయి గొడవలు పెట్టుకుంటే నష్టమే తప్ప లాభం ఉండదన్నారు. జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజి పడి కేసుల్లో నుండి బయటపడాలని జడ్జి గారు తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ మాట్లాడుతూ క్షమా గుణాన్ని కలిగివుండడం గొప్ప విషయం అన్నారు. ప్రతిఒక్కరు సోదరభావంతో మెలగాలని వారు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారం



అయ్యాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్, జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్, లేబర్ కమిషనర్ వినోద, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, బెంచి మెంబర్లు ఎం.డి. లతీఫ్, అబ్దుల్ కలాం, మంగళపల్లి రాజ్ కుమార్, రావుల రమేష్, కనపర్తి కవిత, మొయినుద్దీన్, సంధ్య, నాగవత్ తిరుమల, పోలీసు అధికారులు పి.కుమార్, ఏ.నరేష్ కుమార్, కర్ణాకర్ రావు, వెంకటేశ్వర్లు బ్యాంకు ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.'

## కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ .



(ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్ 13 కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి గారిని కర్నూల్ నగరంలోని స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ లో శనివారం జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ గారు మర్యాద పూర్వకంగా కలిశారు .

## అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరణ




**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ గా నియమితులైన శ్రీ నిశాంత్ కుమార్ గారు తేదీ:14-09- 2025 (ఆదివారం) ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పదవీ బాధ్యతలను స్వీకరించనున్నారు.

## ప్రస్తుత అన్నమయ్య జిల్లా జిల్లాఎస్పీ విద్యాసాగర్ నాయుడు బదిలీ కొత్త ఎస్పీగా ధీరజ్ కునుగిలి



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లా జిల్లా నూతన ఎస్పీగా ధీరజ్ కునుగిలి ఐపీఎస్ నియమితులయ్యారు. ప్రస్తుత ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ కృష్ణాజిల్లా కు బదిలీ కావడంతో, రాష్ట్ర ప్రభుత్వం శనివారం డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు.

## రేణు హత్య కేసులో నిందితులు అరెస్ట్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో రేణు అగర్వాల్‌ను హత్య చేసి పరారైన నిందితులు పోలీసులకు చిక్కారు. మూడు రోజుల గాలింపు తర్వాత వారిని జార్ఖండ్‌లో అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. హత్య చేసిన తర్వాత స్కూటీపై వాళ్లు వెళ్లిన మార్గాలను సీసీ ఫుటేజ్ ద్వారా ట్రాక్ చేసిన పోలీసులు చివరకు విజయం సాధించారు. ఐదు బృందాలుగా గాలించిన పోలీసులు ఓ క్యాబ్ డ్రైవర్ ఇచ్చిన సమాచారంతో అరెస్టు చేశారు. మొత్తం ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కూకట్‌పల్లి స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో ఉంటోంది రేణు అగర్వాల్ ఫ్యామిలీ. వారి వద్ద రోషన్ అనే వ్యక్తి చాలా కాలంగా పని చేస్తున్నాడు. అతను ఈ మధ్య కాలంలోనే హర్ష అనేవ్యక్తిని పని పెట్టాడు.



## నన్ను గుర్తుపెట్టుకోండి.. మర్చిపోవద్దు.. అనుష్క బాటలోనే మరో హీరోయిన్.. సంచలన నిర్ణయం..

అనుష్క శెట్టి ఇటీవలే సోషల్ మీడియాకు బ్రేక్ తీసుకున్నట్లు వెల్లడించింది. తాజాగా మరో హీరోయిన్ సైతం నెట్టింటికి గుడ్ బై చెప్పేసింది. ఇక నుంచి తాను ఎలాంటి పోస్టులు చేయనని.. అభిప్రాయాలను తన ఖాతాలో పోస్ట్ చేయనని చెప్పింది. ఆమె మరెవరో కాదు.. మలయాళంలో స్టార్ డమ్ సంపాదించుకున్న ఐశ్వర్య లక్ష్మి. దక్షిణాదిలో అనేక చిత్రాలతో గుర్తింపు తెచ్చుకుంది. గాడ్సే సినిమాతో తెలుగులోనూ పాపులర్ అయ్యింది. థగ్ లైఫ్, మామన్, కింగ్ ఆఫ్ కొత్త, మట్టి కుస్తీ, పొన్నియన్ సెల్వన్ వంటి చిత్రాల్లో నటించింది. ఇప్పుడు సాయి ధరమ్ తేజ్ సరసన సంబరాల ఏటిగట్టు చిత్రంలో నటిస్తుంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియాకు దూరంగా ఉండనున్నట్లు వెల్లడించింది. "ప్రస్తుతం నేను ఉంటున్న ఈ సినిమా అనే ఆటలో ఉండేందుకు సోషల్ మీడియా ఎంత అవసరమో నాకు తెలుసు. చిత్ర పరిశ్రమ స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. కాలానికి అనుగుణంగా మారడం అవసరమని తెలుసుకున్నాను. అందుకే సోషల్ మీడియా నాకు అనుకూలంగా ఉంటుందని అనుకున్నాను. ఆ నిర్ణయమే అలవాటు పడేలా చేసింది. కానీ ఇది నా పనిని పూర్తిగా డిస్ట్రబ్ చేసింది. నేను చేయాలనుకున్న పనులకు దూరం చేసింది. నాలో దాగి ఉన్న నిజమైన ఆలోచనలను సోషల్ మీడియా దోచుకుంది. నా చిన్న చిన్నఆనందాన్ని కూడా దుఃఖంగా మార్చేసింది. నా భాషను, పదాలను దెబ్బతీసింది. నా ఆనందాలన్నింటినీ తీసివేసింది. సోషల్ మీడియా వల్ల వచ్చిన ఇబ్బందులను ఎదుర్కోనేందుకు చాలా కష్టపడ్డాను. ఇంటర్నెట్ ఊహలకు తగినట్లుగా నేను జీవించలేకపోతున్నాను. ప్రస్తుతం రోజుల్లో ఇన్ స్టా లేని వారిని ప్రజలు మర్చిపోతారని తెలుసు. కానీ నేను ఆ సాహసం చేయడానికి రెడీగా ఉన్నాను. ఇప్పుడు నేను ఇంటర్నెట్ కు దూరంగా ఉంటాను. నా జీవితంలో మరిన్ని బలమైన బంధాల ఏర్పడుతాయని అనుకుంటున్నాను. ఎప్పటిలాగే నన్ను గుర్తుపెట్టుకోండి. మర్చిపోకండి.. ప్రేమతో ఐశ్వర్యలక్ష్మి" అంటూ షేర్ చేసింది.



## సూర్య సినిమాకు రిలీజ్ కష్టాలు

వరస డిజాస్టర్లతో సతమతమవుతున్న సూర్యకు కంగువ, రెట్రో ఇచ్చిన షాకులు మామూలువి కాదు. కమర్షియల్ గా ప్రూవ్ చేసుకున్న ఇద్దరు పెద్ద డైరెక్టర్లతో చేతులు కలిపితే వాళ్లేమో జీవితంలో మర్చిపోలేని ఫ్లాపులు కానుకగా ఇచ్చారు. దెబ్బకు సూర్య మార్కెట్ రిస్కుతో పడిందనే కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఆర్జె బాలాజీ దర్శకత్వంలో తను నటించిన కొత్త సినిమా కరుప్పు షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ఫాంటసీ టచ్ ఉన్న మాస్ సబ్జెక్టుగా అభిమానుల్లో దీని మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే రిలీజ్ డేట్ విషయంలో టీమ్ ఇప్పటిదాకా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం విచిత్రం. తొలుత 2026 సంక్రాంతి అనుకున్నారు. కానీ జనవరి 9 జన నాయగన్, జనవరి 14 పరాశక్తి వస్తున్నాయి. వీటి మీదున్న హైప్ తో పోలిస్తే కరుప్పు దరిదాపుల్లో కూడా లేదు. పైగా తెలుగు వెర్షన్ కు పోటీగా రాజా సాబ్, మన శంకరవరప్రసాద్ గారు, అనగనగా ఒక రాజు, రవితేజ 76 అఫీషియల్ గా రేస్ లో ఉన్నాయి. వీటితో పోటీ పడితే కరుప్పు కారు కింద అప్పడంలా నలిగిపోవడం ఖాయం. అందుకే అంత రిస్క్ ఎందుకులే అని భావించి ఏప్రిల్ 14 వైపు చూస్తున్నారని చెన్నై టాక్. అంటే ఇప్పటి నుంచి ఆరు నెలల పైనే సమయం ఉంటుంది. ఇంకో ట్విస్ట్ ఏంటంటే కోరుకున్న రేట్ కి కరుప్పు ఓటిటి డీల్ జరగలేదట. ఇంకో వైపు మన టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరితో సూర్య చేస్తున్న సినిమా శరవేగంగా పరుగులు పెడుతోంది. నిజానికి దీన్ని సమ్మర్ లో రిలీజ్ చేయాలని సితార సంస్థ ప్లాన్ చేస్తోంది. ఇప్పుడు కరుప్పు కనక ఏప్రిల్ కోరుకుంటే అప్పుడు వెంకీ మూవీని దసరా లేదా దీపావళికి వాయిదా వేయాల్సి ఉంటుంది.



## వయసు పెరిగినా తరగని అందం

పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? ఒకప్పుడు తెలుగులో ఆమె తోపు హీరోయిన్. తక్కువ సమయంలోనే తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది. తెలుగులో ఆమె చేసింది తక్కువ సినిమాలే అయినా%‰% సహజ నటనతో కట్టిపడేసింది. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో రాణించిన ఈ ముద్దుగుమ్మ.. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే సినిమాలకు దూరమయ్యింది. చాలా కాలం తర్వాత ఇప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్ అయ్యింది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తుంటుంది. తాజాగా బ్లాక్ డ్రెస్ లో గ్లామర్ ఫోజులతో మతిపోగొట్టేసింది. వయసు పెరిగినా ఏమాత్రం తరగని అందంతో కుర్ర హీరోయిన్లకు పోటీగా నిలిచింది. ఇంతకీ ఆమె ఎవరో గుర్తుపట్టారా.. ? ఆ హీరోయిన్ పేరు కనిహ. ఈ పేరు తెలియని ప్రేక్షకులు ఉండరు. అసలు పేరు దివ్య వెంకట సుబ్రహ్మణ్యం. 2002లో దర్శకుడు మణిరత్నం సొంత నిర్మాణ సంస్థ మద్రాస్ టాకీస్ నిర్మించిన ఫైవ్ స్టార్ అనే సినిమాతో తమిళ సినిమా ప్రపంచంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2003లో తెలుగులో శ్రీకాంత్ హీరోగా నటించిన ఒట్టేసి చెబుతున్న సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాలో అందం, అమాయకత్వం.. అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత రవితేజ నటించిన నా ఆటోగ్రాఫర్ స్వీట్ మెమోరీస్ చిత్రంలో నటించింది. ఈ రెండు సినిమాల తర్వాత తెలుగులో మరో మూవీ చేయలేదు. కానీ తమిళం, మలయాళంలో కలిపి మొత్తం 20చిత్రాల్లో నటించింది.

## సేఫ్ గేమ్ వదిలేస్తున్న సాయిశ్రీనివాస్



హీరోలు కెరీర్ పరంగా మార్కెట్ పెంచుకోవాలన్నా, ఇమేజ్ మారాలన్నా రిస్కులు చేయాలి. రకరకాల జానర్లు టచ్ చేయాలి. అప్పుడే నటనతో పాటు అన్నివిధాలా మెరుగు పడే అవకాశం ఉంటుంది. బెల్లంకొండ సాయిశ్రీనివాస్ వరస చూస్తుంటే అదే అనిపిస్తోంది. క్రమంగా తను రొటీన్ కు దూరంగా వెళ్తున్నాడు. గ్యాప్ రావడానికి ముందు వచ్చిన చివరి తెలుగు సినిమా అల్లుడు అదుర్స్ పెద్ద పాఠమే నేర్పించినట్టు ఉంది. అందుకే తమిళంలో కమెడియన్ సూరి హీరోగా చేసిన పాత్రను ఇక్కడ రీమేక్ లో చేయడానికి సిద్ధపడ్డాడు. భైరవం కమర్షియల్ గా పెద్దగా ఆడలేదు కానీ పెర్ఫార్మన్స్ పరంగా దక్కిన మార్కులు ఎక్కువే. తాజాగా కిష్కింధపురితో మరో రిస్క్ చేశాడు. మామూలుగా హారర్ జానర్ ని స్టార్ హీరోలు ట్రై చేయరు. చంద్రముఖితో రజనీకాంత్ దాన్ని బ్రేక్ చేసినప్పటికీ మిగిలినవాళ్లు కొనసాగించలేదు. వెంకటేష్ నాగవల్లితో, నాగార్జున రాజుగారి గది 2తో లెక్క తప్పారు కానీ సరిగా వాడుకుంటే దెయ్యాల కథలు కాసులు కురిపిస్తాయి. లారెన్స్ ఇంత పెద్ద స్థాయికి రావడానికి కారణం ముని సిరీసే. అందుకే సాయిశ్రీనివాస్ ఇమేజ్ లెక్కలు, మార్కెట్ వగైరాలు చూసుకోకుండా దెయ్యాల స్టోరీకి ఎస్ చెప్పాడు. సెకండాఫ్ లో విలన్ కే ఎక్కువ ఎడ్జ్ ఉన్నా దర్శకుడు కౌశిక్ మీద నమ్మకంతో అడిగిందల్లా చేసుకుంటూ వెళ్ళాడు. కిష్కిందపురి కమర్షియల్ రేంజ్ ఏంటనేది తేలడానికి ఇంకా టైం పడుతుంది కానీ సాయిశ్రీనివాస్ నెక్స్ట్ లైనప్ కూడా డిఫరెంట్ గానే కనిపిస్తోంది.

## నా కుటుంబాన్ని నిలబెట్టారు, నాలో భయాన్ని చంపేశారు: మనోజ్ భావోద్వేగం



విజువల్ వండర్‌గా తెరకెక్కిన మిరాయ్ సినిమాకు ప్రేక్షకుల నుంచి భారీ స్పందన వస్తోంది. థియేటర్లు జనాలతో కిక్కిరిసిపోతున్నాయి. సెప్టెంబర్ 12న రిలీజైన ఈ మూవీ తొలి రోజు రూ.27.20 కోట్లు రాబట్టిందని చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. తేజ సజ్జ ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీలో మంచు మనోజ్ విలన్‌గా నటించాడు. శనివారం (సెప్టెంబర్ 13) ఈ సినిమా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఇలాంటి సక్సెస్ మీట్‌లో పాల్గొని చాలాకాలమైందంటూ మనోజ్ భావోద్వేగానికి లోనయ్యాడు. సక్సెస్ వేదికపై నిలబడ్డందుకు సంతోషంగా ఉంది. దాదాపు 10-12 ఏళ్ల తర్వాత నా ఫోన్ మోగుతోంది. అందరూ సినిమాల మీద సినిమాలు తీస్తున్నారు. కానీ, నాకు చాలాకాలమైంది. నిన్నటినుంచి అందరూ ఫోన్లు చేసి విషెస్ చెప్తుంటే అంతా కలలాగే ఉంది. దర్శకుడు కార్తీక్ ఏం ఆలోచించుకుని కథ రాసుకున్నారో కానీ నాకోసం ఓ పాత్ర రాసుకుని అడిగారు. అందుకు ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఈ సినిమా నన్ను ఎక్కడికో తీసుకెళ్తుంది అని కార్తీక్ నాకు చెబుతూ ఉండేవాడు. ఆ మాట చాలనుకున్నాను. ఎప్పుడూ ఏదో కొత్తగా ట్రై చేయాలని వెతుకుతూ ఉండేవాడిని. అప్పుడు సోషల్ మీడియాలో.. అన్నా, కమ్‌బ్యాక్ ఎప్పుడు? సినిమా చేయు, నీకు హిట్టు పడాలి, కమ్‌బ్యాక్ ఇవ్వు అని అడుగుతూ ఉండేవారు. వస్తున్నాను తమ్ముడు, ?త్వరలోనే చేస్తాను అనేవాడిని. బయటకు ధైర్యంగా మాట్లాడినా లోపల మాత్రం ఏదో తెలియని భయం ఉండేది. చాలా సినిమాలు దగ్గరివరకు వచ్చి వెళ్లిపోయాయి. ఒకటనుకుంటే ఇంకోటి జరిగేది. నా కుటుంబాన్ని నిలబెట్టారు ఇలాంటి సమయంలో డైరెక్టర్ కార్తీక్, నిర్మాత విశ్వప్రసాద్ నన్ను నమ్మారు. కార్తీక్‌లాంటి దర్శకుడు, టెక్నీషియన్‌ను నా జీవితంలో చూడలేదు. మిమ్మల్ని దగ్గరినుంచి చూసినందుకు సంతోషంగా ఉంది. మీరు నన్నొక్కడినే కాదు, నా కుటుంబాన్ని సైతం నిలబెట్టారు. ఇంతవరకు ఎక్కడా చెప్పలేదు కానీ నాలో ఓ భయం ఉండేది. నేను పెరిగినట్లుగా నా పిల్లల్ని అలా పెంచగలుగుతానా? వాళ్లను బాగా చూసుకోగలుగుతానా? అని రోజూ భయపడేవాడిని. ఆ భయాన్ని మీరు చంపేశారు. నేను గెలవాలని కోరుకున్న ప్రతి ఒక్కరి పాదాలకు నా వందనం అని మనోజ్ భావోద్వేగానికి లోనయ్యాడు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com